www.ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

మంగళవారం 22- 7 - 2025 | సంపుటి : 21 | సంచిక : 307 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## తుడా నిధుల గోల్‌మాల్..

### చెవిరెడ్డి, మోహిత్ రెడ్డి అవినీతిపై 4,300 పేజీలతో విజిలెన్స్ నివేదిక

Vigilance Report



తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధుల గోల్‌మాల్ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసు కుంది. వైసీపీ ప్రభుత్వ హయాం లో నిధుల దుర్వినియోగం జరిగిం దని టీడీపీ నేతలు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఫిర్యాదు చేశారు. ఈమేరకు కూటమి ప్రభుత్వం నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. దీంతో ఈ విజిలెన్స్ విచారణ కమిటీ విచారణ పూర్తి అయి నట్లు తెలుస్తుంది.

- తిరుపతి,(నినాదం)

తుడా నిధుల గోల్‌మాల్‌పై విజిలెన్స్ దర్యాప్తులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, అతని కుమారుడు మోహిత్‌రెడ్డిలపై అవినీతిఆరోపణలకు సంబంధించి 4,300 పేజీల విజిలెన్స్ నివేదిక సిద్ధమైనట్లు సమాచారం అందు తుంది. చెవి రెడ్డి భాస్కర్‌రెడ్డి తుడా ఛైర్మన్‌గా ఉన్నసమయంలో నిధు లను అడ్డంగా దోచుకున్నారని, ఆతర్వాత ఆయన తన కుమారుడు మోహిత్ రెడ్డికి ఆ పదవిని అప్ప గించారని టీడీపీనేతలు ఆరో పిస్తున్నారు. ఈకుటుంబం తుడాను అవినీతి మయం చేసిందని విమ ర్శలు వ్యక్తమయ్యాయి. తుడానిధుల గోల్‌మాల్‌తోపాటు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి లిక్కర్‌స్కాం కేసులో కూడా అరెస్ట్అయిన విషయం తెలిసిందే.

### బెట్టింగ్ యాప్ కేసు దర్యాప్తు ముమ్మరం

రానా,విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు నోటీసులు

విచారణకు రావాలని ఆదేశించిన ఇడి



02

హైదరాబాద్: బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ అధికారులు సినీ సెలబ్రిటీలకు షాక్ ఇచ్చారు. ఈ కేసులో ముమ్మరంగా విచారణ చేస్తున్న క్రమంలో బెట్టింగ్ యాప్ కేసులో నిందితులుగా ఉన్న సినీ సెలబ్రెటీలకు సోమవారం నోటీసులు జారీ చేశారు.

### వివేకా హత్య కేసులో విచారణ

సిబిఐ అభిప్రాయం కోరిన సుప్రీం

02



### లోక్‌సభలో గొంతు నొక్కారు

మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు ఏక పక్షంగా సమావేశాలుతీరు విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపణ

06

### కాంగ్రెస్‌ది 'ఎమర్జెన్సీ'.. భాజపాది సూపర్ ఎమర్జెన్సీ: మమతా బెనర్జీ

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌పై భాజపా, ఎన్నికల సంఘం కలిసి కుట్ర చేస్తున్నాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ఓటర్ల జాబితా నుంచి బెంగాలీలను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.



02



### నిలిచిపోయిన వందల విమానాలు..

స్తంభించిన అలాస్కా ఎయిర్‌లైన్స్..!

అమెరికా: అమెరికాకు చెందిన అలాస్కా ఎయిర్ లైన్స్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో వందల విమానాలను ల్యాండ్ చేయాల్సివచ్చింది.

02

### రాజమండ్రి జైలులో వసతుల లేమి

నేలపై పడుకోబెట్టారన్న మిథున్ రెడ్డి ఎసిబి కోర్టులో న్యాయవాదుల సవాల్



## పాఠశాలపై కూలిన యుద్ధ విమానం..

### 19 మంది మృతి



ఢాకా: బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో సోమవారం ఘోర ప్రమాదం జరిగింది. స్థానిక మైల్‌స్టోన్ పాఠశాలపై ఆ దేశ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన శిక్షణ యుద్ధ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. పైలట్‌తోపాటు 16 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు మృతి చెందినట్లు తెలుస్తోంది. మరో 50 మంది తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. పాఠశాలలో విద్యార్థులు ఉన్న సమయంలోనే ప్రమాదం జరగడంతో తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. విమానం కూలిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు, పొగలు వ్యాపించినట్లు స్థానికులు చెబుతున్నారు. అక్కడి దృశ్యాలను మీడియా ప్రసారం చేసింది. మరోవైపు ఎఫ్-7బీజీఐ ఎయిర్‌క్రాఫ్ట్ కూలిపోయినట్లు బంగ్లాదేశ్ ఆర్మీ అధికార ప్రతినిధి ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు.

సాయం చేసేందుకు సిద్ధం: ప్రధాని మోదీ 2

## 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు

అధికారులతో సమీక్షించిన సీఎం చంద్రబాబు

Free Bus for Women



అమరావతి, (నినాదం): ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో జీరో ఫేర్ టికెట్ ఇవ్వాలని సంబంధిత అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఏ రాష్ట్రాలకు ఎంత భారం అనే అంశంపై చర్చించారు.



ఉచిత ప్రయాణంతో లబ్ధి, 100 శాతం రాయితీ వివరాలను మహిళలకు ఇచ్చే జీరో ఫేర్ టికెట్‌లో పొందుపర్చాలన్నారు. ఈ పథకం ఆర్టీసీకి భారం కాకుండా ఆదాయ మార్గాలు అన్వేషించాలని సూచించారు. నిర్వహణ వ్యయం తగ్గింపుతో సంస్థను లాభాల బాట పట్టించాలన్నారు. లాభాల ఆర్జన విధానాలు, మార్గాలపై కార్యాచరణ రూపొందించాలి. రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులే కొనుగోలు చేయాలని సూచించారు. ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్‌గా మారిస్తే నిర్వహణ వ్యయం తగ్గుతుంది. ఇందుకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలి. అన్ని ఆర్టీసీ డిపోల్లో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు-పై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. అయితే ఉచిత బస్సులను కేవలం జిల్లా ప్రయాణాలకే పరిమితం చేశారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యాన్నిప్రకటించారు. ఈ క్రమంలో విధివిధానాలను రూపొందిస్తున్నారు. ఆర్టీసిపై ఎం భారం పడుతుందనే విషయంపై చర్చిస్తున్నారు. అలాగే లెక్కలు తీస్తున్నారు.



### నిష్పక్షపాతంగా అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

02

తుది నివేదికలో పూర్తి వివరాలు

విదేశీ మీడియా తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు

మంత్రి రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ, (నినాదం): ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై నిష్పక్షపాతంగా దర్యాప్తు సాగుతోందని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విదేశీ మీడియా కావాలనే ప్రమాదంపై అనుచిత వార్తలు ప్రచారం చేస్తోందన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షాలు ప్రశ్నించిన నేపథ్యంలో.. అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్ ఉగ్రమూక ధ్వంసం

### ఉగ్రవాదం,నక్సలిజం నుంచి విముక్తి

మన సైనిక శక్తిని ప్రపంచం గుర్తించింది అంతరిక్షంలో త్రివరణ పతాకం ఎగరేసిన శుభాంశు శుక్లా పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, (నినాదం): స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి భారతదేశం ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను ఎదుర్కొంటోందని ప్రధాని మోడీ అన్నారు. నేడు నక్సలిజం, మావోయిజం ప్రభావం వేగంగా తగ్గుతోందని చెప్పారు. దేశ భద్రతా దళాలు ఉత్సాహంతో విజయం వైపు పయనిస్తున్నాయని, వందలాది జిల్లాలు నక్సలిజం ప్రభావం నుంచి విముక్తి పొందాయని ఆయన తెలిపారు. గతంలో రెడ్ కారిడార్‌గా పిలిచే ప్రాంతాలు ఇప్పుడు గ్రీన్ జోన్‌లుగా మారుతున్నాయని, ఇది దేశ ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని ఆయన అన్నారు. బాంబులు, తుపాకుల ముం దు భారత రాజ్యాంగం విజయం సాధిస్తోందని ఆయన ఉద్ఘాటించారు. దేశ భద్రత, సైనిక శక్తి, ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ఆయన మాట్లాడారు. పార్లమెట్ సమావేశాలను పురస్కరించుకుని ఆయన పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. 06

### కేరళ మాజీ సీఎం వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూత



02

తిరువనంతపురం: కమ్యూనిస్టు కురువృద్ధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్ (101) కన్నుమూశారు. గత నెల 23న గుండెపోటుతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరగా.. ఆయన ఆరోగ్య పరిస్థితి మరింతగా క్షీణించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు.

### సిట్ విచారణకు మాజీమంత్రి నారాయణస్వామి గైర్హాజరు

అనారోగ్యంతో రాలేక పోతున్నట్లు సమాచారం

## రప్పా.. రప్పా..

## అజ్ఞాతంలోకి పేర్ని నాని

### పోలీసుల ముమ్మర గాలింపు

Police Searching

అమరావతి,(నినాదం): హైకోర్టులోనూ ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించినా చుక్కెదురు కావడంతో పేర్ని నాని ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన కోసం గాలిస్తున్న ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. రప్పా.. రప్పా.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పేర్ని నానిపై కృష్ణా జిల్లా పామర్రు పీఎస్‌లో టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ పోలీస్‌స్టేషన్లలో ఆయనపై కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 8నపామర్రులోమాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని రప్పా రప్పా అంటూ కొట్టిన డైలాగులు ఇంకా ఆయనను వెంటాడుతూనే ఉన్నాయి. ఓకల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రప్పా రప్పా అని చెప్పడం కాదు.. రాత్రికి రాత్రి చేసేయాలంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. పామర్రు కేసును కొట్టివేయాలంటూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, హైకోర్టు పేర్ని నాని విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ తదుపరి విచారణను ఈ నెల 22కు వాయిదా వేసింది. అరెస్టు నుంచి ముందస్తు రక్షణ దక్కలేదని ఖంగుతిన్న పేర్ని నాని సైలెంట్‌గా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఈనెల 22న హైకోర్టు విచారణ తరువాత పేర్ని నాని వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

### విచారణకు హాజరైన అంబటి, రజిని



02

సత్తెనపల్లి, (నినాదం): వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు సత్తెనపల్లి రూరల్ పోలీసు స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. జగన్ రెంటపాళ్ల పర్యటనలో ఆయన బారికేడ్లను తోసి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఆయనపై సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. జగన్ పర్యటన నేపథ్యంలో 113 మంది వైకాపా నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి విడదల రజిని సత్తెనపల్లి గ్రామీణ పోలీసు స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించి జనసమీకరణ చేయడంతో ఆమెపై కేసులు నమోదయ్యాయి. సత్తెనపల్లి గ్రామీణ, పట్టణ పోలీసు స్టేషన్లలో కేసులు ఫైల్ చేశారు.

### గడికోట బాలిక హత్యకేసును ఛేదించిన పోలీసులు

02

ప్రేమకారణంగా సోదరులే హత్యకు పాల్పడినట్లు గుర్తింపు

### ఆధారాలతోనే మిథున్‌రెడ్డి అరెస్ట్

02

జిల్లాకో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు

లక్ష సిసి కెమరాలు ఏర్పాటు చేసే యోచన

హోంమంత్రి వంగలపూడి అనిత



### గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్

క్యాంపు కార్యాలయంలో సిఎం చంద్రబాబు విడుదల

అమరావతి,(నినాదం): గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు.



02

### అధికారంలో ఉన్నా.. లేకున్నా టిడిపి ప్రజలపక్షం

ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం మాది

ఇంటింటికి తెలుగుదేశంలో మంత్రి అచ్చన్నాయుడు



02

## భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండండి

ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి

అధికారులు క్షేత్రస్తాయిలో పర్యవేక్షించాలి

హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడండి

అంటువ్యాధులు ప్రబలకుండా గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి

యూరియా కొరత లేకున్నా కొందరు అసత్య ప్రచారాలు

25 నుంచికొత్త రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జూలై21(నినాదం): భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని వారికి సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమోదు అయ్యిందని.. ఇది తక్కువ వర్షపాతమని సీఎం పేర్కొన్నారు. అయితే గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 150 బృందాలను ఏర్పాటు-చేశామని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే బృందాలను పంపిస్తున్నామని చెప్పారు.

02

### వేసవిలోనూ సాగునీరిచ్చిన ఘనత మనది

హల్దీవాగులో లిఫ్టు ద్వారా నీరిచ్చి ఆదున్నాం

కాంగ్రెస్ రాకతో పడిపోయిన భూముల ధరలు

గజ్వేల్ కార్యకర్తల సమావేశలో హరీష్ రావు విమర్శలు

గజ్వేల్, (నినాదం): భారత రాష్ట్ర సమితి హయాంలో వేసవిలోనూ పంటల సాగుకు తగినంత నీరు ఇచ్చామని సిదిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గతంలో హల్దీ వాగులో లిఫ్ట్ పెట్టి గద్దర్ వాళ్ల ఊరికి నీళ్లు వచ్చేలా చేశామని చెప్పారు. కేసీఆర్ పాలనను గద్దర్ కూడా మెచ్చుకున్నారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. కాళేశ్వరంలను కావాలనే పండబెట్టారని అన్నారు. సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపుర్‌లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.



02

నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, తెలంగాణ
22 జులై 2025
www.ninadam.co.in

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్

గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమన్నారు. ఇటీవల అమరావతిలో జరిగిన రెండు రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 7 సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండిలు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టు-బడులపై చర్చలు సాగాయి. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం. 2027 నాటికి 2 గిగావాట్లు-, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని, కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ. 460 నుంచి రూ.160కి తగ్గించేలా కార్యాచరణ రూపొందించారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు- చేయాలని ప్రణాళిక చేశారు. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశోధనల కోసం ప్రభుత్వం రూ. 500 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు- సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఈ రంగంలో ముందడుగు వేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు- డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ఈ డిక్లరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇది దేశవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు దారితీసే మోడల్ స్టేట్‌గా ఏపీని నిలిపేందుకు బలమైన అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మద్యం దోపిడీని రికవరీ చేయాలి

**రెవెన్యూ రికవరీ చట్టం ఉపయోగించాలి: యనమల**



అమరావతి,(నినాదం): ఏపీ మద్యం కుంభకోణంలో జగన్ దోచుకున్న రూ.3500 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేయాలని లేదా కొత్త చట్టం తీసుకురావాలని తెలుగుదేశం సీనియర్ నేత,మాజీమంత్రి యనమల రామకృష్ణుడు సూచించారు. హత్య చేసే వ్యక్తి కంటే ఆర్థిక నేరస్థుడు చాలా ప్రమాదకరమని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని గుర్తుచేశారు. 3,500 కోట్ల రూపాయల మద్యం కుంభకోణంలో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే.. ప్రధాన లబ్దిదారుడు జగనే అని యనమల అన్నారు. ప్రజలను మోసం చేసిన వారిని న్యాయ విచారణతో పాటు ప్రజాకోర్టులోకి తీసుకురావాలని సూచించారు. తద్వారానే ప్రజాస్వామ్య పక్రియలో ఎన్నికల్లో ప్రజలు వారిని శిక్షించగ లరని తెలిపారు. కక్షపూరిత కేసని వైకాపా నేతలు చెప్పటం నేరం నుంచి తప్పించుకునేందుకే అని అన్నారు. తప్పుడు మార్గాన్ని అనుసరించే వాళ్లు.. శిక్ష నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. జగన్ నేతృత్వంలో చాలా మంది ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మింగేసి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఈక్రమంలో ప్రజలను మోసం చేసి మద్యం కుంభకోణంలో జగన్ దోచుకున్న రూ.3500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేయాలని యనమల రామకృష్ణుడు కూటమి ప్రభుత్వానికి సూచించారు.

## కేరళ మాజీ సీఎం వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూత

తిరువనంతపురం: కమ్యూనిస్టు కురువృద్ధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్. అచ్యుతానందన్ (101) కన్నుమూశారు. గత నెల 23న గుండెపోటుతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరగా.. ఆయన ఆరోగ్య పరిస్థితి మరింతగా క్షీణించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. 2006 నుంచి 2011 వరకు ఆయన కేరళకు సీఎంగా పనిచేసిన విషయం తెలిసిందే. అవిభక్త వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎంను స్థాపించిన వ్యక్తుల్లో అచ్యుతానందన్ కూడా ఒకరు. 1923 అక్టోబరు 20న కేరళలో వెనకబడిన ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన అచ్యుతానందన్.. లెనిన్, స్టాలిన్, మావోల జీవితాలతో పాటు.. ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రలో అనేక కీలకఘట్టాలను చూసిన అత్యంత అరుదైన నేత.

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్

ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై 2రోజులపాటు జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 2రోజుల పాటు జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఆధారాలతోనే మిథున్‌రెడ్డి అరెస్ట్



**శ్రీసత్యసాయి,(నినాదం):** అవినీతిపై ఆధారాలు ఉంటేనే ఎవరినైనా అరెస్టు చేస్తారని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. ఎంపి మిథున్ రెడ్డి అరెస్ట్ విషయంలో అన్ని ఆధారాలతోనే ముందుకు వెళ్లామని అన్నారు. సోమవారం ఆమె శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో వైసీపీ ఎంపి మిథున్‌రెడ్డి అరెస్టు, రిమాండ్ గురించి మాట్లాడారు. ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని చెప్పారు. కోర్టు రిమాండ్ విధించిందంటే మనం గౌరవించాలని అన్నారు. న్యాయస్థానానికి సరైన ఆధారాలు ఇవ్వకపోతే రిమాండ్‌కు ఇవ్వరు కదా అని అన్నారు. ప్రాసిక్యూషన్ సాగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మూడు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లు పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పీఎస్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. రాష్ట్రంలో లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రతి నియోజకవర్గం, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటున్నట్లు- వివరించారు. ప్రతి పోలీసు స్టేషన్‌కు రెండు డ్రోన్లు ఇవ్వాలని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అనిత తెలిపారు. ఒక ఎంపీని అరెస్ట్ చేయాలంటే అన్ని ఆధారాలు ఉంటే తప్ప అరెస్టు చేయమని అన్నారు. పక్కా ఆధారాలతోనే ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశామన్నారు. అక్రమ అరెస్ట్ అంటే.. సీఎం చంద్రబాబును అరెస్ట్ చేసింది అని ఆమె వ్యాఖ్యానించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంబంధించిన ఫైళ్ల దగ్ధం కేసు, అటవీ భూముల్లో అక్రమ నిర్మాణాలపై కేసులో ఇంకా విచారణ కొనసాగుతూనే ఉందని.. ఇంకా ముగిసిపోలేదని ఆమె అన్నారు. గండికోటలో బాలిక హత్య కేసుకు సంబంధించి ఒకటి, రెండు రోజుల్లో నిందితుడిపై క్లారిటీ వస్తుందని హోం మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అని చెప్పి సాక్షి క్యాలెండర్ విడుదల చేశారు అన్నారు. అలాగే డిఫెన్స్ పరిశ్రమ మడకశిరలో రాబోతుందని ఆమె తెలిపారు. ఒక్క ఛాన్స్ అన్న పాపానికి 20 సంవత్సరాలు రాష్ట్రం వెనక్కి వెళ్లిపోయిందని ఆమె గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు. నాడు- నేడు కార్యక్రమం అంతా పైన పటారం.. లోన లొటారంలా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. ఆ కార్యక్రమంపై విచారణ చేస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని ఆమె అన్నారు. భార్యలు భర్తలను హత్య చేసే విషయంలో టీవీ సీరియల్స్, సినిమాల ప్రభావం ఎక్కువగా ఉందని మాట్లాడారు. వీటిపైనా ఆలోచన చేయాల్సి ఉందన్నారు.

## బెట్టింగ్ యాప్ కేసు దర్యాప్తు ముమ్మరం

**హైదరాబాద్:** బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ అధికారులు సినీ సెలబ్రిటీలకు షాక్ ఇచ్చారు. ఈ కేసులో ముమ్మరంగా విచారణ చేస్తున్న క్రమంలో బెట్టింగ్ యాప్ కేసులో నిందితులుగా ఉన్న సినీ సెలబ్రిటీలకు సోమవారం నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే పలువురిని పోలీసులు విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దగ్గుబాటి రానా, ప్రకాష్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని ఈడీ అధికారులు నోటీసులు పంపించారు. జులై 23న దగ్గుబాటి రానా, జులై30న ప్రకాష్‌రాజ్, ఆగస్టు6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. విదేశీ బెట్టింగ్ యాప్‌లను వీరు ప్రమోట్ చేసినట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. ఈక్రమంలో వీరిని మనీ లాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు విచారణ చేయనున్నట్లు తెలుస్తోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసేందుకు ఆయా కంపెనీల నుంచి సినీ సెలబ్రిటీలకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై విచారణ చేయనున్నారు. ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేశారు. ఎఫ్‌ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. సినీ సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయడంతోనే పలువురు ఆకర్షితులు అయ్యారని ఈడీ అధికారులు, పోలీసులు చెబుతున్నారు. బెట్టింగ్ యాప్‌లలో పెట్టుబడి పెట్టి ఆయా వ్యక్తులు మోసపోయినట్లు అధికారులకి ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో ఈడీ అధికారులు, పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఎంతోమంది బెట్టింగ్ యాప్‌ల బారిన పడి ఆత్మహత్యలు చేసుకోవడంతో ఈడీ అధికారులు, పోలీసులు ఈ కేసుని సీరియస్‌గా తీసుకుని విచారణ జరుపుతున్నారు.

# నిలిచిపోయిన వందల విమానాలు.. స్తంభించిన అలాస్కా ఎయిర్‌లైన్స్..!

అమెరికా: అమెరికాకు చెందిన అలాస్కా ఎయిర్ లైన్స్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో వందల విమానాలను ల్యాండ్ చేయాల్సివచ్చింది. ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో తొలిసారి ఐటీ సిస్టమ్స్‌లో ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో ఓ పద్ధతి ప్రకారం అలాస్కా, హారిజోన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాలను ల్యాండ్ చేసినట్లు ఆ సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. సియాటెల్ కేంద్రంగా ఈ ఎయిర్‌లైన్స్ సాంకేతిక సమస్య ప్రభావం సోమవారం సాయంత్రం వరకు ఉండొచ్చని పేర్కొంది. అంతకుమించి సంస్థ సమాచారం బహిర్గతం చేయలేదు. ఈ ఘటనపై అమెరికా ఎఫ్ఏఏ తక్షణమే స్పందించలేదు. ఈ ఎయిర్‌లైన్స్ నిర్ణయంతో వివిధ గమ్యస్థానాలకు చేరాల్సిన విమానాలు నిలిచిపోయాయి. అలాస్కా గ్రూప్ 238 బోయింగ్ 737లు, 87 ఎంబ్రార్ 175 విమానాలు నిర్వహిస్తోంది. ఈ అంతరాయానికి సదరు ఎయిర్‌లైన్స్ ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. దాదాపు ఏడాదిక్రితం ఇదే విమానయాన సంస్థ కొత్తగా కొనుగోలు చేసిన బోయింగ్ 737 మ్యాక్స్ 9 విమానం గాల్లో ఉండగానే డోర్ ఊడిపోయింది. నాడు 171 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది సురక్షితంగా ల్యాండ్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. ఆ తర్వాత మొత్తం 737 మ్యాక్స్ విమానాలను పూర్తిగా పక్కనపెట్టి.. తనిఖీలు నిర్వహించింది. గతనెల దీనిపై నివేదిక వెలువడింది. అందులో బోయింగ్ తన సిబ్బందికి తగినంత శిక్షణ ఇవ్వనట్లు తెలిపింది.

## నిష్పక్షపాతంగా అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదంపై దర్యాప్తు అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ దర్యాప్తును ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బోర్డ్ నిర్వహిస్తోందన్నారు. ప్రమాదం ఎలా, ఎందుకు జరిగిందనే దానిపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, తుది నివేదికలో పూర్తి వివరాలు వెల్లడవుతాయని మంత్రి అన్నారు. మొదటి దశ దర్యాప్తు ఇప్పటికే పూర్తయింది. ఈ దశలో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. విమానంలోని బ్లాక్ బాక్స్‌కు కొంత నష్టం జరిగినట్లు- తెలిసింది. సాధారణంగా, బ్లాక్ బాక్స్‌కు నష్టం జరిగినప్పుడు దానిని విశ్లేషణ కోసం తయారీదారుకు పంపడం ఆనవాయితీ. అయితే, ఈ సారి భారతదేశంలోనే మొదటిసారిగా బ్లాక్ బాక్స్ డీకోడింగ్ పక్రియ విజయవంతంగా జరిగిందని మంత్రి రామ్ మోహన్ నాయుడు వెల్లడించారు. ఇది భారతదేశ పౌర విమానయాన రంగంలో ఒక ముఖ్యమైన విజయంగా ఆయన అభివర్ణించారు. దర్యాప్తు పక్రియలో నిష్పాక్షికతను మంత్రి సమర్థించారు. కొన్ని విదేశీ మీడియా సంస్థలు ఈ ప్రమాదంపై తమ సొంత కథనాలను రూపొందించి తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. అలాంటి కథనాలను తాను గమనించానని, వాటిని నమ్మొద్దన్నారు. ఈ సందర్భంగా, ఎయిర్ ఇండియా లేదా బోయింగ్ వంటి సంస్థలకు మద్దతు ఇవ్వడం కాదని, తమ లక్ష్యం కేవలం సత్యాన్ని వెలికితీసేందుకేనని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. దర్యాప్తు పక్రియను అందరూ గౌరవించాలని, నిజమైన సమాచారం తుది నివేదిక ద్వారా బయటకు వస్తుందని ఆయన వెల్లడించారు. ఇలాంటి విమాన ప్రమాద దర్యాప్తులు అంతర్జాతీయంగా ఒక నిర్దిష్ట పక్రియను అనుసరిస్తాయని మంత్రి వివరించారు. భారతదేశం కూడా ఈ అంతర్జాతీయ ప్రమాణాలకు కట్టుబడి ఉందని, ఈ దర్యాప్తు ఆ దిశగా సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రమాద కారణాలను గుర్తించేందుకు సమగ్ర విశ్లేషణ జరుగుతోందని, తుది నివేదికలో అన్ని వివరాలు స్పష్టమవుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయంపై లోక్‌సభలో జరిగిన చర్చల సందర్భంగా, కార్యకలాపాలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి.

## కాంగ్రెస్‌ది 'ఎమర్జెన్సీ'.. భాజపాది సూపర్ ఎమర్జెన్సీ

### మమతా బెనర్జీ

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌పై భాజపా, ఎన్నికల సంఘం కలిసి కుట్ర చేస్తున్నాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ఓటర్ల జాబితా నుంచి బెంగాలీలను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. తృణమూల్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో ఆమె ప్రసంగించారు. భాజపా పాలిత రాష్ట్రాల్లోని బెంగాలీ ప్రజలను వేధిస్తున్నారని, నిర్బంధ శిబిరాల్లో ఉంచుతున్నారని ఆరోపించారు. కేంద్రం నుంచి భాజపాను గద్దె దించేంత వరకు పోరాటం చేస్తామని అన్నారు. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోని బెంగాల్ ప్రజలు ఎందుకు వేధింపులకు గురవుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు." ప్రధానంగా భాజపా పాలిత రాష్ట్రాల్లోని మహిళలు వేధింపులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి ఘటనలపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సి ఉంది. బెంగాల్‌లో అధికార మార్పిడి జరిగితే అభివృద్ధి ఏంటో చూపిస్తామని భాజపా నేతలు అంటున్నారు. గత 11 ఏళ్లలో దేశానికి ఆ పార్టీ చేసిందేంటి?బెంగాల్ ప్రజలను, వారి భాషను భాజపా తక్కువ చేసి చూస్తోంది. ఇది ఆగకపోతే.. మా ప్రతిఘటన దిల్లీకి వినిపిస్తుంది. బెంగాల్ భాషపై భాజపా వివక్షకు నిరసనగా జులై 27 నుంచి భాషా ఉద్యమం చేపట్టబోతున్నాం. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో మరిన్ని సీట్లు గెలవాలి. ఆ తర్వాత దిల్లీ పీఠాన్ని కదిలించేందుకు బయల్దేరి వెళ్తాం.గతంలో కాంగ్రెస్ తీసుకొచ్చిన ఎమర్జెన్సీ గురించి భాజపా తరచూ ప్రస్తావిస్తుంటుంది. కానీ, అంతకు మించి 'సూపర్ ఎమర్జెన్సీ'ని కమలం పార్టీ అమలు చేస్తోంది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ప్రస్తుతం బిహార్‌లో భాజపా వ్యతిరేక ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారు. ఇదే విధానాన్ని పశ్చిమబెంగాల్‌లోనూ చేపడతామంటే కుదరదు. కచ్చితంగా వ్యతిరేకిస్తాం. వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొడతాం. రాష్ట్రంలోకి వారిని అనుమతించే అవకాశమే లేదు" అని మమత తేల్చి చెప్పారు.

## అధికారంలో ఉన్నా..లేకున్నా టిడిపి ప్రజలపక్షం

**ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం మాది**

**ఇంటింటికి తెలుగుదేశంలో మంత్రి అచ్చన్నాయుడు**





**విశాఖపట్నం,(నినాదం):** తెలుగుదేశం అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల పక్షాన పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. టీడీపీ అధికారంలో ఉంటే ప్రజల కోసం పని చేస్తామని.. ప్రతిపక్షంలో ఉంటే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి పోరాడుతామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అచ్చెన్నాయుడు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దుర్మార్గుడైన జగన్మోహన్ రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరించి కూటమి ప్రభుత్వానికి ప్రజలు విజయం అందించారని తెలిపారు. 2019లో 151 సీట్లు గెలవడంతో జగన్ ప్రభుత్వానికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకో అని వార్నింగ్ ఇచ్చారు. సోమవారం పెందుర్తి మండలం గుర్రం పాలెంలో పెందుర్తి ఇన్‌చార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలు గుదేశం, సుపరిపాలనలో ముందడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా మంత్రి అచ్చెన్నా యుడు హాజరయ్యారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలన ఎలా ఉంది..?, సంక్షేమ పథకాలుసరిగ్గా అందుతున్నాయా లేదా..? అని మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమ 'సుపరిపాలనలో ముంద'డుగు' అని ఉద్ఘాటించారు. 2019 తర్వాత తెలుగుదేశం చాలా ఇబ్బందులకు గురైం దని చెప్పుకొచ్చారు. ఒక సమయంలో టీ-డీపీ ఏమవుతుందోనని ఆవేదన చెందానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వైసీపీ పార్టీ లాగా గాలికి పుట్టలేదని.. ఎన్టీ రామారావు స్థాపించిన పార్టీ ఇదని ఉద్ఘాటించారు. 2019 తర్వాత ఏపీ పేరు చెబితే.. ఇతర రాష్ట్రాల వారు భయపడే పరిస్థితి ఉండేదని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు లాంటి ఒక అనుభవం ఉన్న ముఖ్యమంత్రి ఉండటం ఏపీ ప్రజలు చేసుకున్న అదృష్టమని అభివర్ణించారు.రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉన్న సమయంలో చంద్రబాబు ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 200 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని చెప్పారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని ఉద్ఘాటించారు. ఏపీలో 67 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు మూడు వాయిదాల్లో రూ. 20000లు ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## గడికోట బాలిక హత్యకేసును ఛేదించిన పోలీసులు

**ప్రేమకారణంగా సోదరులే హత్యకు పాల్పడినట్లు గుర్తింపు**

**కడప,(నినాదం):** జిల్లాలోని గండికోటలో మైనర్ బాలిక హత్య కేసును పోలీసులు ఛేదించారు. హత్య జరిగి వారం రోజులు అవుతోంది. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టి కేసును కొలిక్కి తెచ్చారు. బాలిక హత్య కేసులో సంచలన విషయాలు వెలుగుచూశాయి. బాలిక సోదరులే హంతకులని నిర్ధారిం చారు. ప్రేమ వ్యవహారం.. కుటుంబ పరవుపుతీస్తోందనే బాలికను ఆమె అన్నలు హతమార్చినట్లు- తెలిపారు. బాలిక, బాలిక లవర్ లోకేష్ వేర్వేరు కులాలు కావడం.. ఆస్తిపాస్తుల్లోనూ తమతో సరితూగరనే భావనలో బాలిక బంధువులు ఉండడం.. ఇవే హత్యకు కారణంగా భావిస్తున్నారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా నిందితులను గుర్తించారు పోలీసులు.. ఇన్‌స్టాగ్రాం చాటింగ్ లోనూ హత్య వ్యవహారాన్ని గుర్తించారు. మరిన్ని సాంకేతిక ఆధారాలకోసం దర్యాప్తు కొనసాగుతున్నట్లు- తెలిపారు. వారం రోజుల కిందట గండికోటలో మైనర్ బాలిక వైష్ణవి శవంగా కనిపించిన విషయం తెలిసిందే. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ముందు ప్రియుడిని అనుమానించి విచారించారు. తర్వాత ప్రియుడి పాత్ర లేదని గుర్తించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేయగా అసలు నిందితులు దొరికిపోయారు.

## సిట్ విచారణకు మాజీమంత్రి నారాయణస్వామి గైర్హాజరు

**అనారోగ్యంతో రాలేక పోతున్నట్లు సమాచారం**

**విజయవాడ,(నినాదం):** లిక్కర్ కేసులో సిట్ విచారణకు రాలేనని అధికారులకు మాజీ మంత్రి నారాయణస్వామి సమాచారమిచ్చారు. అనారోగ్యం, వ్యక్తిగత కారణాలతో రాలేకపోతున్నట్లు- ఆయన తెలిపారు. మూడు రోజుల క్రితమే ఆయనకు మద్యం కేసులో విచారణకు రావాలని సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈక్రమంలో సోమవారం ఉదయం 10 గంటలకు నారాయణస్వామి విజయవాడలోని కార్యాలయానికి రావాల్సి ఉంది. మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎక్సైజ్ మంత్రి కె. నారాయణ స్వామికి మూడు రోజుల క్రితం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ నోటీసులు జారీ చేసింది. సోమవారంఉదయం 10 గంటలకు సిట్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే, అనారోగ్యం, వ్యక్తిగత కారణాల వల్ల విచారణకు రాలేకపోతున్నానని మాజీ మంత్రి నారాయణ స్వామి సిట్ అధికారులకు సమాచారం అందజేశారు. వాస్తవానికి సోమవారం మాజీ మంత్రి నారాయణస్వామి సిట్ కార్యాలయానికి హాజరు కావాల్సి ఉంది. కానీ, అనూహ్యంగా ఆయన విచారణకు రానని సిట్ అధికారులకు సమాచారమిచ్చారు. మంత్రిగా తన ప్రమేయం లేకుండానే నూతన మద్యం పాలసీని రూపొందించినట్లు- సిట్ అధికారులు భావిస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయన పాత్ర ఏమీ లేదని దర్యాప్తులో తేలడమే కారణం. అందుకే మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా స్టేట్ మెంట్ ఇవ్వాలని మాజీ మంత్రి కె.నారాయణ స్వామికి సిట్ నోటీ-సులు జారీ చేసింది. లిక్కర్ స్కాం కేసు దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ భారీ కుంభకోణంలో 49 మందిని నిందితులుగా చేర్చారు. ఈ కేసులో రాజ్ కసిరెడ్డి(ఎ1) ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. తాజాగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి (ఎ4)ని అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ కేసులో పలువురు కీలక నిందితులపై విచారణ కొనసాగుతోంది. నూతన మద్యం పాలసీ పేరుతో గత జగన్ ప్రభుత్వం సుమారు రూ.3500 కోట్ల వరకూ కొల్లగొట్టినట్లు సిట్ అంచనా వేస్తోంది. ప్రతి నెలా రాజ్ కసిరెడ్డి రూ.50-60 కోట్ల వరకూ వసూలు ఎంపీ మిథున్ రెడ్డి, నాటి వైకాపా నేత విజయసాయిరెడ్డి (ఆ5), జగన్ సతీమణి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ ఆర్థిక వ్యవహారాలు చూసే గోవిందప్ప బాలాజీకి (ఆ33) అందజేసేవాడని వెల్లడించింది. మొత్తంగా ఈ కేసులో జగన్ మోహన్‌రెడ్డి అంతిమ లబ్ధిదారుగా ఉన్నాడని సిట్ ఆదివారం విడుదల చేసిన 305 పేజీల ప్రాథమిక అభియోగపత్రంలో పేర్కొంది. త్వరలోనే సిట్ ఈ కేసుకు సంబంధించిన బ్యాంకు లావాదేవీలు, స్టేట్‌మెంట్లు-, ఫోరెన్సిక్ రిపోర్ట్‌లు కోర్టుకు సమర్పించేందుకు సన్నాహాలు చేస్తోంది.

## వివేకా హత్య కేసులో విచారణ సిబిఐ అభిప్రాయం కోరిన సుప్రీం

**న్యూఢిల్లీ,జూలై21(నినాదం):** మాజీ మంత్రి వివేకా హత్య కేసు నిందితుల బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో మూడు అంశాలపై సీబీఐ అభిప్రాయాన్ని సుప్రీం ధర్మాసనం కోరింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సీబీఐ, సునీత సవాల్ చేశారు.సీబీఐ అభిప్రాయం చెప్పాక అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై విచారిస్తామని పేర్కొంది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. తదుపరి దర్యాప్తు అవసరమని సీబీఐ భావిస్తుందా? లేదా? కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది. ఏపీ ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో వేసిన క్లోజర్ రిపోర్టుపైనా సీబీఐ అభిప్రాయాన్ని సుప్రీం ధర్మాసనం కోరింది. కేసు ట్రయల్, తదుపరి దర్యాప్తు ఏక కాలంలో కొనసాగించే అవకాశం ఉందా? అని సీబీఐ అభిప్రాయాన్ని న్యాయస్థానం అడిగింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న అవినాష్ రెడ్డి సహా పలువురి బెయిల్ రద్దు కోరుతూ సుప్రీంకోర్టులో వివేకా కుమార్తె సునీత, సీబీఐ పిటిషన్ దాఖలు చేశారు. అవినాష్ రెడ్డితో పాటు- పలువురు నిందితులకు గతంలో తెలంగాణ హైకోర్టు బెయిల్ ఇచ్చింది.

## రాజమండ్రి జైలులో వసతుల లేమి

**నేలపై పడుకోబెట్టారన్న మిథున్ రెడ్డి**

**ఎసిబి కోర్టులో న్యాయవాదుల సవాల్**



**విజయవాడ,జూలై21నినాదం):** ఏపీ లిక్కర్ స్కాం కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. లిక్కర్ స్కాం కేసులో ఏ4గా మిథున్‌రెడ్డి ఉన్నారు. ఆగస్టు1వ తేదీ వరకు రిమాండ్ విధించింది. దీంతో రాజమండ్రి సెంట్రల్ జైలుకు మిథున్‌రెడ్డిని తరలించారు. అయితే జైల్లో వసతులు కల్పించాలని మిథున్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై ఏసీబీ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. నోటీసు తీసుకోవటం లేదని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి దృష్టికి మిథున్‌రెడ్డి న్యాయవాదులు తీసుకువచ్చారు. మిథున్‌రెడ్డిని జైల్లో నేల మీద పడుకోబెట్టారని లాయర్లు చెప్పారు. మంచం ఇచ్చామని ప్రభుత్వ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్‌తో మాట్లాడారు న్యాయమూర్తి. జైలు సూపరింటెడెంట్ కోర్టుకు రావాలని న్యాయమూర్తి ఆదేశించారు. డీఎస్పీను పంపిస్తామని న్యాయస్థానానికి సూపరింటెండెంట్ రాహుల్ తెలిపారు. కాగా.. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి రిమాండ్‌పై ప్రకటన విడుదల చేశారు. మిథున్ రెడ్డికి జైలు మెడికల్ ఆఫీసర్‌తో ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. బీపీ, హార్ట్‌రేట్, ఆక్సిజన్ స్థాయిలతో సహా అన్ని వైటల్స్ సాధారణ స్థాయిలో ఉన్నాయని వివరించారు. వైద్య పరీక్షల తర్వాత మిథున్‌రెడ్డిని బ్యారెక్‌కు తరలించామని చెప్పుకొచ్చారు. మిథున్‌రెడ్డి ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరిం-టెండెంట్ రాహుల్ పేర్కొన్నారు..

## వేసవిలోనూ సాగునీరిచ్చిన ఘనత మనది

స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి మద్దతుదారులను గెలిపించుకోవాలన్నారు. అన్ని మండలాల్లో విజయకేతనం ఎగురవేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు తగ్గిపోయాయని చెప్పారు. ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదెకరాల భూమి వచ్చేది. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సీన్ రివర్స్ అయిందని హరీష్‌రావు చెప్పారు. ఏపీలో ఎకరా అమ్మితే ఇప్పుడు తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుందని.. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకాక మన దగ్గర ఇలాంటి పరిస్థితి వచ్చిందని మండి పడ్డారు. తెలంగాణలో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ పగపట్టిందని హరీష్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ 20 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది. కాంగ్రెస్ పాలనలో ప్రజలు స్వీయ అనుభవం చెందారు. రేవంత్‌రెడ్డి చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్కటి కూడా పెన్షన్ ఇవ్వలేదు కానీ 2 లక్షల పెన్షన్లు తీసేశారు. కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్లో పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. కేసీఆర్ హయాంలో నాట్లకు, నాట్లకు రైతు బంధు వచ్చేది. రేవంత్ రెడ్డి హయాంలో ఓట్లకు, ఓట్లకు మధ్య రైతు భరోసా వస్తుంది. కాంగ్రెస్ వచ్చాక బోరు బావుల మోటర్లు మెకానిక్‌కు మాత్రమే బాగుపడ్డాయని ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. గజ్వేల్‌లో కాంగ్రెస్ నేతలు వసూళ్లకు పాల్పడుతున్నారు. గజ్వేల్‌లో అన్ని మండలాల్లో గులాబీ జెండా ఎగరాలి. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. ఎవరు పోటీలో ఉంటారనేది చర్చించి పార్టీ నిర్ణయిస్తుంది. వేసవిలోనూ సాగునీరిచ్చిన ఘనత మనది అని ఎమ్మెల్యే హరీష్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో 30 పైసలు అయితే ఇప్పుడు 70 పైసలు అని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడుతున్నారని హరీష్‌రావు దుయ్యబట్టారు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలను నిలదీయాలని సూచించారు.

## సాయం చేసేందుకు సిద్ధం: ప్రధాని మోదీ

దిల్లీ: బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారత్ అండగా ఉంటుందని, అన్నివిధాలా ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. "ప్రమాద వార్త తెలిసి షాక్‌కు గురయ్యా. మృతుల్లో చాలా మంది యువ విద్యార్థులు ఉన్నారు. చాలా బాధ అనిపించింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని మోదీ అన్నారు.క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. బంగ్లాదేశ్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన శిక్షణ యుద్ధ విమానం ఢాకా సమీపంలోని పాఠశాలపై కూలిపోయిన సంగతి తెలిసిందే. టేకాఫ్ అయిన కొద్ది సేపటికే ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో పైలట్‌తోపాటు 16 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు ప్రాణాలు కోల్పోగా.. దాదాపు 100 మందికి పైగా క్షతగాత్రులయ్యారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి



పోలీస్ కమిషనరేట్లల్లోని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాల్లో పిడుగుపాటు- కారణంగా జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని వారికి వివరించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం సైతం అప్రమత్తంగా ఉండాలని హుకుం జారీ చేశారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ప్రతీరోజు జిల్లా కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను అందించాలని సీఎస్ రామకృష్ణారావును ఈ సందర్భంగా సిఎం ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని.. సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్‌మెంట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డిగ అభిప్రాయపడ్డారు. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేయడం ద్వారా దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. యూరియా స్టాక్‌కు సంబంధించి ప్రతీ ఎరువుల దుకాణం వద్ద స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. స్టాక్ డిటైల్స్ ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లు- కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోండంటూ అధికారులను ఆదేశించారు. ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు- చేయాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా సీఎం రేవత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని.. సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందన్నారు. అంతేకాదు రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. జులై 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇన్‌చార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచిం చారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలని.. అలాగే ప్రతీ మండ'లంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొ నాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జిల్లాల పరిధిలోని ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రోజూ కలెక్టర్లు ఏ పనిచేశారో తనకు తెలియజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వారి కార్యాచరణ రిపోర్టు రోజూ తనకు పంపించాలన్నారు. వర్షాలు, వానాకాలం పంటసాగు, సీజనల్ వ్యాధు లు, రేషన్‌కార్డుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు వాటర్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు ఒక్కొక్కరికి రూ.కోటి కేటాయించాలి. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర పక్రియ.. ఆందోళన అవసరం లేదని సీఎం అన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే రేషన్ కార్డులు

**నిరుపేదలకు ఎంతో మేలు**
**పదేళ్ల నిరీక్షణకు ప్రజా ప్రభుత్వం పరమగీతం**
**రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే నాయిని**



**వరంగల్ బ్యూరో (నినాదం):** అప్పుడైనా ఇప్పుడైనా నిరుపేదలను ఆదుకునేది కాంగ్రెస్ పార్టీనే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రేషన్ కార్డులు ఇవ్వడం జరిగింది. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడిగా ఉన్నందుకు చాలా గర్వంగా ఉందని నాయిని పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నూతనంగా 2469 మంది లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్య శ్రీ,104,108,రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయని నేడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల మంజూరు,రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో రాని ఆలోచన విధానం తో ఈ రోజు సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని చెప్పారు.ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నదని అన్నారు. ఆరు గ్యారెంటీలను దశల వారీగా అమలు చేస్తున్న కూడా ప్రతి పక్ష పార్టీ నేతలు అభివృద్ధి జరగటం లేదనడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.పేదల్లో ఒక్కరికి రేషన్ కార్డివ్వని అసమర్ధులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని అన్నారు. శవాల మీద పేలాలు పెట్టి రాజకీయం చేస్తున్న పార్టీలకు ఈ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చెంపపెట్టు లా ఉంటాయని దుయ్యబట్టారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కోట్ల ఫ్యాక్టరీని ఏర్పాటు సంపాదించిన భూమిని కేటాయించినట్టు గుర్తు చేశారు. మీ హయాంలో పథకం అమలు జరగాలంటే కార్యకర్తలు, ఎమ్మెల్యే బంధువులకు తప్ప మరొకరికి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు.ప్రజలు నమ్మకంతో మాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నామని రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం,క్రీడా పాఠశాల ఏర్పాటుకు ముఖ్య మంత్రి గారు ఆమోదం తెలిపారని అన్నారు. చిత్త శుద్ధితో పని చేయాలని నిత్యం ప్రజల తరఫున పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సహాయ సహకారాలు ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.పుట్టిన రోజు అయినప్పటికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రద్దు చేయడం సభలు కాని కార్యక్రమాన్ని సాగించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరాలి



**కాంగ్రెస్, బిఆర్ఎస్ లను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు**
**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామాలు, మండలాల అభివృద్ధి కోసం ఉద్ధరించిందేమీ లేదు**
**బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు**

**కరీంనగర్, జూలై 21(నినాదం):** అతి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని, నాయకులు కార్యకర్తలకు బిజెపి గెలుపే లక్ష్యం కావాలని, ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడించాలని బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు అన్నారు. బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన సోమవారం కరీంనగర్లోని శుభమంగళ గార్డెన్లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి శక్తి చెప్పడానికి సమయం ఆసన్నమైందన్నారు. నేడు భారతీయ జనతా పార్టీ గ్రామ, మండలాల్లో బలమైన శక్తిగా అవతరించిందన్నారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్రామాల, మండలాల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. గ్రామాల్లో మండలాల్లో జరిగే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయనే విషయం ప్రజలందరికీ అర్థమైందన్నారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తున్న మోడీ ప్రభుత్వం పట్ల ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారని , అందుకే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని అక్కున చేర్చుకునే పరిస్థితిలో ఉన్నాయన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ లను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అడ్డగోలు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలు వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అన్ గ్యారెంటీలయ్యాయన్నారు. కాంగ్రెస్ ముచ్చట్లన్ని ఉద్దెర ముచ్చట్లేనన్నారు. నేడు కాంగ్రెస్ ఉద్దెర ముచ్చట్లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. స్థానిక సంస్థ ల ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ ల మోఖం చెల్లుబాటు అయ్యే స్థితులు లేవని పేర్కొన్నారు. ప్రధానంగా గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ లు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశాయన్నారు. చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించకుండా సర్పంచులను గోస పెట్టిన చరిత్ర బిఆర్ఎస్ కు ఉంటే , ఆ సర్పంచుల గోడు పట్టించుకోని పరిస్థితిలో కాంగ్రెస్ ఉందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామాలు, మండలాల అభివృద్ధి కోసం ఉద్ధరించింది , చేసిందేమీ లేదని ఘాటుగా విమర్శించారు. నేడు గ్రామాల్లో, మండలాల అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధుల తోనే జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రం గ్రామాలు మండలాల అభివృద్ధి చేస్తున్న అభివృద్ధి పనులను , ప్రజా సంక్షేమం కోసం కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ బాస సత్యనారాయణ రావు మాట్లాడుతూ, జరగబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కోసం పార్టీ శ్రేణులంతా సమాయత్తం కావాలని , ఆ దిశగా రాష్ట్ర పార్టీ తగిన సూచనలు చేసిందని తెలిపారు. పార్టీ ఆధ్వర్యంలో మండలాల్లో, జిల్లా లో చేపట్టాల్సిన కార్యక్రమాలను ఆయన సవివరంగా వివరించారు. జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ,మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు మాట్లాడారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ పు రమేష్, బంగారు రాజేంద్ర ప్రసాద్, మేకల ప్రభాకర్ యాదవ్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,,వాసాల రమేష్, కన్నెబోయిన ఓదెలు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట రెడ్డి,, బత్తుల లక్ష్మీనారాయణ, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, ఎర్ర బెల్లి సంపత్ రావు. కన్న కృష్ణ ,రంగు భాస్కర్ చారి .కళ్లెం వాసుదేవ రెడ్డి లతో పాటు వివిధ మోర్చ జిల్లా మోర్చా బాధ్యులు, మండల తాజా మాజీ అధ్యక్షులు, జెడ్పీటీసీ ప్రభారిలు, మండల జెడ్పీటీసీ కన్వీనర్ లు మాజి జెడ్పీటీసీ లు, మాజీ ఎంపీపీలు, మాజీప్రజా ప్రతినిధులు లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధారణ పొందింది

**మిర్యాలగూడ జూలై 21(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమం అందించి ప్రజాదరణ పొందింది మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు సోమ వారం నియోజకవర్గంలోని వేములపల్లి మిర్యాలగూడ మం డలాల్లో ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంగా 18 నెలలు, 18 పథకాలు, 18 రోజులు అనే కార్యక్రమంతో పలు గ్రామాలకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు. ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూర్ చేసింది..రైతు రుణ మాఫీ చేసింది.. బీసీ లకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని ఆమోదిం చింది .కానీ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మనం వెనకబడి పోయాము.

ప్రతిపక్ష నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టలేకపోతున్నారు అని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమాలను ఈ కరపత్రం ద్వారా గడప గడపకు చేరవేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు మరియు BLR బ్రదర్స్ పాల్గొన్నారు..

# మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరిక - జమ్మికుంటలో పోలీస్ జాగిలం తో తనిఖీ**

**జమ్మికుంట, జూలై 21 (నినాదం):** నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ సెల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. నార్కోటిక్ జాగిలం"రాంబో"తో జిల్లా కేంద్రంలో తనిఖీలను ముమ్మరం చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఇందులో భాగంగా, కమిషనరేట్ పరిధిలో నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి జమ్మికుంట పట్టణ ఠాణా పోలీసులు సోమవారం విస్తృత తనిఖీ లు నిర్వహించారు. జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామ కృష్ణ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్, పార్సిల్ కార్యాలయాలు, కిరాణా షాపులు, పాన్ షాపులు వంటి ప్రాంతాల్లో ఈ తనిఖీలు జరిగాయి. నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం, డాగ్ హ్యాండ్లర్ కానిస్టేబుల్ కపిల్ కూడా ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. ప్రజలు బాధ్యతా యుతంగా వ్యవహరించి, ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నా, వాటిని విక్రయిస్తున్నట్లు సమా చారం ఉన్నా వెంటనే డయల్ 100కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని కమిషనర్ గౌస్ ఆలం విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.




**HINDUJA HOUSING FINANCE**
**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
CIN U65922TN2015PLC10093 కార్పొరేట్ కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 8(5) మరియు 9(1) క్రింద రుణగ్రహీతకు స్థిరాస్తి అమ్మకం యొక్క నోటీస్ తేదీ: 21-07-2025

దిగువ వారికి, 1. శ్రీ కలిపిండి జగదీష్ ఫణీంద్ర, ఇం.నెం. 9-63/1బి, కుశాల్‌నగర్, సిద్దిపేట, కుశాల్‌నగర్, మిలన్ గార్డెన్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502103
2. శ్రీమతి కలిపిండి లక్ష్మి పర్వత్, ఇం.నెం. 19-55/5బి, సిద్దిపేట మండలం, సిద్దిపేట, మెదక్, ఆంధ్రప్రదేశ్, 502103, సిద్దిపేట, హనుమాన్ టెంపుల్, గ్రామీణ, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502103
విషయం: SARFAESI చట్టం, 2002 క్రింద HHFL ద్వారా సెక్యూర్డ్ ఆస్తి అమ్మకం
రెఫరెన్స్: రుణ ఖాతా నం. AP/WGL/KRNR/A000000377.
డియర్ మేడమ్(లు)/సర్(లు),
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ఇకమీదట సెక్యూరిటైజేషన్ యాక్ట్‌గా పిలువబడును క్రింద రూపొందించిన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 2(ఎ) క్రింద **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, కార్పొరేట్ కార్యాలయం:** 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట, చెన్నై - 600015, భారతదేశం మరియు **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచ్ కార్యాలయం:** అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం: 101, మున్సిపల్ నెం: 1-8-271 నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 యొక్క అధీకృత అధికారిగా నన్ను పేర్కొనబడ్డారు ఇకపై సెక్యూర్డ్ క్రెడిటర్ అని పిలువబడును. అందువలన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(5) మరియు 9(1) ప్రకారం మీకు ఈ నోటీసును ఇందుమూలంగా జారీ చేస్తున్నాను. అదే క్రింది విధంగా ఉంది: -
1. మీకు పంపబడిన దిగువ తెలుపబడిన షెడ్యూల్ ప్రకారం స్థిరాస్తి ('సెక్యూర్డ్ ఆస్తి')కి సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద తేదీ: 19.04.2024 గల స్వాధీనత నోటీస్‌ను రెఫర్ చేస్తూ, మరియు సదరు స్వాధీనతకు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి యొక్క ప్రముఖ స్థానంలో అతికించబడినది మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI Act) మరియు అందులో ఏర్పడిన రూల్స్‌లోని నిబంధనల క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్లకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) ద్వారా 25-04-2024న వార్తా దిన పత్రికలు అనగా 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ మరియు నవ తెలంగాణ'లో సదరు నోటీసు ప్రచురించబడింది. 18-02-2025న కోర్టు నియమించిన రిసీవర్ ఆస్తి యొక్క భౌతిక స్వాధీనాన్ని తీసుకున్నారు.
2. మీరు మీ బాధ్యతలను పూర్తిగా విడుదల చేయడానికి HHFL వారికి చెల్లింపు చేయలేదు మరియు అందువలన SARFAESI చట్టంలోని రూల్స్ మరియు దాని కింద రూపొందించబడిన నిబంధనల ప్రకారం సెక్యూర్డ్ ఆస్తిలో క్రింద పేర్కొన్న భాగాన్ని విక్రయించాలని HHFL వారు ప్రతిపాదిస్తున్నారు. HHFL వారు సెక్యూర్డ్ ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని భావిస్తున్నారు. సెక్యూర్డ్ ఆస్తిని అత్యధిక బిడ్/కొనుగోలు ధరను అందించే కాగోరు కొనుగోలుదారులలో ఒకరికి విక్రయించబడును. నిర్ణయించిన రిజర్వ్ ధర రూ.20,00,000/- (రూపాయలు ఇరవై లక్షలు మాత్రమే) కంటే తక్కువ ఉండకూడదు. సీల్డ్ బిడ్/ఆఫర్ దాఖలుకు చివరి తేదీ 12-08-2025 మరియు వేలం తేదీ 14-08-2025. వేలం నోటీసు 22-07-2025న రెండు దినపత్రికలు అనగా డెక్కన్ హెడ్‌లైన్స్ మరియు నినాదంలలో వరుసగా ప్రచురించబడింది.
3. పూర్తి రుణ మొత్తం 03-08-2025 నాటికి రూ.34,87,169/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల ఎనభై ఏడు వేల నూట అరవై తొమ్మిది మాత్రమే) మరియు మీచే వినియోగించుకోబడిన రుణమునకు సంబంధించి రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలలో ఉన్న నిబంధనలు మరియు షరతుల ప్రకారం దానిపై అదనపు వడ్డీ, జరిమానా వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి ఈ నోటీసు అందిన 15 రోజుల్లోపు మీరు చెల్లించకపోతే, క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తిని వేలం/ప్రైవేట్ ఒప్పంద ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడునని మేము ఇందుమూలంగా మీకు తెలియజేస్తున్నాము. గతంలో కూడా వేలం నిర్వహించబడినది కానీ రిజర్వ్ ధరకు సమానమైన బిడ్‌ను అందుకోలేకపోయింది. మీరు మొత్తం బకాయిలు చెల్లించకపోతే మీకు తదుపరి నోటీసు ఇవ్వబడదు మరియు క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని ప్రైవేట్ ఒప్పందం ద్వారా తదనుగుణంగా విక్రయించబడుతుంది. సెక్యూర్డ్ ఆస్తి అమ్మకపు ఆదాయాన్ని సర్దుబాటు చేసిన తర్వాత మీరు HHFL వారికి చెల్లించాల్సిన రుణ మొత్తంలో ఏదైనా లోటు ఉంటే, దానిని మీ నుండి తిరిగి వసూలు చేసుకోబడునని మీకు తెలియజేస్తున్నాము.
**స్థిరాస్తి (సెక్యూర్డ్ ఆస్తి) వివరణ:** సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ మున్సిపాలిటీ, సిద్దిపేట్ టౌన్, రంగదంపల్లి, వార్డు నెం.3 వద్ద ఉన్న సర్వే నెం. 1050/ఏ, 1050/సి, 1049లలోని 2742.82 చ.గ.లు లేదా 2291.27 చ.మీ.ల విస్తీర్ణంలోని 58.9 చ.గ.ల అవిభాజ్య వాటాతో పాటు 1197.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన సగం పూర్తి అయిన నివాస అపార్ట్‌మెంట్ (ఇం.నెం. ఇంకా కేటాయించబడలేదు) 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.306. **సరిహద్దులు: ఫ్లాట్:** తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: 6'-06" వెడల్పు కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం. **అపార్ట్‌మెంట్:** తూర్పు: ఇతరుల యొక్క ఖాళీ ప్రదేశం, పశ్చిమం: 21'-00" వెడల్పు రోడ్డు, ఉత్తరం: 30'-00" వెడల్పు రోడ్డు & ఇతరుల యొక్క ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఇతరుల యొక్క ఖాళీ ప్రదేశం.
ప్రదేశం: తెలంగాణ, తేదీ: 22-07-2025 సం/-(అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**యూనియన్ బ్యాంక్ Union Bank of India**
**చౌటుప్పల్ బ్రాంచ్-12651**
హెచ్‌పి బంక్ దగ్గర, చౌటుప్పల్, లక్కారం, తెలంగాణ-508252

**స్వాధీనతా ప్రకటన**
(రూల్-8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, (రెండవ) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (చట్టం 2002 యొక్క 54)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చౌటుప్పల్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేదీ: 08.05.2025** ప్రకారము రుణగ్రహీత **శ్రీ కోట్ల శ్రీనివాస్ తండ్రి పుల్లయ్య** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 24,41,904.55 (రూపాయలు ఇరవై నాలుగు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల నాలుగు మరియు పైసలు యాభై ఐదు మాత్రమే)**లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **19 జూలై, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చౌటుప్పల్ బ్రాంచ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 24,41,904.55 (రూపాయలు ఇరవై నాలుగు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల నాలుగు మరియు పైసలు యాభై ఐదు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ + ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
**సెక్యూరిటీ ఆస్తుల వివరణ:**
**ఆస్తుల వివరణ:** తెలంగాణ, నల్గొండ జిల్లా, చౌటుప్పల్ గ్రా॥, గ్రామ పంచాయతీ & మం॥ వద్ద మెయిన్ రోడ్ (నారాయణపూర్ క్రాస్ రోడ్ నుండి చౌటుప్పల్ పరిధి వరకు), వాణిజ్య జోన్, నేషనల్ హైవే, బ్లాక్ నెం. 3లో సర్వే నెం. 295లో ఆర్‌సిసితో ఇటుక గోడలతో నిర్మించబడిన 1200 చ॥అ॥ల గ్రౌండ్, 1200 చ॥అ॥ల మొదటి అంతస్తు & 1200 చ॥అ॥ల 2వ అంతస్తులు గల 131.25 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 3-465, జి+2 అంతస్తులను కలిగి ఉన్న నివాస-కమ్-వాణిజ్య భవనము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** శ్రీ ఆర్. పెంటయ్య చారి యొక్క ఇల్లు, **పడమర:** 4' వెడల్పు లేన్ మరియు శ్రీ చింతల బిక్షపతి యొక్క తరువాతి ఇల్లు, **ఉత్తరం:** నేషనల్ హైవే నెం. 9 పాతది, కొత్త నెం. 65, **దక్షిణం:** కాలువ.
తేదీ: 19.07.2025 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: చౌటుప్పల్ చౌటుప్పల్ బ్రాంచ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SHRIRAM Finance**
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
(ఇంతకుముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా పిలువబడేది)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. బ్రాంచ్ ఆఫీస్: ఇం.నెం. 7-78, గంగారెడ్డి రోడ్, వెంకటేశ్వర థియేటర్ ఎదురుగా, మంచిర్యాల.

**రూల్ 8(3) స్వాధీనతా ప్రకటన**

**గమనిక:** చెన్నైలోని NCLT యొక్క ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"తో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్చబడినది, ఇది 31.11.2022 నుండి అమలులోకి వచ్చింది, 31.11.2022 నాటి అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ప్రకారం మార్పు చేయబడినది.
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (SFL) వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు.
కానీ సదరు రుణగ్రహీత రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, (SFL) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకముదారుచే ఆమోదించబడిన ప్రకారం ఈ చట్టం మరియు నిబంధనలలోని సెక్షన్ 14 ప్రకారం **గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి-కమ్-అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్ట్, ఆసిఫాబాద్** వారి ఉత్తర్వుల ద్వారా దిగువ వివరించిన తనఖా పెట్టిన ఆస్తులను **21 జూలై, 2025**న భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) **మొయినుద్దీన్ ఖాజా తండ్రి క్వామురుద్దీన్,** వయస్సు: 61 సంవత్సరాలు, వృత్తి: ఖాజా కుమురుద్దీన్ సా మిల్, ఇం.నెం. 1-13-13, రైల్వే స్టేషన్, కాపువాడ, కాగజ్‌నగర్, ఆదిలాబాద్, సెల్: 9440001364, పిన్‌కోడ్: 504296. 2) **ఖాజా కుతుబుద్దీన్ తండ్రి ఖాజా కమ్రుదుద్దీన్,** వయస్సు: 55 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఇం.నెం. 1-13-15, కాపువాడ, కాగజ్‌నగర్, ఆదిలాబాద్, సెల్: 9966450012, పిన్‌కోడ్: 504296 **మరియు ఇంకా ఇక్కడ కూడా ఖాజా కుతుబుద్దీన్ తండ్రి ఖాజా కమ్రుదుద్దీన్,** వయస్సు: 55 సంవత్సరాలు, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్‌నగర్ మం॥, కొత్తపేట గ్రా॥ వద్ద సర్వేనెం. 254/3లో 2299 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-13-15. 3) **నిమ్మకంటి సంతోష్ కుమార్ తండ్రి కిషన్ రావు,** వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి: ఆఫీస్ సబార్డినేట్ (డివిజనల్ ఫారెస్ట్ ఆఫీస్), ఇం.నెం. 1-5-200, బాలాజీనగర్, సిర్పూర్, కాగజ్‌నగర్, ఆదిలాబాద్, సెల్: 9440207737, పిన్‌కోడ్: 504296. | రూ. 85,93,444/- (రూపాయలు ఎనభై ఐదు లక్షల తొంభై మూడు వేల నాలుగు వందల నలభై నాలుగు మాత్రమే) |

**MNCRLTF1705300006 - స్థిరాస్తి యొక్క వివరణ: స్థిరాస్తి యొక్క షెడ్యూల్:** ఆసిఫాబాద్ సబ్‌జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా కొమురం భీమ్ ఆసిఫాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్‌నగర్ మం॥, కొత్తపేట గ్రా॥ వద్ద సర్వే నెం. 254/3లో 2299 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-13-15 యావదాస్తి: 2000 చ॥అ॥ల ఆర్‌సిసి సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి: **సరిహద్దులు: తూర్పు:** ఇస్లాం రోడ్డు (ఆర్ & బి), **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** బద్రి యొక్క ఇల్లు, **దక్షిణం:** ఖాజా మొయినుద్దీన్ యొక్క ఆస్తి.
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.
ప్రదేశం: ఆసిఫాబాద్ సం/- అధీకృత అధికారి
తేది: 21.07.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
**హైదరాబాద్ సుచిత్ర సర్కిల్ బ్రాంచ్**
ప్లాట్ నెం. 115/ఎ, గ్రీన్ పార్క్ కాలనీ, సుచిత్ర క్రాస్ రోడ్, మెయిన్ రోడ్, సుచిత్ర, హైదరాబాద్-500067. ఇ-మెయిల్ ఐడి: cb13437@canarabank.com

**డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సందలి సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు. మా పేరున మీచే అమలు చేయబడిన సంబంధిత డాక్యుమెంట్‌ల ద్వారా, దిగువ షెడ్యూల్‌లో మరింత నిర్దిష్టంగా వివరించబడిన ఆస్తుల తనఖా ద్వారా దిగువ తెలిపిన సదరు రుణం/క్రెడిట్ సదుపాయలకు తగు విధంగా హామీ కల్పించబడింది. ఈ క్రింద పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం మీ రుణ బాధ్యతలను తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున బ్యాంక్ వారు సదరు మొత్తాన్ని నిరర్థక ఆస్తిగా వర్గీకరించినారు. అందువలన, ఈ మొత్తం రుణ బాధ్యతను తీర్చవలసిందిగా మిమ్ములను కోరుతూ సంబంధిత చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మేము మీకు ఈ నోటీసును జారీ చేయుచున్నాము.
**దిగువారికి: 1. శ్రీ ఎస్ నీలేష్ కుమార్** ఇం.నెం. 5 9 187, బాపూజీనగర్, కమ్యూనిటీ హాల్ యాప్రాల్, అల్వాల్, సికింద్రాబాద్-500087.
**డియర్ సర్/మేడమ్,**
**రావలసిన బకాయి మొత్తం: రూ. 15,40,109.51 (రూపాయలు పదిహేను లక్షల నలభై వేల నూట తొమ్మిది మరియు పైసలు యాభై ఒక్కటి మాత్రమే) తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయములు మరిఅయు ఖర్చుల క్రింద వర్తించును. ఎన్‌పిఏ తేదీ: 27.06.2025, డిమాండ్ నోటీసు తేదీ: 03.07.2025.**

షెడ్యూల్-ఎ
(రుణగ్రహీత పొందిన క్రెడిట్ సౌకర్యం/ల వివరాలు)

| క్ర.సం. | రుణ నెం. | రుణ స్వభావం/పరిమితి | మంజూరి తేది | మొత్తం |
|---|---|---|---|---|
| 1. | 30841290000147 | OD/OCC-Staff | 27-04-2025 | రూ. 50,000/- |
| 2. | 171000700023 | DPN | 28-04-2023 | రూ. 2,50,000/- |
| 3. | 171000700064 | DPN | 28-04-2023 | రూ. 2,00,000/- |
| 4. | 171000736756 | Staff Housing Loan | 12-04-2023 | రూ. 16,00,000/- |
| 5. | 171000759129 | Vehicle Loan | 21-06-2023 | రూ. 1,00,000/- |

షెడ్యూల్-బి
(సెక్యూరిటీ ఆస్తుల వివరాలు3)

| క్ర. సం. | స్థిరాస్తి | టైటిల్ హోల్డర్ పేరు |
|---|---|---|
| 1. | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు అల్వాల్ మం॥, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, యాప్రాల్ గ్రా॥, ప్రస్తుతం బాపూజీ నగర్, రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి మం॥, సర్కిల్, జిహెచ్ఎంసి అల్వాల్ క్రింద, యాప్రాల్ గ్రా॥ వద్ద 120.0 చ॥గ॥లలో 60.0 చ॥గ॥లు లేదా 50.16 చ॥మీ॥ల విస్తీర్ణములోని అవిభాజ్యవాటా గల 100.0 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, ఆర్‌సిసి రూఫ్ నివాస ఇంటి నెం. 5-9-187, తూర్పు వైపు (పిటిఐఎన్ నెం. 1160501926)గా గల యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇం.నెం. 9-192, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఇం.నెం. 5-9-186, పడమర: ఇం.నెం. 5-9-187 యొక్క భాగము, పడమర వైపు శ్రీ ఇంద్ర శేకర్, CERSAI ID: 400022724407. | శ్రీ ఎస్ నీలేష్ కుమార్ |

షెడ్యూల్-సి
(తేది నాటికి సెక్యూర్డ్ ఆస్తి వివరాలు)

| క్ర.సం. | రుణ నెం. | రుణ స్వభావం/పరిమితి | తేదీ నాటికి వడ్డీతో కూడిన రుణం | వడ్డీ రేటు (ఎన్‌పిఏ నుండి జరిమాన ROI మినహాయించి) |
|---|---|---|---|---|
| 1 | 171000736756 | స్టాఫ్ హౌసింగ్ లోన్ | రూ. 15,40,109.51 | సంవత్సరానికి 5.50% |
| | | ఇతర రుణాల వివరాలు | | |
| క్ర.సం. | రుణ నెం. | రుణ స్వభావం/పరిమితి | తేదీ నాటికి వడ్డీతో కూడిన రుణం | వడ్డీ రేటు (ఎన్‌పిఏ నుండి జరిమాన ROI మినహాయించి) |
| 1. | 30841290000147 | OD/OCC-Staff | రూ. 51,858.53 | 7.45% |
| 2. | 171000700023 | DPN | రూ. 2,22,641.00 | 7.45% |
| 3. | 171000700064 | DPN | రూ. 1,94,821.00 | 7.45% |
| 5. | 171000759129 | Vehicle Loan | రూ. 69,714.00 | 6.00% |

ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపుగా SARFAESI యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు నిబంధనలకు అనుగుణంగా పైన తెలియజేయబడిన ప్రకారం భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులతో మీ నుండి రావలసిన పైన తెలియజేయబడిన మొత్తములు తిరిగి చెల్లించుటలో పైన తెలియజేయబడిన వ్యక్తులైన మీరు విఫలమైనచో, యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము. మా ముందస్తు సమ్మతి లేకుండా షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు వేటితోను ఏవిధంగాను వ్యవహరించుట నుండి మీరు నిరోధించబడినారు. అమలులో ఉన్న సంబంధిత చట్టం మరియు/లేదా ఏదేని ఇతర చట్టం క్రింద మాకు లభ్యమయ్యే ఏ ఇతర హక్కులకు ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టములోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మలను కోరుచున్నాము. బ్రాంచ్ రికార్డులో చివరిగా తెలిపిన మీ చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా కూడా ఈ డిమాండ్ నోటీసు మీకు జారీ చేయబడింది.
తేదీ: 21.07.2025, ప్రదేశం: హైదరాబాద్, సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# నూతన కార్యవర్గం ఎన్నిక



**వెల్గటూర్, జూలై21 (నినాదం):** వెల్గటూర్ మండల ఎలక్ట్రీషియన్,ప్లంబింగ్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం కిషన్ రావు పేట ఆలయం వద్ద సంఘం సభ్యులు ఎన్నుకున్నారు.వెల్గటూర్ మండల రుద్ర ఎలక్ట్రీషియన్,ప్లంబింగ్ యూనియన్ మండల అధ్యక్షులుగాబండమీది గోపి,ఉపాధ్యక్షులు దాసరి హరీష్,ప్రధాన కార్యదర్శి, పోరండ్ల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి పందిగిరి సత్తయ్య, కోశాధికారి బత్తిని భరత్, కార్యవర్గసభ్యులు పాదం రవి, బోరే సంతోష్ మండల ఎలక్ట్రిషన్, సభ్యులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

## మల్యాల పోలీస్ సర్కిల్ పరిధిలో వాలీబాల్ పోటీలు




**మల్యాల, జులై 21( నినాదం):** మల్యాల పోలీస్ సర్కిల్ పరిధిలోని మల్యాల కొడిమ్యాల, పెగడపల్లి, మండలాలకు చెందిన క్రీడాకారులకు పోలీస్ ఆధ్వర్యంలో సోమవారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నీలం రవి మాట్లాడుతూ యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా వాలీబాల్ పోటీలు నిర్వహిస్తూ డ్రగ్స్ వాడడం వల్ల కలిగే నష్టాల గురించి వివరిస్తూ యువత క్రీడల్లో రాణించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మల్యాల, కొడిమ్యాల, ఎస్ఐలు నరేష్, సందీప్, నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,ముత్యం శంకర్ ,దారం ఆదిరెడ్డి, మ్యాక లక్ష్మణ్, జనగం శ్రీను, వంశీ, తిరుపతి, మిలిటరీ శీను ,క్రీడాకారులు పాల్గొన్నారు.


**SHRIRAM Finance**
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051. టెలి: 022 4241 0400, 022 4060 3100. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: శ్రీ రామ్ ఫైనాన్స్‌లిమిటెడ్, ఇం.నెం. 3-5-33/1, న్యూ బస్టాండ్ ఎదురుగా, మెయిన్ రోడ్, 1వ అంతస్తు, సంగారెడ్డి, మెదక్ జిల్లా-502001.


**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8(6)**

దిగువవారికి, రుణగ్రహీతలు/హామీదారుల యొక్క వివరములు: 1) రుణగ్రహీత: రాచర్ల ప్రదీప్ రెడ్డి తండ్రి రాచర్ల సుధాకర్ రెడ్డి, వయస్సు: **40** సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ ప్రదీప్ రెడ్డి ఫిషరే, నివాసం: ఇం.నెం. **2-25,** నందికంది (గ్రా॥), సదాశివపేట మండలం, సంగారెడ్డి జిల్లా- **502306, ఫోన్: 9948281202. 2) సహ రుణగ్రహీత/హామీదారు: రాచర్ల శ్రీలత రెడ్డి భర్త రాచర్ల ప్రదీప్ రెడ్డి,** వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ఇం.నెం. 2-25, నందికంది (గ్రా॥), సదాశివపేట మండలం, సంగారెడ్డి జిల్లా-502306, ఫోన్: 9553451892. **3) హామీదారు 1: ప్యాట అనంత రెడ్డి తండ్రి ప్యాట జగన్ రెడ్డి,** వయస్సు: 47 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ ప్రదీప్ రెడ్డి ఫిషరే, నివాసం: ఇం.నెం. 15-7, కళానగర్, పోతిరెడ్డిపల్లె, సంగారెడ్డి మం॥, సంగారెడ్డి జిల్లా -502295, ఫోన్: 9989598149. **4) హామీదారు 2: సిద్ధ దుర్గా రెడ్డి తండ్రి సిద్ధ సాయి రెడ్డి,** వయస్సు: 53 సంవత్సరాలు, వృత్తిథ: అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నివాసం: ఫ్లాట్ నెం: 31, చాణిక్యపురి కాలనీ, సంగారెడ్డి జిల్లా-502001, ఫోన్: 9440787789.
**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం **ఖాతా నెం. SNGRYTF2106290006** కలిగిన **రాచర్ల ప్రదీప్ రెడ్డి (రుణగ్రహీత)కి చెందిన ఆస్తి అమ్మకం.**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సంగారెడ్డి - బ్రాంచ్ వారికి రావలసిన రూ. 15,09,579/- (రూపాయలు పదిహేను లక్షల తొమ్మిది వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే)**లను నిర్దీత సమయంలోగా చెల్లించవలసిందిగా కోరుతూ **06.03.2024**న డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు, మీరు సదరు నోటీసులో ఇచ్చిన సమయములోపల చెల్లించడములో విఫలమైనందున అధీకృత అధికారి & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను **తేదీ: 30.07.2024**న లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సదరు ఆస్తిని **15.04.2025**న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** కు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం** నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేదీ మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
అందుచేత ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారిచే ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.
**ఆస్తి యొక్క షెడ్యూల్: (ఆస్తి యజమాని పేరు రాచర్ల ప్రదీప్ రెడ్డి & ప్యాట అనంతరెడ్డి.** తనఖాపెట్టబడిన దస్తావేజు తేదీ: **01.07.2021,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **24610/2021,** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది **(సంగారెడ్డి)).** సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి మం॥, కులబ్గూర్ గ్రా॥లోని "తేజా గార్డెన్స్" వద్ద సర్వే నెంలు. 221 మరియు 222 లలోని ఖాళీ ప్లాట్ నెం. 22/1లో 208 చ॥గ॥ల విస్తీర్ణము మరియు ఖాళీ ప్లాట్ నెం. 118/1లో 1000 చ॥గ॥ల విస్తీర్ణము, మొత్తం 1208 చ॥గ॥ల విస్తీర్ణముగా గల యావదాస్తి. **ప్లాట్ నెం. 22/1లో 208 చ॥గ॥ల విస్తీర్ణము కొరకు సరిహద్దులు: ఉత్తరం:** ఇతరుల భూమి, **దక్షిణం:** ప్లాట్ నెం. 22, **తూర్పు:** ప్లాట్ నెం. 1 మరియు 1/1, **పడమర:** 33'-0" వెడల్పు రోడ్డు. **ప్లాట్ నెం. 118/1లో 1000 చ॥గ॥ల విస్తీర్ణము కొరకు సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 117/1, **దక్షిణం:** అమ్మకందారుల భూమి, **తూర్పు:**33'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** ఇతరుల భూమి,
**గమనిక:** "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"గా విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.
తేదీ: 18.06.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: సంగారెడ్డి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# ఉషోదయ కాలనీ ఫేస్ -2 కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు సహకరిస్తా

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జూలై 21 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేస్ –2 నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధిలో ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు వారధులుగా ఉండి కాలనీ అభివృద్ధికై పని చేయాలన్నారు. ఉషోదయ కాలనీ పేజ్ టు అన్ని రంగాలలో అభివృద్ధి సాగించుటకు పూర్తి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సమ్మయ్య యాదవ్, చిన్నా చౌదరి, తారా సింగ్, శివ నాయక్, ప్రసాద్, జునైద్, అధ్యక్షులు పి. పీరా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు మాధవ రావు, జీవన్ బాబు, వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, సంయుక్త కార్యదర్శి వినోద్ కుమార్, శ్రీనివాస్ రావు, కార్యనిర్వహక కార్యదర్శి కామేశ్వర రావు, కళ్యాణ కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతికి నిదర్శనం బోనాలు

### నుడా చైర్మన్ కేశ వేణు. . బహుజన కాలనీలో బోనాలు



నిజామాబాద్ (ప్రతినిధి, జులై 21 (నినాదం) : తెలంగాణ సంస్కృతికి నిదర్శనం బోనాలు అని నుడా చైర్మన్ కేశ వేణు అన్నారు. నిజామాబాద్ నగరంలోని బహుజన కాలనీలో నిర్వహించిన బండ పోచమ్మ బోనాల పండగ వేడుకలకు నుడా చైర్మన్ కేశ వేణు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూడ చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకోవడం ద్వారా ప్రజలు సుఖశాంతులతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం జరుగుతుందని అన్నారు. బహుజన కాలనీ ప్రజలు కుల మతాలకు అతీతంగా ఉంటూ బోనాల ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. బహుజన కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున కూడా ప్రతిష్టాత్మకంగా బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామర్తి గోపికృష్ణ, వేణురాజ్, పార్థసారథి, రాజేష్, మల్యాల గోవర్ధన్ లను ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ నాయకులు గంగ,జరీనా,రక్ష, మరియు బహుజన కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు మారుతి, అలీ, లక్ష్మి, శాధుల్ ఖాన్ పాల్గొన్నారు.

# రోడ్డు కోసం కాంగ్రెస్ బిఆర్ఎస్ ఫైట్







భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం): చర్ల బస్టాండ్ సెంటర్ నుంచి దోశిల్లపల్లి గ్రామం వరకు నిర్మించే సీసీ రోడ్డు పనులకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేశారు. ప్రోగ్రాం ముగియగానే చర్ల బీఆర్ఎస్ ఆందోళన ఫలితంగానే రోడ్డుకి నిధులు మంజూరైనాయని గులాబీ నేతలు గతంలో ధర్నా చేసిన ఫొటోలు, ఆనాటి న్యూస్ క్లిప్పులు వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేశారు. వెంటనే కాంగ్రెస్ వాళ్ళు స్పందిస్తూ గతంలో ఎమ్మెల్యే తీసుకొచ్చి రోడ్డు చూపించడం వల్లనే ఆయన రోడ్డు మంజూరు చేశారని ఆనాటి ఫోటోలతో కాంగ్రెస్ వాళ్ళు గ్రూప్ లో పోస్టు చేశారు. ఇలా శాంక్షనైన రోడ్డు గురించి అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా వేదికగా గొప్పలు చెప్పడంతో ఎవరి గోల వారిదని నెటిజన్లు కామెంట్ చేయడం గమనార్హం. ఈ రోడ్డు ఒక్కటే కాదు. చర్ల మండలంలో చాలా సమస్యలు ఉన్నాయి. వాటి విషయంలో మీ సత్తా చూపించమని నెటిజన్లు రాజకీయ నాయకులకు చురకలు వేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ ఉప్పు నిప్పుగా ఉండే పొదెం, తెల్లం వర్గం నేతలు కలిసినట్లు కనిపించడం, ఓట్ల కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణులు వాదనలకు దిగడం సహజమే అని జనం చర్చించుకుంటున్నారు. రోడ్డు మంజూరు ఎవరి ఘనత అయినా దాని నాణ్యత దెబ్బతినకుండా పది కాలాలపాటు మన్నిక ఉండేలా దగ్గర ఉండి నాణ్యతగా పనులు చేయించడం ముఖ్యమని చర్ల ప్రజలు రెండు పార్టీల నాయకులను, సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## స్థానిక ఎమ్మెల్యేపై
# మాకు నమ్మకం ఉంది

### ఎమ్మెల్యే ప్రతిపాదనలు ప్రజా ప్రయోజనకరంగా ఉన్నాయి
### నిరసన దీక్ష విరమించుకున్న బస్టాండ్ పరిరక్షణ కమిటీ



దమ్మపేట, జులై 21(నినాదం): మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా గత 22 రోజులగా పెట్రోల్ బంకుకు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న బస్టాండ్ పరిరక్షణ కమిటీ ఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే హామీ మేరకు సోమవారం నిరసన దీక్షను విరమింపజేశారు. స్థానిక ఎమ్మెల్యే, సత్తుపల్లి డిపో మేనేజర్ బస్టాండ్ అభివృద్ధిపై చెప్పిన ప్రతిపాదనలు ప్రజా ప్రయోజనకరంగా ఉండడంతో దీక్ష విరమిస్తున్నట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ నిరసనకు ముందు అలాగే నిరసన చేపట్టిన తర్వాత మరోసారి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వచ్చి బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంక్ నిర్మాణం పూర్తిగా బస్సులు రాకపోకలకు అడ్డంగా ఉండడంతో నిరసన తెలియజేస్తున్న గ్రామస్తుల నుండి వివరాలు సేకరించి ఆర్టీసీ అధికారులకు, కాంట్రాక్టర్‌కు వివరించి పెట్రోల్ బంకు నిర్మాణంలో చిన్నపాటి మార్పులు చేశారని తెలిపారు. ముఖ్యంగా దమ్మపేట బస్టాండ్ అభివృద్ధి నిరంతరంగా చేయడమే కాకుండా భవిష్యత్ ప్రణాళికను కూడా ఎమ్మెల్యే తమకు వివరించారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఉన్న బస్టాండ్ ను తొలగించే ఉద్దేశ్యం తమకు లేదని, కాకపోతే ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని కొనసాగిస్తూ, అదేవిధంగా ప్రజల ఆకాంక్ష మేరకు ప్రజల యొక్క ఆలోచన అభిప్రాయం మేరకు బస్టాండ్ ను సుందరికరణ చేసి మరిన్ని బస్సులు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే బస్టాండ్ బాధ్యతలు కూడా పెట్రోలు బంకు ఎవరైతే నిర్వహిస్తారో వాళ్ళకి అప్పజెప్పి అభివృద్ధి చేసే దిశగా సూచనలు సలహాలు ఇచ్చి సహకరిస్తామని తెలియజేశారన్నారు. సోమవారం అయన మేనకోడలు దశదినకర్మ కార్యక్రమంలో ఉండటంతో సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మిని స్వయంగా పంపించి బస్టాండ్ అభివృద్ధిపై ఏదైతే నమూనాలు ఇచ్చారో ఆనమూనాల్ని అమలు చేస్తామని తెలియ జేయడంతో దీక్ష చేస్తున్న మాకు నచ్చి బస్టాండ్ అభివృద్ధి చేస్తారనే ఆశాభావంతో దీక్ష విరమిస్తున్నట్లు డిపో మేనేజర్ కు తెలుపగా మేనేజర్ రాజ్యలక్ష్మి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈసందర్భంగా బస్టాండ్ పరిరక్షణ కమిటీ సభ్యులు ఇంతవరకు సహకరించిన ప్రజలకు, పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మహత్యలు సమస్యకు
# పరిష్కారం కావు



వైరా జులై 21 (నినాదం న్యూస్): వైరా మున్సిపాలిటీ పరిదిలో 14వ వార్డుకు చెందిన కట్ల నాగరాజు అన్న యువకుడు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అతని పేరు ఇల్లు మంజూరు కాలేదని విషయం తెలుసుకొని మనస్థాపానికి గురై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ క్యాంప్ ఆఫీస్ ఎదురుగా శనివారం ఆత్మహత్యకు ప్రయత్నం చేసి చికిత్స పొందుతున్న హాస్పిటల్ కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావును పరామర్శించమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ ఫోన్లో ఆదేశించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బృందం హాస్పిటల్ కి చేరుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ కట్ల నాగరాజుతో వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ తో ఫోన్లో మాట్లాడించారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆత్మహత్య చేసుకున్న బాధితులతో ఫోన్లో మాట్లాడుతూ ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కావని,గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎవరికి ఇల్లు ఇవ్వకపోవడం వల్ల కొంత ఒత్తిడి ఉన్నదని ఇందిరమ్మ ఇల్లు అనే కార్యక్రమం నిరంతర ప్రక్రియని కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు ఇప్పిచ్చే ఏర్పాటు చేస్తానని బాధితుడు కట్ల నాగరాజుకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భరోసా ఇచ్చారు. అనంతరంఅతని వివరాలు సేకరించాలని టిపిపిసి కట్ల రంగారావు,కట్ల సంతోష్, కట్లనాగరాజు, షేక్ కన్వర్ పాల్గొన్నారు.

# అసాంఘిక శ(వ్య)క్తుల సమాచారం ఇవ్వండి

### ఇల్లందు డిఎస్‌పి చంద్రభాను



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం): భద్రాద్రి కొత్తగూడెం ఎస్పి రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలోని 21 ఫిట్ ఏరియా, తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్‌లలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా అన్ని ఇండ్లలో సోదాలు నిర్వహించి పత్రాలు లేని 15 ఆటోలు, 52 బైకులను సీజ్ చేసి జరిమానాను విధించారు. అలాగే గంజాయి వంటి ప్రభుత్వ నిషేధిత పదార్థాలను కనుగొనడానికి నార్కోటిక్ డాగ్స్ ద్వారా సోదాలు నిర్వహించారు. అనంతరం అక్కడి స్థానికులతో సమావేశం ఏర్పాటు చేసి ఇల్లందు డిఎస్పి చంద్రభాను పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పి సూచనలు మేరకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మీ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలనీల ప్రజలంతా కలిసి తమ ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం : కాంగ్రెస్ నేత గురజాల గోపి



మణుగూరు,జూలై 21 (నినాదం న్యూస్):మణుగూరు పట్టణంలో ఎక్కడ ఆపదలో ఉన్న ఆర్థికంగా వెసులుబాటుగాని కుటుంబాలను సైతం నేను న్నానంటూ,హక్కును చేర్చుకునే ఆపద్బాంధవుడు అందరి తలలో నేలకగా ఉండే కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గురజాల గోపి,ఈయన పేరు చెబితేనే పేదలంతా తనగుండెల్లో హత్తుకుంటూ ఉంటారు. మణుగూరు మండలంలో ప్రముఖ ఎలక్ట్రానిక్ ఛానల్ రిపోర్టర్ ధోనికేనా ప్రేమ్ కుమార్ ఆయన తండ్రి రాజమౌళి అనారోగ్యంతో ఈనెల 17న ఆకస్మి కంగా మృతిచెందారు. సమాచారం తెలుసుకొని వారి గృహాన్ని సందర్శించి వారి తండ్రి రాజమౌళికి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కర్మకాండలు నిర్వహించేందుకు ఆర్థికంగా వెసు లుబాటు కానీ వారి కుటుంబాన్ని పెద్ద మనసుతోఆదుకొని వారి కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. కష్టాల్లోఉన్న వారి కుటుంబానికి కన్నీరు తుడుస్తూ నేనున్నానంటూ మానవత్వం పరిమళించే వేళ పూర్తి స్థాయిలో వారి కుటుంబాన్ని ఆదుకోవడం జరిగింది.రేణుక అక్షర మహిళా మండలి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గోపి ఆదేశాల మేరకు వారికిఆర్థిక సహాయం అందించడం జరి గింది. కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండల అధ్యక్షురాలు పూనెం సరోజ, మహిళ సీనియర్ నాయకురాలు ఎండి షబానా, ఉపాధ్య క్షురాలు బొడ్డు సౌజన్య, జనరల్ సెక్రెటరీ రెడ్డి బోయిన రేణుక, నాంపల్లి రమణ, కన్నారపు వసంత, దేరంగుల సుజాత, భవాని తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఫిర్యాదు పట్ల స్పందించిన పోలీస్ కమిషనర్

### సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ



నిజామాబాద్ ప్రతినిధి, జులై 21 (నినాదం) : పోలీస్ కమిషనర్ కార్యాలయానికి మహిళా ఫిర్యాదుదారులు తన గోడు వినిపించుకోవడానికి సోమవారం వచ్చారు. ఉదయం సమయంలో అప్పుడే అటువైపు నుంచి పోలీస్ కార్యాలయానికి వస్తున్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అట్టి మహిళా ఫిర్యాదురాలిని చూసి తన కారులో నుంచి దిగి త్వరితగతిన అట్టి మహిళా ఫిర్యాదుదారురాలు వద్దకు వెళ్లి అట్టి ఫిర్యాదును తీసుకొని ఆమె సమస్యను క్షుణ్ణంగా విన్నారు. ఆ మహిళ ఫిర్యాది పేరు భామని సవిత , టౌన్ - 2 పోలీస్ స్టేషన్ ప్రాంతానికి చెందినది. అదనపు కట్నం కోసం తన భర్త వేధిస్తున్నాడు అని తెలిపారు. ఈ మహిళ ఫిర్యాదిరాలి సమస్యని త్వరితగతిన పరిష్కరించాలని మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓకు ఆదేశాలు జారీ చేశారు.

## బిసి రిజర్వేషన్లపై
# తీర్మానాన్ని స్వాగతిస్తున్నాం

**ఆర్డినెన్స్ ద్వారా బిసి రిజర్వేషన్లు పెంపు అభినందనీయం**
**ఆగస్టు 7న గోవా లో ఓబిసి జాతీయ మహాసభ**
**ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలి**
**బిసిటీయు జిల్లా అధ్యక్షులుమాడవేడి వినోద్ కుమార్**



నిజామాబాద్ ప్రతినిధి, జులై 21 (నినాదం): రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు విద్యా ఉద్యోగ రాజకీయ రం గాల్లో 42శాతం రిజర్వేషన్లు పెంచ డాన్ని స్వాగతిస్తున్నామని బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం వినాయక్‌నగర్‌లో బిసిటియు ఆఫీస్‌లో బిసి ఉపాధ్యాయ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ 2018 పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించి బీసీ లకు ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని, ఇది గల్లీ నుంచి ఢిల్లీ వరకు బిసి ల పోరాట ఫలితం,బిసిల విజయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి ఫలితమన్నారు.ఆగస్టు 7న గోవాలో 10వేల మంది బిసి ప్రతినిధులతో ఓబిసీ మహా సభ నిర్వహిస్తున్నారని, దీనికి దేశం లోని అన్ని రాష్ట్రాల నుండి బిసి లు పెద్ద ఎత్తున పాల్గొంటారని, మన జిల్లా నుండి కూడా అధిక సంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయు లు సభకు హాజరవ్వాలన్నారు . ఉపాధ్యాయులు పదవీ విరమణ చెందడం వలన అనేక గజిటెడ్ ఉపాధ్యాయ , స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీలు ఉన్నందున, వెంటనే ప్రమోషన్లు బదిలీలు చేప ట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసిలకు ప్రమోషన్లలో రిజర్వేషను అమలు చేయాలని,క్రిమిలేయర్ విధానాన్ని తొలగించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ.మోహన్, గౌరవ అధ్యక్షులు కైరం కొండ బాబు,కార్యనిర్వాహక అధ్యక్షులు కొట్టాల రామకృష్ణ, ఉపాధ్యక్షులుయు. విజయ్‌కుమార్, సుమన్ పాల్గొన్నారు.

## నేడు మండలంలో
## మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారె పర్యటన

దమ్మపేట, జులై 21 (నినాదం): తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక శాసనసభ్యులు జారె ఆది నారాయణతో కలిసి నేడు మండలంలో పర్యటించనున్నారు. ఈమేర కు పలు గ్రామాల్లో 8కోట్ల 42లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్లను ప్రారంభించనున్నారు. అనంతరం పట్వారిగూడెం, జగ్గారం, బాలరాజుగూడెం, అంకంపాలెం, ఆర్లపెంట, గ్రామపం చాయతీలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను పట్వారిగూడెం రైతు వేదికలో పంపిణీ చేయనున్నారు. ఈ క్రమంలోనే అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల్లో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు.

## సమిష్టి నిర్ణయంతో వ్యక్తిగత
# బాధ్యతలను నిర్వర్తించండి

### పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు
### బాధ్యతలు స్వీకరించిన దండి, జమ్ముల



ఖమ్మం,జులై 21(నినాదం): భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి సమిష్టి నిర్ణయాలు, వ్యక్తిగత బాధ్యతలు నిర్వర్తిస్తూ బలోపేతం కావాలని కూనంనేని సాంబశివరావు సూచించారు.నూతన నాయకత్వం సమర్థవంతంగా పనిచేయాలని నూతన ప్రాంతాలకు పార్టీ విస్తరించే దిశగా కార్యక్రమాలను తీసుకోవాలని ఆయన కోరారు. సిపిఐ 23వ జిల్లా మహాసభలో జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్, సహాయ కార్యదర్శిగా ఎన్నికైన జమ్ముల జితేందర్రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొని ఇద్దరిని శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు హాజరై నూతన నాయకత్వాన్నిఅభినందించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీకి ఒక చారిత్రిక నేపథ్యం ఉందని అనేక పోరాటాలతో వినతికెక్కిందన్నారు. పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బహుముఖ పోరాటాలకు క్యాడర్ను సిద్ధం చేయాలన్నారు. పార్టీ శత వసంతాల ముగింపు సభ ఖమ్మంలో జరగనుందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. డిసెంబర్ 26న ఐదు లక్షల మందితో బహిరంగ సభ జరగనుందని ఇందుకు సంబంధించి త్వరలోనే ఆహ్వాన సంఘాన్ని - ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే
# పై చేయికావాలి

### మండల అధ్యక్షులు భూమారెడ్డి



నిజామాబాద్ ప్రతినిధి, జులై 21(నినాదం): స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీదే పై చేయి ఉండాలని రెంజల్ మండల అధ్యక్షులు భూమా రెడ్డి పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో సోమవారం సాటాపూర్ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నాయకులు,కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని కోరారు.ప్రతి గ్రామంలో వార్డు సభ్యుడి నుంచి సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పిటిసి,ఎంపీపీ అభ్యర్థుల ఎంపికలు సమాలోచనతో ముందుకు సాగి ఎంపిక చేసుకోవాల్సిందిగా తెలిపారు. అభ్యర్థుల గెలుపుకొరకు పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు సాయ శక్తుల కృషి చేయవలసిందిగా కోరారు.అందరూ సమన్వయంతో సమిష్టిగా కృషి చేసినట్లయితే గెలుపు సునాయాసంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.ఎలాంటి భేదాభిప్రాయాలకు తాగునివ్వకుండా పార్టీని మాత్రమే దృష్టిలో పెట్టుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో కృషి చేయవలసిందిగా పేర్కొన్నారు.సమావేశంలో వికార్ పాషా,ఖదీర్ ఖాన్,గోపాల్ రెడ్డి,రాఘవేంద్ర, రఫ్యుద్దీన్, హైమద్, రఘుచారి, ముఖీద్, హిమ్రాన్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జలాలు వెంటనే విడుదల చేయాలి

**రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి.**
**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి. సంక్షేమ పథకాలు అమలు చేయాలి.**
**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**
**పోతినేని సుదర్శన్ రావు**



ఖమ్మం,జులై 21(నినాదం): సాగర్ ఆయకట్టులో వరి నాట్లు పూర్తి చేయుటకు సాగర్ జలాలు విడుదల చేయాలని సీపీ ఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి అధ్య క్షతన జరిగిన సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో పోతినేని మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో సాగర్ ఆయకట్టు రైతులు సాగర్ జలాలు వస్తాయనే ఆశతో వర్షలకు వరి నారుమళ్లు పోసి నాట్లు వేయటంకు సిద్ధం అవుతున్నారన్నారు. సకాలంలో సాగర్ జలాలు విడుదల చేసి వానాకాలం వరి పంట సాగర్ ఆయకట్టు లో పండించేందుకు జిల్లా మంత్రులు జిల్లా కలెక్టర్ ఇతర ఇరిగేషన్ అధికారులు తక్షణమే చొరవ చూపాల న్నారు. పంటల సీజన్ ప్రారంభం అయినం దున జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు తీసు కోవాలని, రైతులకు ఇబ్బందులు కలుగ కుండా చూడాలన్నారు. సొసైటీలలో యూరియా నిల్వలేకపోతే రైతులు ఇబ్బందులు పడా ల్సివస్తుందన్నారు. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు సిండి కేట్‌గా మారి కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తారు. దీని వల్ల సరైన సమయంలో పంటలకు యూరియా వేయలేని పక్షంలో పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రభుత్వం ఈ అంశాలనీతిని పరిగణలోకి తీసుకొని సకాలంలో అవసరమైన మేరకు రైతులకు యూరియా అందుబాటు లో ఉండేలా చూడాలన్నారు. అధికారులకు వస్తే అర్హులైన పేదలందరికీ ఇండ్లను ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ హామీ అమలులోకి వచ్చేసరికి గ్రామాల్లో కొద్దిమంది కి మాత్రమే ఇండ్లను కేటాయించి వందలాది మది లబ్ధిదారులను వదిలేసిందన్నారు. అవి కూడా రాజకీయ జోక్యంతో అధికార పార్టీక చెందిన నేతలు వారి యొక్క అనుచర వర్గాలకు ఇండ్లను కేటాయింపు చేసుకుంటున్నారని వారన్నారు. ఖమ్మం జిల్లాలో అర్హత కలిగిన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా అనేక సంక్షేమ పథకాలను ప్రకటించిందని ఆచర ణలో చూస్తే వాటి అమలులో అలసత్వం వహిస్తుందన్నారు.తక్షణమే కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీటిని అమలుకు పూనుకోవాల న్నారు. ఆగస్టు 12 నుండి సెప్టెంబర్ 12 వరకు పార్టీ మాజీ కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవి ధంగా వీర తెలం గాణ సాయుధ పోరాట వారోత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, కళ్యాణ వెంకటేశ్వరరావు, వై విక్రమ్, బండి పద్మ బొంతు రాంబాబు, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావుతో పాటు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు హాజరైనారు.

# మెదడుకు రక్షణ, భవిష్యత్‌కు భరోసా

### మెడికవర్ హాస్పిటల్స్ న్యూరో సర్జన్ డా.కృష్ణాదిత్య



నిజామాబాద్ ప్రతినిధి, జులై 21 (నినాదం): శరీరం మొత్తాన్ని నియంత్రించే మెదడు మన ఆలోచనలు, భావాలు, కదలికలు, జ్ఞాపకశక్తి శరీర విధులను పర్యవేక్షిస్తుందని, అందుకే మెద డును ఆరోగ్యంగా ఉంచుకోవడం మనందరికీ అత్యవసరమని మెడికవర్ హాస్పి టల్స్ న్యూరో సర్జన్ డా. కృష్ణాదిత్య అన్నారు. ప్రతి సంవత్సరం జూలై 22న ప్రపంచ మెదడు దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. మెదడు ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం, మెదడు సంబంధిత వ్యాధుల నివారణ చికిత్స గురించి ప్రజలకు తెలియజే యడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని న్యూరో సర్జన్ కృష్ణ ఆదిత్య అన్నారు.ప్రస్తుత జీవనశైలిలో, ఒత్తిడి, సరైన నిద్ర లేకపోవడం, పోషకాహార లోపం, శారీరక శ్రమ లేకపోవడం వంటి అనేక కారణాలు మెదడు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయ న్నారు. దీని ఫలితంగా స్ట్రోక్, అల్జీమర్స్, పార్కిన్సన్స్, డిమెన్షియా, బ్రెయిన్ ట్యూమర్‌లు వంటి న్యూరోలా జికల్ సమస్యలు పెరుగుతున్నాయని, చిన్న వయసు నుంచే మెదడు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడంచాలా ముఖ్యమన్నారు. పండ్లు, కూరగాయ లు, తృణధాన్యాలు, ప్రొటీన్లు సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలన్నారు. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు మెదడు ఆరోగ్యానికి చాలా మంచివని, మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఉపయోగమన్నారు.క్రమంతప్పకుండా వ్యాయామం శారీరక శ్రమ మెదడుకు రక్త ప్రసరణను పెంచి, జ్ఞాపకశక్తిని ఆలోచనా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు ప్రతిరోజూ 7-8గంటల నాణ్యమైన నిద్ర మెదడుకువిశ్రాంతినిచ్చి, అది సరిగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి ధ్యానం, యోగా, శ్వాస వ్యాయామాలు వంటివి ఒత్తిడిని తగ్గించి మెదడుపై సానుకూల ప్రభావం చూపుతాయన్నారు. కొత్త విషయాలు నేర్చుకోవడం, పజిల్స్ సాల్వ్ చేయడం, పుస్తకాలు చదవడం, ఆటలు ఆడటం వంటివి మెదడును చురుకుగా ఉంచుతాయన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలిని ఏదైనా మెదడు సంబంధిత సమస్యల లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాల న్నారు.ఈ సందర్భంగా, డా. కృష్ణాదిత్య న్యూరో సర్జన్ మెడిక వర్ హాస్పిటల్స్, నిజామాబాద్ మాట్లాడుతూ "మెదడు స్ట్రోక్ అనేది తెలియకుండానే ఒక వ్యక్తిని కుంగదీసే ప్రమాదకరమైనదని, అప్పటి వరకు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తిని ఒక్కసారిగా వికలాంగుడిగా మార్చగలదన్నారు. కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా కారణం కావచ్చని, అం దుకే మెదడు ఆరోగ్యం పట్ల అవగాహన చాలా అవసరం.ముందస్తుగా లక్షణాలను గుర్తించి, సకాలంలో చికిత్స తీసుకోవడం ద్వారా అనేక సమస్యలను నివారించవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ తమ మెదడు ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి" అని అన్నారు. మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అనేది మనందరి బాధ్యత అని, ఆరోగ్యకరమైన మెదడుతోనే ఆరోగ్యకరమైన, ఆనందకరమైన జీవితాన్ని గడపగలమన్నారు. ఈ ప్రపంచ మెదడు దినోత్సవం సందర్భంగా, మన మెదడు ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహిద్దామన్నారు.

# అజోళ్ళ ప్రయోజనాలపై రైతులకు అవగాహన

### వ్యవసాయ విస్తరణ అధికారి



మణుగూరు జూలై 21 (నినాదం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఇటీవల వరి పైరులపై చీడపీడలు బారిన పడి నష్టం చేకూరుస్తున్న క్రిమి కీటక సంహారి గురించి మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు సోమవారం మండలంలో ఉడతనేని శ్రీను అజయ్ అనే రైతుల పొలాల్లో ప్రయోగాత్మకంగా వినియోగించడం జరిగింది.రైతులకు ప్రయోగాత్మకంగా పనిచేసేందుకు దాని ప్రక్రియ వివరించారు. వ్యవసాయ సాగులో ముఖ్యంగా నిత్యం రైతులు ఎదుర్కొనే సమస్యను వ్యవసాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విస్తరణ అధికారి వరి నాట్లు వేసే భూముల్లో విస్తృతంగా పర్యటించి ప్రయో జనాల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా విస్తరణ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ సాగులో ముఖ్యంగా రైతులు ఎదుర్కొనే సమస్యపై రైతులతో చర్చించారు. అజోల్ల బయో ఫెర్టిలైజర్స్ పశుగ్రాహం ప్రయోజనాల గురించి ఆయన రైతులకు వివరించారు. అజోల్ల అనేది వేగంగా పెరిగే జలచర పెర్న దీనిని బయో ఫెర్టిలైజర్స్ పశుగ్రాసం , నీటి నాణ్యత పెరుగుదల వంటివి వివిధ ప్రయోజ నాల కోసం ఉపయో గిస్తారని అని పేర్కొన్నారు. ఇది నత్రజని స్థిరీకరించే వరి సాగులో ముఖ్యంగా పొలాల్లో నేలసారాన్ని పెం చడానికి విలువైనదిగా పనిచేస్తుం దని ఆయన వివరించారు. అజోల్ల పశువులు మరియు కోళ్లకు పోషకమైన మేతగా కూడా పనిచేస్తుందని మరియు నీటి ఉపరితలాలను కప్పే దాని సామర్థ్యం కలుపు మొక్కలు దోమలను నియంత్రించడంలో సహాయప డుతుంది అని పేర్కొన్నారు. ముఖ్యంగా పంటలపై సోకే చీడపీడల భారి నుంచి కూడా అజోల్ల బయో ఫెర్టిలైజర్స్ పశుగ్రహం చాలా అద్భుతంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ- అమరావతి డిక్లరేషన్

**క్యాంపు కార్యాలయంలో సిఎం చంద్రబాబు విడుదల**



**అమరావతి, జూలై21(నినాదం):** గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ- అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమన్నారు. ఇటీవల అమరావతిలో జరిగిన రెండు రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 7 సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండిలు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టు-బడులపై చర్చలు సాగాయి. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం. 2027 నాటికి 2 గిగావాట్లు, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని, కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ. 460 నుంచి రూ.160కి తగ్గించేలా కార్యాచరణ రూపొందించారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు- చేయాలని ప్రణాళిక చేశారు. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశోధనల కోసం ప్రభుత్వం రూ. 500 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు- సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఈ రంగంలో ముందడుగు వేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు- డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ఈ డిక్లరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇది దేశవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు దారితీసే మోడల్ స్టేట్‌గా ఏపీని నిలిపేందుకు బలమైన అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మద్యం దోపిడీని రికవరీ చేయాలి

**రెవెన్యూ రికవరీ చట్టం ఉపయోగించాలి**

**మాజీమంత్రి యనమల రామకృష్ణుడు**



**అమరావతి, జూలై21(నినాదం):** ఏపీ మద్యం కుంభకోణంలో జగన్ దోచుకున్న రూ.3500 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేయాలని లేదా కొత్త చట్టం తీసుకురావాలని తెలుగుదేశం సీనియర్ నేత, మాజీమంత్రి యనమల రామకృష్ణుడు సూచించారు. హత్య చేసే వ్యక్తి కంటే ఆర్థిక నేరస్థుడు చాలా ప్రమాదకరమని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని గుర్తుచేశారు. 3,500 కోట్ల రూపాయల మద్యం కుంభకోణంలో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే.. ప్రధాన లబ్ధిదారుడు జగనే అని యనమల అన్నారు. ప్రజలను మోసం చేసిన వారిని న్యాయ విచారణతో పాటు ప్రజాకోర్టులోకి తీసుకురావాలని సూచించారు. తద్వారానే ప్రజాస్వామ్య పక్రియలో ఎన్నికల్లో ప్రజలు వారిని శిక్షించగలరని తెలిపారు. కక్షపూరిత కేసని వైకాపా నేతలు చెప్పటం నేరం నుంచి తప్పించుకునేందుకే అని అన్నారు. తప్పుడు మార్గాన్ని అనుసరించే వాళ్లు.. శిక్ష నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. జగన్ నేతృత్వంలో చాలా మంది ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మింగేసి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఈక్రమంలో ప్రజలను మోసం చేసి మద్యం కుంభకోణంలో జగన్ దోచుకున్న రూ.3500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేయాలని యనమల రామకృష్ణుడు కూటమి ప్రభుత్వానికి సూచించారు.

## సిట్ విచారణకు మాజీమంత్రి నారాయణస్వామి గైర్హాజరు

**అనారోగ్యంతో రాలేకపోతున్నట్లు సమాచారం**




**విజయవాడ, జూలై21(నినాదం):** లిక్కర్ కేసులో సిట్ విచారణకు రాలేనని అధికారులకు మాజీ మంత్రి నారాయణస్వామి సమాచారమిచ్చారు. అనారోగ్యం, వ్యక్తిగత కారణాలతో రాలేకపోతున్నట్లు- ఆయన తెలిపారు. మూడు రోజుల క్రితమే ఆయనకు మద్యం కేసులో విచారణకు రావాలని సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈక్రమంలో సోమవారం ఉదయం 10 గంటలకు నారాయణస్వామి విజయవాడలోని కార్యాలయానికి రావాల్సి ఉంది. మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎక్సైజ్ మంత్రి కె. నారాయణ స్వామికి మూడు రోజుల క్రితం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ నోటీసులు జారీ చేసింది. సోమవారంఉదయం 10 గంటలకు సిట్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే, అనారోగ్యం, వ్యక్తిగత కారణాల వల్ల విచారణకు రాలేకపోతున్నానని మాజీ మంత్రి నారాయణ స్వామి సిట్ అధికారులకు సమాచారం అందజేశారు. వాస్తవానికి సోమవారం మాజీ మంత్రి నారాయణస్వామి సిట్ కార్యాలయానికి హాజరు కావాల్సి ఉంది. కానీ, అనూహ్యంగా ఆయన విచారణకు రానని సిట్ అధికారులకు సమాచారమిచ్చారు. మంత్రిగా తన ప్రమేయం లేకుండానే నూతన మద్యం పాలసీని రూపొందించినట్లు- సిట్ అధికారులు భావిస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయన పాత్ర ఏమీ లేదని దర్యాప్తులో తేలడమే కారణం. అందుకే మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా స్టేట్ మెంట్ ఇవ్వాలని మాజీ మంత్రి కె.నారాయణ స్వామికి సిట్ నోటీ-సులు జారీ చేసింది. లిక్కర్ స్కాం కేసు దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ భారీ కుంభకోణంలో 49 మందిని నిందితులుగా చేర్చారు. ఈ కేసులో రాజ్ కసిరెడ్డి(ఎ1) ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. తాజాగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి (ఎ4)ని అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ కేసులో పలువురు కీలక నిందితులపై విచారణ కొనసాగుతోంది. నూతన మద్యం పాలసీ పేరుతో గత జగన్ ప్రభుత్వం సుమారు రూ.3500 కోట్ల వరకూ కొల్లగొట్టినట్లు సిట్ అంచనా వేస్తోంది. ప్రతి నెలా రాజ్ కసిరెడ్డి రూ.50-60 కోట్ల వరకూ వసూలు ఎంపీ మిథున్ రెడ్డి, నాటి వైకాపా నేత విజయసాయిరెడ్డి (ఎ5), జగన్ సతీమణి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ ఆర్థిక వ్యవహారాలు చూసే గోవిందప్ప బాలాజీకి (ఎ33) అందజేసేవాడని వెల్లడించింది. మొత్తంగా ఈ కేసులో జగన్ మోహన్‌రెడ్డి అంతిమ లబ్దిదారుగా ఉన్నాడని సిట్ ఆదివారం విడుదల చేసిన 305 పేజీల ప్రాథమిక అభియోగపత్రంలో పేర్కొంది. త్వరలోనే సిట్ ఈ కేసుకు సంబంధించిన బ్యాంకు లావాదేవీలు, స్టేట్‌మెంట్లు, ఫోరెన్సిక్ రిపోర్ట్‌లు కోర్టుకు సమర్పించేందుకు సన్నాహాలు చేస్తోంది.

## ఏపీలో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు

**హెచ్చరించిన వాతావరణ శాఖ**

**వర్షాలతో రైతుల్లో చిగురించిన ఆశలు**



**విశాఖపట్నం, జూలై21(నినాదం):** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రాబోయే నాలుగు రోజులపాటు- పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతోపాటు ద్రోణి ప్రభావం కొనసాగుతోందని, దీని వల్ల భారీ వానలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆదివారం వరకూ ఉన్న ఉపరితల ఆవర్తనం దక్షిణ ఒడిశా పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి నైరుతి దిశగా ప్రయాణిస్తోందని వెల్లడించారు. కర్ణాటక నుంచి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకూ ద్రోణి ప్రభావం కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఏపీలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జులై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావణ శాఖ అధికారులు వెల్లడించారు. అలాగే కాకినాడ, ఈస్ట్ గోదావరి, కోనసీమ, వెస్ట్ గోదావరి, ఏలూరు, కృష్ణా, అల్లూరి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోనూ వానలు పడతాయని చెప్పారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఇదిలావుంటే రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ పంటలు ఊపిరి పోసుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాలు వచ్చాక.. జూన్‌లో తొలకరి వర్షాలకు చాలా మంది రైతులు విత్తనాలు నాటారు. ఇప్పటి వరకు 10లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగులోకి వచ్చాయి. కానీ మొన్నటి దాకా రుతుపవనాలు మందగించడంతో మెట్ట పంటలకు నీటి తడులు అందక పైర్లు ఎండుముఖం పట్టి రైతులు సతమతమవుతున్నారు. ఈ తరుణంలో ఉపరితల ద్రోణి, ఆవర్తనాల ప్రభావంతో రుతుపవనాల్లో కదలిక వచ్చి.. గత నాలుగైదు రోజులుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు పడుతున్నాయి. దీంతో పైర్లన్నీ జీవం పోసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా పత్తి, వేరుశనగ, కంది, మినుము, పెసర, చిరుధాన్యాల పంటలకు ఈ వర్షాలు మేలు చేస్తాయని రైతులు చెప్తున్నారు. చాలా రోజుల తర్వాత వర్షాలు పడటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో సాగు చేయాల్సిన మిగిలిన విస్తీర్ణంలో పంటలు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసి, రాష్ట్రంలోని జలాశయాలకు నీరు చేరడంతో కృష్ణా, గోదావరి డెల్టాలోని ఆయకట్టుకు ఇరిగేషన్‌శాఖ కాలువల ద్వారా నీరు విడుదల చేసింది. దీంతో వరి సాగు ముమ్మరంగా జరుగుతోంది.

## అజ్ఞాతంలోకి మాజీమంత్రి పేర్నినాని

**పోలీసుల ముమ్మర గాలింపు**



**అమరావతి, జూలై21(నినాదం):** హైకోర్టులోనూ ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించినా చుక్కెదురు కావడంతో పేర్ని నాని ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన కోసం గాలిస్తున్న ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. రప్పా.. రప్పా.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పేర్ని నానిపై కృష్ణా జిల్లా పామర్రు పీఎస్ లో టీ-డీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ పోలీస్‌స్టేషన్లలో ఆయనపై కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 8న పామర్రులో మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని రప్పా రప్పా అంటూ కొట్టిన డైలాగులు ఇంకా ఆయనను వెంటాడుతూనే ఉన్నాయి. ఓ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రప్పా రప్పా అని చెప్పడం కాదు.. రాత్రికి రాత్రి చేసేయాలంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. పామర్రు కేసును కొట్టివేయాలంటూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, హైకోర్టు పేర్ని నాని విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ తదుపరి విచారణను ఈ నెల 22కు వాయిదా వేసింది. అరెస్టు నుంచి ముందస్తు రక్షణ దక్కలేదని ఖంగుతిన్న పేర్ని నాని సైలెంట్‌గా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఈనెల 22న హైకోర్టు విచారణ తరువాత పేర్ని నాని వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

## వివేకా హత్య కేసులో విచారణ

**సిబిఐ అభిప్రాయం కోరిన సుప్రీం**



**న్యూఢిల్లీ, జూలై21(నినాదం):** మాజీ మంత్రి వివేకా హత్య కేసు నిందితుల బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో మూడు అంశాలపై సీబీఐ అభిప్రాయాన్ని సుప్రీం ధర్మాసనం కోరింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సీబీఐ, సునీత సవాల్ చేశారు.సీబీఐ అభిప్రాయం చెప్పాక అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై విచారిస్తామని పేర్కొంది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. తదుపరి దర్యాప్తు అవసరమని సీబీఐ భావిస్తుందా? లేదా? కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది. ఏపీ ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో వేసిన క్లోజర్ రిపోర్టుపైనా సీబీఐ అభిప్రాయాన్ని సుప్రీం ధర్మాసనం కోరింది. కేసు ట్రయల్, తదుపరి దర్యాప్తు ఏక కాలంలో కొనసాగించే అవకాశం ఉందా? అని సీబీఐ అభిప్రాయాన్ని న్యాయస్థానం అడిగింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న అవినాష్ రెడ్డి సహా పలువురి బెయిల్ రద్దు కోరుతూ సుప్రీంకోర్టులో వివేకా కుమార్తె సునీత, సీబీఐ పిటిషన్ దాఖలు చేశారు. అవినాష్ రెడ్డితో పాటు పలువురు నిందితులకు గతంలో తెలంగాణ హైకోర్టు బెయిల్ ఇచ్చింది.

## గడికోట బాలిక హత్యకేసును ఛేదించిన పోలీసులు

**ప్రేమకారణంగా సోదరులే హత్యకు పాల్పడినట్లు గుర్తింపు**

**కడప, జూలై21 (నినాదం):** జిల్లాలోని గండికోటలో మైనర్ బాలిక హత్య కేసును పోలీసులు ఛేదించారు. హత్య జరిగి వారం రోజులు అవుతోంది. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టి కేసును కొలిక్కి తెచ్చారు. బాలిక హత్య కేసులో సంచలన విషయాలు వెలుగుచూశాయి. బాలిక సోదరులే హంతకులని నిర్ధారించారు. ప్రేమ వ్యవహారం.. కుటుంబ పరవ్వుతీస్తోందనే బాలికను ఆమె అన్నలు హతమార్చినట్లు- తెలిపారు. బాలిక, బాలిక లవర్ లోకేష్ వేర్వేరు కులాలు కావడం.. ఆస్థిపాస్తుల్లోనూ తమతో సరితూగరనే భావనలో బాలిక బంధువులు ఉండడం.. ఇవే హత్యకు కారణంగా భావిస్తున్నారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా నిందితులను గుర్తించారు పోలీసులు.. ఇన్‌స్టాగ్రాం చాటింగ్ లోనూ హత్య వ్యవహారాన్ని గుర్తించారు. మరిన్ని సాంకేతిక ఆధారాలకోసం దర్యాప్తు కొనసాగుతున్నట్లు- తెలిపారు. వారం రోజుల కిందట గండికోటలో మైనర్ బాలిక వైష్ణవి శవంగా కనిపించిన విషయం తెలిసిందే. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ముందు ప్రియుడిని అనుమానించి విచారించారు. తర్వాత ప్రియుడి పాత్ర లేదని గుర్తించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేయగా అసలు నిందితులు దొరికిపోయారు.

## ఆధారాలతోనే ఎంపి మిథున్‌రెడ్డి అరెస్ట్

**జిల్లాకో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు**

**లక్ష సిసి కెమరాలు ఏర్పాటు చేసే యోచన**

**హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**



**శ్రీసత్యసాయి, జూలై21 (నినాదం):** అవనీతిపై ఆధారాలు ఉంటేనే ఎవరినైనా అరెస్టు చేస్తారని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. ఎంపి మిథున్ రెడ్డి అరెస్ట్ విషయంలో అన్ని ఆధారలతోనే ముందుకు వెళ్లామని అన్నారు. సోమవారం ఆమె శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో వైసిపి ఎంపి మిథున్‌రెడ్డి అరెస్టు, రిమాండ్ గురించి మాట్లాడారు. ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని చెప్పారు. కోర్టు రిమాండ్ విధించిందంటే మనం గౌరవించాలని అన్నారు. న్యాయస్థానానికి సరైన ఆధారాలు ఇవ్వకపోతే రిమాండ్‌కు ఇవ్వరు కదా అని అన్నారు. ప్రొసీజర్ యథావిధిగా సాగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మూడు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లు పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పీఎస్ ఏర్పాటుకు సిఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారని తెలిపారు. రాష్ట్రంలో లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. ప్రతి నియోజకవర్గం, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటున్నట్లు- వివరించారు. ప్రతి పోలీసు స్టేషన్‌కు రెండు డ్రోన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత తెలిపారు. ఒక ఎంపీని అరెస్ట్ చేయాలంటే అన్ని ఆధారాలు ఉంటే తప్ప అరెస్టు చేయమన్నారు. పక్కా ఆధారాలతోనే ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశామన్నారు. అక్రమ అరెస్ట్ అంటే.. సీఎం చంద్రబాబును అరెస్ట్ చేసిందని ఆమె వ్యాఖ్యానించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంబంధించి ఫైళ్ల దహనం కేసు, అటవీ భూముల్లో అక్రమ నిర్మాణాలపై కేసులో ఇంకా విచారణ కొనసాగు తూనే ఉందని.. ఇంకా ముగిసిపోలేదని ఆమె అన్నారు. గండికోటలో బాలిక హత్య కేసుకు సంబంధించి ఒకటి, రెండు రోజుల్లో నిందితుడి పై క్లారిటీ వస్తుందని హోం మంత్రి తెలిపారు. ఇక గుహ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అని చెప్పి సాక్షి క్యాలెండర్ విడుదల చేసారు అన్నారు. అలాగే డిఫెన్స్ పరిశ్రమ మడకశిరలో రాబోతుందని ఆమె తెలిపారు. ఒక్క ఛాన్స్ అన్న పాపానికి 20 సంవత్సరాలు రాష్ట్రం వెనక్కి వెళ్లనుందని ఆమె గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు. నాడు- నేడు కార్యక్రమం అంతా పైన పటారం.. లోన లోటారంలా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. ఆ కార్యక్రమంపై విచారణ చేస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని ఆమె అన్నారు. భార్యలు భర్తలను హత్య చేసే విషయంలో టీవీ సీరియల్స్ , సినిమాల ప్రభావం ఎక్కువగా ఉందని మాట్లాడారు. వీటిపైనా ఆలోచన చేయల్సి ఉందన్నారు.

## అధికారంలో ఉన్నా..లేకున్నా టిడిపి ప్రజలపక్షం

**ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం మాది**

**ఇంటింటికి తెలుగుదేశంలో**

**మంత్రి అచ్చన్నాయుడు**




**విశాఖపట్నం, జూలై21 (నినాదం):** తెలుగుదేశం అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల పక్షాన పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. టీడీపీ అధికారంలో ఉంటే ప్రజల కోసం పని చేస్తామని.. ప్రతిపక్షంలో ఉంటే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి పోరాడుతామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దుర్మార్గుడైన జగన్మోహన్ రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరించి కూటమి ప్రభుత్వానికి ప్రజలు విజయం అందించారని తెలిపారు. 2019లో 151 సీట్లు గెలవడంతో జగన్ ప్రభుత్వానికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకో అని వార్నింగ్ ఇచ్చారు. సోమవారం పెందుర్తి మండలం గుర్రంపాలెం గ్రామంలో పెందుర్తి ఇన్‌చార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలుగుదేశం, సుపరిపాలనలో ముందడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అచ్చెన్నాయుడు హాజరయ్యారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలన ఎలా ఉంది..?, సంక్షేమ పథకాలు సరిగ్గా అందుతున్నాయా లేదా..? అని మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం 'సుపరిపాలనలో ముందడుగు' అని ఉద్ఘాటించారు. 2019 తర్వాత తెలుగుదేశం చాలా ఇబ్బందులకు గురైందని చెప్పుకొచ్చారు. ఒక సమయంలో టీ-డీపీ ఏమవుతుందోనని ఆవేదన చెందానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వైసీపీ పార్టీ లాగా గాలికి పుట్టలేదని.. ఎన్టీ రామారావు స్థాపించిన పార్టీ ఇదని ఉద్ఘాటించారు. 2019 తర్వాత ఏపీ పేరు చెబితే.. ఇతర రాష్ట్రాల వారు భయపడే పరిస్థితి ఉండేదని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు లాంటి ఒక అనుభవం ఉన్న ముఖ్యమంత్రి ఉండటం ఏపీ ప్రజలు చేసుకున్న అదృష్టమని అభివర్ణించారు. రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉన్న సమయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 200 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని చెప్పారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని ఉద్ఘాటించారు. ఏపీలో 67 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు మూడు వాయిదాల్లో రూ. 20000లు ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## ల్యాండ్ పూలింగ్‌పై వచ్చే కేబినెట్‌లో చర్చిస్తాం

**శరవేగంగా అమరావతి టవర్ల నిర్మాణం**


**అమరావతి ప్రాంతంలో పర్యటించిన మంత్రి నారాయణ**



**అమరావతి, జూలై21(నినాదం):** రెండో విడత ల్యాండ్ పూలింగ్‌పై ఎవరూ అభ్యంతరం చెప్పలేదని.. ల్యాండ్ పూలింగ్‌పై వచ్చే కేబినెట్‌లో చర్చిస్తామని ఆంధ్రప్రదేశ్ పురపాలకశాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. సబ్ కమిటీలో మాట్లాడిన తర్వాత ల్యాండ్ పూలింగ్‌పై ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. అమరావతి క్యాపిటల్ సిటీలో లీగల్, టెక్నీకల్ సమస్యలు అన్ని పరిష్కరించామని తెలిపారు. సోమవారం, అమరావతిలో మంత్రి నారాయణ పర్యటించారు. రాజధానిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లకు టెండర్లు పిలిచామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, మంత్రుల బంగ్లాలు పరిశీలించామని మంత్రి నారాయణ చెప్పారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు 12 టవర్లు కేటాయించామని, మొత్తం 288 అపార్టుమెంట్లు అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆలిండియా సర్వీస్ అధికారులకు ఆరు టవర్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ దాదాపు పూర్తయిందని, నాన్ గెజిటెడ్ అధికారుల టవర్ల నిర్మాణం కూడా దాదాపు పూర్తయిందని వెల్లడించారు. హ్యాపీనెస్ట్‌లో ఆరు టవర్లు ఏర్పాటు- అవుతున్నాయని వివరించారు. వచ్చే మార్చ్ 31వ తేదీ లోపు ఆయా నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులని ఆదేశించారు మంత్రి నారాయణ. ఆలిండియా సర్వీసు అధికారుల టవర్లు ఈ ఏడాది డిసెంబర్‌లోగా పూర్తి అవుతాయని, ఐకానిక్ టవర్ డిజైన్‌లు కూడా దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. నార్మన్ ఫోస్టర్ బృందం అమరావతికి వస్తారని.. వారితో ఐకానిక్ టవర్ డిజైన్లపై చర్చిస్తామని తెలిపారు. 75 కంపెనీలకు భూ కేటాయింపు జరిగిందని, డిసెంబర్ చివరిలోగా అన్ని పనులని పూర్తి చేసి ప్రారంభిస్తామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రైతులు, కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టిందని మంత్రి నారాయణ విమర్శించారు. అమరావతి రాజధాని అభివృద్ధి పనులపై మంత్రి నారాయణ తాజా సమీక్ష నిర్వహించి కీలక ప్రకటనలు చేశారు. నగర నిర్మాణంలో భాగంగా ఇప్పటికే అనేక నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నట్లు- తెలిపారు. ముఖ్యంగా ఎమ్మెల్యేలు, మంత్రుల నివాసాలతో పాటు- అధికారుల నివాసాల నిర్మాణంపై స్పష్టత ఇచ్చారు. ఇందులో భాగంగా.. రాజధాని ప్రాజెక్టులో కీలకమైన ట్రంక్ రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం ముందడుగు వేసింది. మొత్తం 360 కిలోమీటర్ల రహదారులకు టెండర్లు పిలవడం జరిగిందని మంత్రి వెల్లడించారు. అలాగే ఎమ్మెల్యేలు, మంత్రుల బంగళాలను పరిశీలించినట్లు- నారాయణ తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు 12 టవర్లు, మొత్తం 288 అపార్టుమెంట్లు- నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఆలిండియా సర్వీసు అధికారుల కోసం నిర్మిస్తున్న టవర్లను ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరులోగా పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించామని మంత్రి వెల్లడించారు. అలాగే ఐకానిక్ టవర్ డిజైన్‌లు పూర్తయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో రైతులు, కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడ్డారని మంత్రి విమర్శించారు. రెండో విడత ల్యాండ్ పూలింగ్‌పై ఎలాంటి అభ్యంతరాలు రావడం లేదని పేర్కొన్నారు. ఇక సబ్‌కమిటీ చర్చల అనంతరం క్యాబినెట్‌లో ల్యాండ్ పూలింగ్ అంశాన్ని తీసుకువస్తామని తెలిపారు.

## 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు

**అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు**



**అమరావతి, జూలై21(నినాదం):** ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో జీరో ఫేర్ టికెట్ ఇవ్వాలని సంబంధిత అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఏ రాష్ట్రాలకు ఎంత భారం అనే అంశంపై చర్చించారు. ఉచిత ప్రయాణంతో లబ్ధి, 100 శాతం రాయితీ వివరాలను మహిళలకు ఇచ్చే జీరో ఫేర్ టికెట్‌లో పొందుపర్చాలన్నారు. ఈ పథకం ఆర్టీసీకి భారం కాకుండా ఆదాయ మార్గాలు అన్వేషించాలని సూచించారు. నిర్వహణ వ్యయం తగ్గింపుతో సంస్థను లాభాల బాట పట్టించాలన్నారు. లాభాల ఆర్జన విధానాలు, మార్గాలపై కార్యాచరణ రూపొందించాలి. రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులే కొనుగోలు చేయాలని సూచించారు. . ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్‌గా మారిస్తే నిర్వహణ వ్యయం తగ్గుతుంది. ఇందుకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలి. అన్ని ఆర్టీసీ డిపోల్లో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు-పై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం దిశా నిర్దేశం చేశారు. అయితే ఉచిత బస్సులను కేవలం జిల్లా ప్రయాణాలకే పరిమితం చేశారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యాన్నిప్రకటించారు. ఈ క్రమంలో విధివిధానాలను రూపొందిస్తున్నారు. ఆర్టీసిపై ఎం భారం పడుతుందనే విషయంపై చర్చిస్తున్నారు.

## స్మార్ట్ మీటర్ల బిగింపు దుష్ప్రచారం: గొట్టిపాటి



**ఒంగోలు, జూలై21(నినాదం):** వైకాపా హయాంలో నాసిరకం మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన అందరికీ శిక్ష పడుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మద్యం కుంభకోణం కేసులో చట్టం తన పని తాను చేస్తోందని చెప్పారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. రైతుల వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించబోమని గతంలో చెప్పాం. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం లేదు. ఎక్కువ విద్యుత్ బిల్లులు వస్తున్నాయని వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. వైకాపా హయాంలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 'తల్లికి వందనం' ద్వారా రూ.10వేల కోట్లు- అందజేశాం. విద్యార్థులకు కావాల్సిన వస్తువులన్నీ మంచి క్వాలిటీ-తో ఇచ్చాం. రాజకీయ నాయకుల ఫొటోలు వేయకుండా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశాం. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది.' అని గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.


## విపక్షంగా విఫలం అవుతోన్న కాంగ్రెస్ !

సంపాదకీయం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. యధావిధిగానే వాయిదాలతో సమావేశాలు స్వాగతం పలికాయి. ప్రతి సమావేశంలోనూ ఇలాగే జరుగుతోంది. పార్లమెంట్ ప్రజల కోసం ఉద్దేశించిందిన్న ఇంగితం అధికార, విపక్షాలకు ఉండడం లేదు. మొక్కుబడిగా సమావేశాలకు హాజరు కావడం, బత్తా పుచ్చుకోవడం, ప్రజల నెత్తిన పన్నులు రుద్దడం అన్న తంతు కొన్నేళ్లుగా సాగుతోంది. నిజంగానే మనం ప్రజలకు న్యాయం చేస్తున్నామా అన్న ఆలోచన ఏ నాయకుడూ చేయడంలేదు. తొలిరోజే వాయిదా తీర్మానాలు ఇవ్వడం, గొడవ చేయడం వంటి చర్యలు ఈ సమావేశాల్లోనూ కనిపించాయి. దీంతో వాయిదాతో స్పీకర్ ఓం బిర్లా సమావేశాలకు శ్రీకారం చుట్టారు. గొడవ చేస్తేనే ప్రతిపక్షం అన్న రూఢి నాటుకుపోయింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఎప్పుడూ విఫలం అవుతూనే ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించేందుకు కొన్ని పద్దతులు ,రూల్స్ ఉన్నాయి. ఏ సమస్యనైనా చర్చించి, జవాబు రాబట్టడం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. కానీ కాంగ్రెస్ అలా చేయడం లేదు. ఇండియా కూటమిగా జట్టు కట్టినా పార్లమెంట్ అంటే అధికార బిజెపికి భయం లేకుండా పోతోంది. ఎందు కంటే బలహీనమైన ప్రతిపక్షం, పేలవమైన తీరు కారణంఅని చెప్పవచ్చు. పార్లమెంట్ సమావేశాలు ఆగస్ట్ 21 వరకు అంటే దాదాపు నెలరోజుల పాటు కొనసాగనున్నాయి. ఆగస్టు12 నుంచి 18 వరకు సమావేశాలకు సెలవులు ఉంటాయి. ఈ సమావేశాల్లో మొత్తం 7 పెండింగ్ బిల్లులతో పాటు మరో 8 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఇక, దేశ భద్రతకు సంబంధించిన పలు కీలక విషయాలను పార్లమెంటులో చర్చించాలని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ వంటి వాటిపై చర్చించాలని ఇండియా కూటమి పట్టుపట్టాలని కోరుకుంటోంది. తానే యుద్ధం ఆపించానని ట్రంప్ పదేపదే చెప్పడం, దేశ ఆంతరంగిక విషయాలలో ప్రమేయం అయిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని, ఇంతకు అమెరికా పట్ల ఎటువంటి వైఖరి ఉందనేది తెలియచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయనున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలు వాడీ వేడీగా జరగ నున్నాయి. అయితే, ఆపరేషన్ సింధూర్‌పై చర్చించేందుకు సిద్ధమేనని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. నిజానికి ఈ సమస్యలను ఏదో ఒకరూపంలో చర్చించి, సమాధానాలు రాబట్టవచ్చు. ప్రశ్నోత్తరాల సమయంలో వాటిని కొనసాగించడం ద్వారాను సమస్యలకు పరిష్కారం కనుగొనవచ్చు. కానీ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అలా చేయడం లేదు. కేవలం రచ్చచేయడం ద్వారా వార్తల్లోకి ఎక్కాలని చూస్తోంది. ప్రజలు ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా ఎజెండాను రూపొందించుకోవడంలో కాంగ్రెస్ ప్రతిసారీ విఫలం అవుతోంది. పార్లెంట్ లోపలా,బయటా విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం విఫలమవుతోంది. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ వెనుకబడుతున్నారు. దీనికి కారణం స్పష్టమైన విధానాలు. నాయకత్వ లోపాలే కారణంగా చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు అనగానే ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్న ఆలోచనలు చేయాలి. పార్లమెంటులో ఎలా చర్చిస్తే ప్రభుత్వాన్ని నిలదీయవచ్చన్న వ్యూహం ఉండాలి. ఇలాంటి వ్యూహాలు లేకపోవడం వల్లనే కాంగ్రెస్ కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమవుతోంది. అలాగే యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. సమస్యలు ఎదురైనప్పుడు సత్తా చాటాలి. అందుకు పార్లమెంట్ మంచి వేదిక. ముందుతరం కాంగ్రెస్ నాయకత్వం అనుసరించిన విధానాలు ఏమిటి? ఇప్పుడు ఆ పార్టీ యువ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? అని ప్రశ్నించుకుంటే జవాబు లభించగలదు. ప్రధానంగా ఓ 20 రోజుల పాటు జరిగే పార్లమెంటులో ఏయే అంశాలు చర్చించాలి, ఎలా చర్చించాలి అనే ప్రణాళిక ఉండాలి. కానీ అలా జరగడంలేదు. రాహుల్‌కు నాయకత్వ లక్షణాలు ఎలాగూ లేవు. కనీసం ఇతర సీనియర్ నేతలతో చర్చించి, పార్లమెంట్ వ్యూహం అనుసరించాలి. అదీ చేయడం లేదు. ఈ కారణంగా మెజారిటీ ప్రజలు క్రమంగా ఆ పార్టీకి దూరమవుతూ వచ్చారు. నెహ్రూ,ఇందిరాగాంధీ అనుసరించిన విధానాలను కూడా రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం ఆశ్చర్యంగా ఉంది. సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను, పోకడలను ఆకళింపు చేసుకొని అందుకు అనుగుణంగా పార్టీకి దిశానిర్దేశం చేయడంలో రాహుల్‌గాంధీ విఫలం అవుతున్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణం గా వ్యూహ రచన చేస్తూ పార్లమెంటులో తన వాగ్ధాటిని వినిపిస్తున్నారు. సమస్య ఏదైనా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. అలాంటప్పుడు సమస్యను ఎలా, ఎప్పుడు చర్చించాలన్న వివేచన చేసుకోవాలి. అదేపనిగా వాయిదా తీర్మానాలు ఇవ్వడం, వాటిని స్పీకర్ తిరస్కరించడం షరామామూలుగా జరిగే ప్రక్రియ. అలాకాకుండా సమస్యలను గుర్తించి, వాటిపై అధ్యయనం చేసి, నోటీసులు ఇచ్చి చర్చకు పట్టుబట్టాలి. అలా చేయడంలో కాంగ్రెస్, దానిని అనుసరిస్తున్న ఇతర పార్టీలుకూడా విఫలం అవుతున్నాయి. తక్షణ చర్చ అన్నది దేశంలో కొంపలు అంటుకుంటే తప్ప జరగదు. ఈ మాత్రం కూడా తెలియని వారు మన నేతలుగా ఉండడం దేశం చేసుకున్న దౌర్భాగ్యం.

# తెలంగాణ వైతాళిక కవినేత దాశరథి

**తెలంగాణలో జన్మించిన గొప్ప వైతాళికులలో, మహాకవి దాశరథి అగ్ర శ్రేణికి చెందిన వారు. హైదరాబాద్ సంస్థాన విముక్తి మహెరీద్యమంలో దూకి, నిజాం నవాబు అలీఖాన్ ను ఎదిరించి, తెలంగాణ విముక్తికై కారాగార శిక్ష అనుభవించి, లక్ష్యాన్ని సాధించిన స్వాతంత్రోద్యమ కవి సింహం దాశరథి.దాశరథిగా సుపరిచితులు అయిన దాశరథి కృష్ణమాచారి 1925 జూలై 22 నాడు, ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా, చినగూడూరు గ్రామంలో శ్రీమతి వేంకటమ్మ, శ్రీమాన్ వేంకటాచార్యులకు జన్మించారు. దాశరథి రంగాచారి దాశరథి ఆయన తమ్ముడు. చినగూడూరులో నాల్గవ తరగతినీ, ఖమ్మం ఉస్మానియా హైస్కూల్ లో మెట్రిక్యులేషన్ నూ పూర్తి చేశారు. ఖమ్మంలో చదువు కుంటున్నప్పుడే మీర్జాగాలిబ్ శృంగారాత్మక సాహిత్యాన్ని, ఇక్బాల్ విప్లవ గీతాలను అధ్యయనం చేశారు. మరోవైపు ఉపనిషత్తుల సారాన్ని ఎదనిండా నిం పుకున్నారు దాశరథి ."నా గీతావళి ఎంత దూరము ప్రయాణంబౌనో అందాక ఈ భూగోళమ్మున అగ్గి పెట్టెదను" అంటూ విప్లవ చైతన్య మూర్తియై ప్రజ్వరిల్లినారు.**



ప్రజల బాధలకు,కారణ భూతులైన భూస్వాముల ఆటకట్టించాలనీ, రైతుల హక్కుల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులతో కలిసిపోయారు. కార్యకర్తగా, కావ్యకర్తగా ఉద్యమించారు. కోయగూడేలలో తిరిగి వాళ్లను సమైక్య పరచారు. లంబాడీలను, హరిజనులను, రైతులను, కూలీలను, వర్తకులను మేల్కొలిపి, వాళ్లను స్వాతంత్ర్యోద్యమంలో భాగస్వాములుగా చేశారు. పుంఖానుపుంఖంగా కవితలు రచించి, పీడిత ప్రజల, భావాలకు ప్రతినిధిగా తన కలాన్ని ఝుళిపించారు.తెలుగు భాషా సంస్కృతుల పునరుద్ధరణ కోసం ఆంధ్ర సారస్వత పరిషత్తు సభలలో పాల్గొని, కావ్యగానం చేసేవారు దాశరథి. ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రథమ వార్షికోత్సవ సభ 1944 లో ఓరుగల్లు కోటలో ఏర్పాటైంది. రజాకార్లు సభపై వేసిన పచ్చని పందిళ్లను తగులబెట్టారు. అప్పుడు దాశరథి నిర్భయంగా– " జ్వాలలో ఆహుతి అయిపోతాం గాని, కవి సమ్మేళనం జరిపి తీరుతాం " అంటూ గళం విప్పి "ఓ పరాధీన మానవా! ఓపరాని దాస్యము విదల్చ లేని శాంతమ్ము మాని, తలుపులను ముష్టి బంధాన కలచివైచి, చొచ్చుకొని పొమ్ము స్వాతంత్ర్య సురపురమ్ము" అంటూ ప్రబోధించారు. సభాధ్యక్షులైన సురవరం ప్రతాపరెడ్డి వెంటనే లేచి 'సింహగర్జన చేశావు నాయనా" అంటూ దాశరథిని మెచ్చుకొన్నారు. దేవులపల్లి రామానుజరావు దాశరథి మెడలో పుష్పహారం వేసి కౌగలించు కొన్నారు. తరువాత 'మంచిర్యాల'లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభా కవి సమ్మేళనానికి, దాశరథి అధ్యక్షత వహించి ప్రజలను ప్రబోధించారు.


1945-46 ప్రాంతంలో దాశరథికి కమ్యూనిస్ట్ లతో అభిప్రాయ భేదాలేర్పడ్డాయి. అప్పుడు దాశరథి హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడానికి, మహెరీద్యమాన్ని సాగిస్తున్న ' స్టేట్ కాంగ్రెసు' లో చేరినారు. స్వామీ రామానందతీర్థ నాయకత్వంలో, జమాలాపురం కేశవరావు, కొండా వెంకటరంగారెడ్డి, మాడపాటి హనుమంతరావు మొదలగు వారితో కలసి, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. "ఇదేమాట ఇదేమాట పదేపదే అనేస్తాను" అంటూ, "నిజాం రాజు జన్మజన్మల బూజు" అంటూ, ఉద్యమ కవితావేశ మూర్తియై, దాశరథి సత్యాగ్రహానికి తలపడ్డారు. అప్పటి దాకా పొంచి ఉన్న పోలీసులు 'గార్ల "గ్రామంలో, దాశరథిని అరెస్టు చేసి, నిజాం ప్రభుత్వం దాశరథికి 16 నెలల కఠిన కారాగార శిక్షను విధించింది. కొన్ని నెలలు వరంగల్ జైల్లో ఉంచి, తరువాత దాశరథిని నిజామాబాద్ సెంట్రల్ జైలుకు పంపింది. నిజామాబాద్ జైల్లో దాశరథి ముఖం కడుక్కునే బొగ్గుతో జైలు గోడ మీద "ఓ నిజాము పిశాచమా! కానరాడు నిన్ను బోలిన రాజుకు మాకెన్నడేని తీగెలను తెంపి, అగ్నిలో దింపినావు నాతెలంగాణ కోటి రత్నాల వీణ " అని రాస్తే జైలు అధికారులు తుడిచి వేయించారు. అపుడు అదే జైల్లో ఉన్న వట్టికోట ఆళ్వారు స్వామి, మళ్లీ మళ్లీ గోడ మీద రాసేవారు. జైల్లో దాశరథి స్వామి రామానంద తీర్థను దర్శించు కొన్నారు. స్వామీజీ దాశరథి సాహసాన్ని ప్రశంసించినారు. "నా తెలంగాణ తల్లి కంజాతవల్లి" "నా తెలంగాణ కోటి అందాల జాణ" "నా తెలంగాణ సీమ సౌందర్య సీమ"– "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" అంటూ తెలంగాణ తల్లిని వేనోళ్లా ప్రశంసించిన తెలంగాణ ముద్దు బిడ్డ దాశరథి. "తెలంగాణలోని కోటి ధీరుల గళధ్వనినె గాక ఇలా గోళ మందుండెడి ఎల్లరి శబ్దాన్ని నేను నా పేరు ప్రజాకోటి నా ఊరు ప్రజావాటి" అని చాట గలగిన ప్రపంచ ప్రజాకవి దాశరథి."అగ్నిధార" మొదలు ' నేత్రపర్వం ' దాకా ముప్పైకి పైగా, గ్రంథాలు రచించారు దాశరథి. 200 కు పైగా చలన చిత్రగీతాలు రాశారు. దాశరథిని గూర్చి అనేక విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలు జరిగాయి. ఆయన రచనలు అనేక భాషలలోనికి అనువాదిత మైనాయి. తెలుగులో గజల్ రుబాయీ ప్రక్రియలను, ప్రప్రథమంగా ప్రవేశ.పెట్టిన ప్రయోక్త దాశరథి మహాకవే.'జాతీయోద్యమ రథసారథిగా' భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేతుల మీదుగా తామ్రపత్ర సన్మానాన్నీ, అప్పటి ఉప రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ చేతుల మీదుగా సన్మానాన్ని అందు కొన్నారు దాశరథి. 'కళాప్రపూర్ణ', 'డి.లిట్' వంటి గౌరవ పట్టాలతో వివిధ విశ్వ విద్యాలయాలు దాశరథిని సన్మానించాయి. అమెరికా తెలుగు వాళ్లు ' ఆంధ్ర కవితా సారథి' గా సన్మానించారు.ఒంగోలు ' గండపెండేరం ' తొడిగి సన్మానించింది.

**–రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# "ఆరోగ్యానికి అగ్రస్థానం -మెదడు సంరక్షణే అసలైన జీవన పథం"

### జూలై 22...ప్రపంచ మెదడు దినోత్సవం

జూలై 22న ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా "ప్రపంచ మెదడు దినోత్సవం" జరుపుకోవడం ఆరోగ్య పరిరక్షణ చరిత్రలో ఒక కీలకమైన ఘట్టంగా నిలు స్తోంది. మానవ శరీరంలోని అత్యంత సంక్లిష్టమైన, అత్యంత విలక్షణమైన అవయవం అయిన మెదడుపై ప్రజల్లో గౌరవ భావన, అవగాహన కలిగించాలనే దృష్టితో 2014లో వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ న్యూరాలజీ ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. నిజానికి 2013లోనే న్యూరాలజీకి సంబంధించిన అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న ఆలోచన తలెత్తింది. ఆ సంస్థ స్థాపితమైన తేదీ అయిన జూలై 22, 1957ను గుర్తు చేసుకోవడానికి 2014 నుంచి ప్రతి సంవత్సరం ఇదే రోజున "వరల్డ్ బ్రెయిన్ డే" నిర్వహిస్తున్నారు.నాడీ వ్యవస్థకు హృదయం ఎంతైనా అవసరమైతే, దాన్ని నడిపించే నియంత్రణ కేంద్రంగా మెదడు తలమానికంగా నిలుస్తుంది. భావోద్వేగాలు, జ్ఞాపక శక్తి, ఆలోచనా విధానం, బుద్ధి, తర్క శక్తి, శరీర కదలికలు, నిద్ర, శ్వాస, భయాలు, ఆనందం, హాస్యం, రోదనం - అన్నీ మెదడే నిర్ణయిస్తుంది. ఇది దెబ్బతింటే వ్యక్తిత్వమే మారుతుంది. కానీ ఈ కేంద్రాన్ని మనం పట్టించుకునే తీరు, దానిపై కసరత్తులు చేసే స్థాయి, ఆరోగ్య పరిరక్షణకై చూపే శ్రద్ధ - ఇవన్నీ నిర్లక్ష్యంగా మారి పోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ మెదడు దినోత్సవం ఎంతో అవసరమైన సంఘటనగా నిలుస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా సుమారు 100 కోట్ల మందికి పైగా ప్రజలు మెదడు సంబంధిత వ్యాధులతో బాధ పడుతున్నారు. వీటిలో మైగ్రేన్, స్ట్రోక్, మూర్ఛ



(ఎపిలెప్సీ), అల్జీమర్స్, పార్కిన్సన్స్, మల్టిపుల్ స్క్లెరోసిస్, ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజరీ వంటి వ్యాధులు ముఖ్యమైనవిగా ఉన్నాయి. ఒక్క మైగ్రేన్ వ్యాధి తోనే దాదాపు 100 కోట్ల మంది బాధ పడుతున్నారు. అల్జీమర్స్ వ్యాధి ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 5.5 కోట్ల వృద్ధుల జీవన నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ప్రతీ వార్షికంగా దాదాపు 1.2 కోట్ల మంది స్ట్రోక్‌కు గురవుతున్నారు. పార్కిన్సన్స్ వ్యాధితో ఏడాదికి లక్షల కొద్దీ కేసులు నమోదవుతున్నాయి. ఈ సమస్యలు శారీరక, మానసిక శక్తులను క్రమంగా చూర్ణం చేస్తూ జీవన నాణ్యతను తగ్గిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మెదడు ఆరోగ్యం పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరం మరింత పెరిగింది.2025 సంవత్సరానికి వరల్డ్ బ్రెయిన్ డే థీమ్'గా ప్రకటించ బడింది. వాతావరణ మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు, వాయు కాలుష్యం, భూకంపాలు, హీట్ స్ట్రోక్, గాలి నాణ్యతలో లోపం ఇవన్నీ నేరుగా లేదా పరోక్షంగా మెదడు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయి. సైబీరియా నుంచి ఆఫ్రికా వరకు, అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు అనేక దేశాల్లో తలెత్తుతున్న తీవ్రమైన వాతావరణ స్థితులు మానవ మానసిక స్థిరత్వాన్ని దెబ్బ తీస్తున్నాయి. మన మెదడు శరీరంలోకి ప్రవేశించే ఆక్సిజన్ మోతాదును నిరంతరం ఆశ్రయిస్తుంది. కానీ వాయు కాలుష్యం కారణంగా మెదడుకు నాణ్యమైన ఆక్సిజన్ అందకపోతే నెమ్మదిగా నాడీ వ్యవస్థ మందగించడంతో పాటు మానసిక స్థితిగతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది.ఈ పరిస్థితిలో 'గోల్డెన్ అవర్'గా పరిగణించే తొలి 3-4 గంటల్లో చికిత్స ప్రారంభిస్తే ప్రాణాలు కాపాడే అవకాశముంది. కానీ అవగాహన లేకపోవడం వల్ల, లక్షణాలను గుర్తించలేక పోవడం వల్ల, సమయ పాలన జరగక పోవడం వల్ల లక్షల మంది ప్రాణాలు పోతున్నాయి. ఇది ఆరోగ్య వ్యవస్థకు కూడా ఆర్థికంగా భారంగా మారుతోంది.ఒక దేశ అభివృద్ధిలో ప్రజల మానసిక స్థిరత్వం, ఆలోచనా సామర్థ్యం, సృజనాత్మకత, బుద్ధి చాతుర్యం కీలకపాత్ర పోషిస్తాయి. ఇవన్నీ మెదడుతో ముడిపడ్డ అంశాలు. కాబట్టి మెదడును ఆరోగ్యంగా ఉంచడమే వ్యక్తిగత, కుటుంబ, సమాజ, దేశ స్థాయిలో మంచి అభివృద్ధికి బాటవేసినట్లే. ఈ దినోత్సవం మానవాళికి ఒక హెచ్చరిక

### మెదడు వ్యాధులతో హరిస్తున్న ప్రాణాలు

అత్యంత ఆధునిక జీవనశైలి, మానసిక ఒత్తిడితో నిండి ఉన్న జీవిత నిర్వహణ, శారీరక కదలికల లేమి, నిద్రలేమి, తారసపడే వార్తల ప్రభావం, గాడిలో లేని ఆహార అలవాట్లు... ఇవన్నీ మెదడు సామర్థ్యాన్ని తగ్గిస్తున్నాయి. గుండె జబ్బుల కంటే ముందు గుర్తించలేని మెదడు వ్యాధులే ఎక్కువ సంఖ్యలో ప్రాణాలు హరిస్తున్నాయి. అల్జీమర్స్ వంటి జ్ఞాపక నష్ట రుగ్మతలు ఒక్కసారిగా మొదలైన వాటికి పునాదిగా ఉంటున్న అనేక కారణాలపై ముందుగానే దృష్టి పెట్టడం ద్వారా వ్యాధిని అరికట్టవచ్చు.పౌష్టికాహారం, నిద్ర, వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ, మానసిక ఉద్దీపన, సామాజిక సంబంధాలు -ఇవన్నీ మెదడు ఆరోగ్యానికి అత్యవసరమైన నియమాలు. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్-%దీ%12, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న ఆహారం, రోజూ కనీసం 30 నిమిషాలు నడక లేదా యోగా, ప్రాణాయామం చేయడం, రోజుకు 7-8 గంటల నాణ్యమైన నిద్ర, పుస్తకాలు చదవడం, పజిల్స్, శబ్దాలు గుర్తించడం వంటి మెదడును ఉపయోగించే ఆటలు, కుటుంబ సభ్యులు, స్నేహితులతో గడిపే సమయం -ఇవన్నీ మెదడు చురుకు తనాన్ని పెంచుతాయి. దీర్ఘకాలిక ఒత్తిడికి కారణమయ్యే పరిస్థితులను తొలగించడం అత్యవసరం. మానసిక ఒత్తిడి కారణంగా మెదడులో కార్టిసోల్ అనే హార్మోన్ స్థాయి పెరిగి, న్యూరోన్ల పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.అత్యవసర సమయంలో మెదడుకు సరైన రక్త ప్రసరణ జరగకపోతే స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంటుంది.

**–రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...**
**9440595494**

## ఢిల్లీ హై కోర్టు తీర్పు
# మీడియాకు మేల్కొలుపు అవుతుందా?

విదేశీయులకు ఆశ్రయం కల్పించారని, ఉద్దేశ్యపూర్వకంగా కరోనా వ్యాప్తి చేశారనే ఆరోపణలతో 70 మంది తబ్లీగీ జమాత్ సభ్యులపై ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ లు, దాఖలు చేసిన చార్జిషీట్ లను రద్దు చేస్తూ ఇటీవల ఢిల్లీ హై కోర్టు తీర్పు ఇచ్చింది. పోలీసులు చేసిన నేరారోపణలపై ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. అందరినీ నిర్దోషులుగా ప్రకటించడమే కాకుండా.. 'వారు లాక్ డౌన్ కారణంగా మర్కజ్ లో చిక్కుకున్న నిస్సహాయులు' అని వ్యాఖ్యానించింది. అయితే 2020లో కొవిడ్-19 మహమ్మారి తీవ్ర రూపం దాల్చిన సమయంలో, ఢిల్లీలోని నిజాముద్దీన్ మర్కజ్‌లో జరిగిన సమావేశాన్ని కారణంగా చూపుతూ.. ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకుని తబ్లీగీ జమాత్ పై పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేసిన మీడియా.. ఢిల్లీ హై కోర్టు తీర్పు వార్తను మాత్రం తొక్కిపెట్టింది. జడ్జిమెంట్ వార్తను కొన్ని సెకన్లకు మాత్రమే పరిమితం చేసింది. 2020లో 'కరోనా జిహాద్' అనే హ్యాష్ ట్యాగ్ తో ముస్లింలపై విషం చిమ్మిన చానెల్స్.. ఇప్పుడు కోర్టు తీర్పును మాత్రం బ్రేకింగ్ న్యూస్‌గా ప్రసారం చేయడానికి భయపడుతున్నాయి.

**లాక్ డౌన్ కు ముందే సమావేశం**

కొవిడ్ ను ఒక మహమ్మారిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ 2020 మార్చి 11న ప్రకటించింది. దీంతో 200 మందికి మించి సమావేశాలపై భారత ప్రభుత్వం మార్చి 13న నిషేధం విధించింది. ఆ తర్వాత మత సమావేశాలను 50 మందికి పరిమితం చేస్తూ మార్చి 16న ఆదేశాలు జారీ చేసింది. మార్చి 24న దేశవ్యాప్త లాక్‌డౌన్ విధించింది. అయితే అంతకుముందే ఢిల్లీలోని నిజాముద్దీన్ మర్కజ్ లో అంతర్జాతీయ మత సమావేశానికి సంబంధించి షెడ్యూల్ ఖరారైంది. మార్చి 13, 14, 15 తేదీల్లో ఈ సమావేశాన్ని నిర్వహించారు. అంటే కొవిడ్-19 మహమ్మారి గురించి పూర్తి అవగాహన లేని సమయంలో, లాక్‌డౌన్ ప్రకటనకు ముందే ఈ సమావేశం పూర్తయింది. ఒక్కసారిగా లాక్ డౌన్ ప్రకటించడంతో మర్కజ్ లో ఉన్న వందలాది మంది విదేశీయులు భారత్ లోనే చిక్కుకుపోయారు.

**ఉద్దేశ్యపూర్వక దుష్ప్రచారం**

ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని అనేక మీడియా సంస్థలు మర్కజ్ సమావేశంపై దుష్ప్ర చారం చేశాయి. కొవిడ్ వ్యాప్తికి ప్రధాన కారణంగా చిత్రీకరించాయి. 'కరోనా జిహాద్',



'మానవ బాంబులు', 'సూపర్ స్ప్రెడర్స్' వంటి శీర్షికలతో ముస్లింల పట్ల ద్వేషాన్ని పెంచాయి. ఉత్తరప్రదేశ్ లోని సహరన్‌పూర్‌లో తబ్లీగీ జమాత్ సభ్యులు ఆస్పత్రిలో అసభ్యంగా ప్రవర్తించారని, నాన్-వెజ్ ఆహారం డిమాండ్ చేశారని తప్పుడు వార్తలు ప్రసారం చేశాయి. ఈ దుష్ప్రచారం ముస్లిం లపై వివక్షకు, సామాజిక బహిష్కరణకు దారితీసింది. దేశవ్యాప్తంగా అనేక చోట్ల ముస్లిం సమాజంపై దాడులకు కారణమైంది. సామాజిక సామరస్యాన్ని సైతం దెబ్బతీసింది.

**నిరాధార ఆరోపణలన్న ఢిల్లీ హై కోర్టు..**

తబ్లీగీ జమాత్ కు చెందిన 70 మంది భారత పౌరులపై పోలీసులు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని ఢిల్లీ హై కోర్టు స్పష్టమైన తీర్పు చెప్పింది. వారికి కొవిడ్ పాజిటివ్ ఉన్నదని, లేదా 2020 మార్చి 24 తర్వాత వారు మర్కజ్ నుంచి బయటకు వెళ్లారని, కొవిడ్ వ్యాప్తి చేశారని ఏ ఒక్క ఆధారం లేదని జడ్జిమెంట్ లో పేర్కొంది. లాక్ డౌన్ విధించినప్పుడు వారు ఎక్కడికి వెళ్లగలుగుతారని ప్రశ్నించింది. వారంతా లాక్‌డౌన్ కారణంగా మర్కజ్‌లో చిక్కుకుపోయిన నిస్సహాయ వ్యక్తులని వ్యాఖ్యానించింది. మర్కజ్‌లో నివసించడం, విదేశీయులకు ఆశ్రయం కల్పించడం నిషేధ ఆదేశాల ఉల్లంఘన కాదని స్పష్టం చేసింది. ఎఫ్ఐఆర్ లు, చార్జిషీట్లను కొనసాగించడం న్యాయ ప్రక్రియ దుర్వినియోగానికి సమానమని అభిప్రాయపడుతూ వాటిని రద్దు చేసింది. కాగా, అంతకు ముందే బాంబే హై కోర్టుతోపాటు ఇతర కోర్టులు కూడా ఇలాంటి తీర్పులనే వెలువరించాయి. అంతేకాకుండా తబ్లీగీ జమాత్ సమావేశం గురించి మీడియా రిపోర్టింగ్‌ను విమర్శిస్తూ, 'దేశంలో ప్రతీదీ మతపరమైన కోణంలో చూపబడుతోంది. ఇది దేశానికి చెడ్డ పేరు తెస్తుంది' అని 2021లో సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ వ్యాఖ్యానించారు.

**చేసిన తప్పునకు క్షమాపణలు అవసరమే..**

తబ్లీగీ జమాత్ ఘటనపై చేసిన రిపోర్టింగ్.. భారత మీడియా యొక్క బాధ్యతారాహిత్యాన్ని, సంక్షోభ సమయంలో ఒక నిర్దిష్ట సమాజాన్ని లక్ష్యంగా చేసుకునే విధానాన్ని బహిర్గతం చేసింది. కానీ అప్పట్లో ద్వేషాన్ని రెచ్చగొట్టిన మీడియా.. ఢిల్లీ హై కోర్టు తీర్పు తర్వాత మౌనంగా ఉండడం సరికాదు. టీఆర్పీ కోసం, ఒక పార్టీ రాజకీయ లబ్ధి కోసం ముస్లింలపై దుష్ప్రచారం చేసిన మీడియా.. ఢిల్లీ హై కోర్టు తీర్పు తర్వాతైనా క్షమాపణలు చెప్పాల్సిన అవసరమున్నది. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పేర్కొనబడే మీడియాకు విశ్వసనీయత ఎంతో అవసరం. అయితే, తబ్లీగీ జమాత్ ఘటనలో.. మీడియా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసి, సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసింది. ఇప్పుడైనా మీడియా తన తప్పిదాలను సరిదిద్దుకోవాలి. చేసిన తప్పునకు క్షమాపణలు కోరాలి. ఇది మీడియాపై విశ్వసనీయతను మరింత పెంచుతుంది.

**–ఫిరోజ్ ఖాన్,**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,**
**640466464**



# "భారత జాతీయ పతాక నేపథ్యం"

**20వ శతాబ్దం ప్రారంభంలో స్వాతంత్ర్యోద్యమం బాగా ఊపందుకున్నప్పుడు జాతీయోద్యమ స్ఫూర్తిని, లక్ష్యాలను ప్రతిబింబించే జాతీయ పతాకం అవసరమైంది. 1904లో వివేకానందుడి శిష్యురాలైన ఐరిష్ వనిత సోదరి నివేదిత భారతదేశపు మొట్టమొదటి పతాకాన్ని రూపొందించింది. ఇది పసుపు, ఎరుపు రంగుల్లో ఉన్న జెండా. జెండా మధ్య భాగంలో వజ్రాయుధం, తెల్ల తామర గుర్తులున్నాయి. "(భారత) మాతకు వందనం" అనే అర్థం వచ్చే బెంగాలీ మాటలు (వందేమాతరం)" ఆ జెండా మీదున్నాయి. ఎరుపు స్వాతంత్ర్య పోరాటానికి, పసుపు విజయానికి, తెల్లతామర స్వచ్ఛతకు చిహ్నాలు.1907 లో మేడం భికాజీ కామా ఎగరేసిన జండా మొట్ట మొదటి త్రివర్ణ పతాకం1905లో జరిగిన బెంగాల్ విభజనను వ్యతిరేకిస్తూ జరిగిన ఒక నిరసన ప్రదర్శనలో 1906 ఆగష్టు7 న కలకత్తాలోని పార్శీబగాన్ స్క్వేర్లో శచీంద్ర ప్రసాద్ బోస్ చే ఆవిష్కరించ బడింది. ఈ పతాకాన్ని "కలకత్తా పతాకం" అంటారు. ఈ పతాకంలో సమాన వెడల్పుతో అడ్డంగా మూడు పట్టీలున్నాయి: పైన నారింజ రంగు, మధ్యలో పసుపుపచ్చ, క్రింద ఆకుపచ్చ. పైపట్టీ మీద సగం విచ్చుకున్న ఎనిమిది తామర పూలు, క్రింది పట్టీ మీద నెలవంక, మధ్యలో దేవనాగరి లిపిలో "వందేమాతరం" అనే అక్షరాలు ఉన్నాయి.**


1917 లో హెూంరూల్ ఉద్యమంలో వాడిన జండా, 1907 ఆగష్టు 22 న మేడం భికాజీ కామా జర్మనీ లోని స్టుట్‌గార్ట్ లో మరో జండాను ఎగరేసింది. ఈ జండాలో పైన ఆకుపచ్చ, మధ్యన కాషాయం, అడుగున ఎరుపు రంగులు ఉన్నాయి. ఇందులో ఆకుపచ్చ ఇస్లాముకు, కాషాయం హిందూ, బౌద్ధాలకు సూచికలు. ఆకుపచ్చ పట్టీలో బ్రిటిషు భారతంలోని 8 ప్రావిన్సులకు గుర్తుగా 8 పద్మాలు ఉన్నాయి. మధ్యనున్న కాషాయ పట్టీలో దేవనాగరి లిపిలో వందేమాతరం రాసి ఉంది. అడుగున ఉన్న పట్టీలో స్థంభానికి దగ్గరగా నెలవంక, రెండో చివర సూర్యుడు ఉన్నాయి. ఈ జండాను భికాజీ కామా, వీర సావర్కార్, శ్యాంజీ కృష్ణ వర్మలు కలిసి తయారు చేసారు. మొదటి ప్రపంచ యుద్ధం మొదలయ్యాక, బెర్లిన్ కమిటీలోని భారతీయ విప్లవకారులు దీన్ని స్వీకరించాక, ఈ జండా బెర్లిన్ కమిటీ జండాగా పేరు పొందింది. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మెసొపొటేమియాలో ఈ జండాను విస్తృతంగా ఉపయోగించారు. గదర్ పార్టీ జండాను కూడా అమెరికాలో భారతీయ చిహ్నంగా కొన్నాళ్ళు ఉపయోగించారు.



1917లో తిలక్, అనీబిసెంట్లు హెూంరూల్ ఉద్యమంలో ఐదు ఎరుపు, నాలుగు ఆకుపచ్చని అడ్డపట్టీలు గల ఇంకొక జెండాను వాడారు. జెండా పైభాగంలో ఎడమవైపు తాము కోరిన డొమినియన్ హెూదాకు సూచికగా యూనియన్ జాక్ గుర్తు, కుడివైపు తార-నెలవంక గుర్తులను వాడారు. దానికి దిగువన హిందువులకు పవిత్రమైన సప్తర్షి మండలానికి గుర్తుగా ఏడు నక్షత్రాలున్నాయి. యూనియన్ జాక్ ఉండడం వల్లనేమో ఇది జనామోదం పొందలేకపోయింది. 1916లో మచిలీపట్నానికి చెందిన పింగళి వెంకయ్య ఒక జాతీయ పతాకాన్ని రూపొందించే ప్రయత్నం చేశాడు. ఆయన ప్రయత్నాన్ని గుర్తించిన ఉమర్ సుభాని, ఎస్.బి.బొమ్మన్‌జీ ఇండియన్ నేషనల్ ఫ్లాగ్ మిషన్ ను ఏర్పాటుచేశారు. వెంకయ్య తాను రూపొందించిన పతాకాన్ని గాంధీజీకి చూపించగా, ఆయన దాంట్లో భారతదేశానికీ, దేశం తానెదుర్కొంటున్న సమస్యలనుంచి విముక్తి పొందడానికీ చిహ్నంగా నిలిచిన చరఖా (రాట్నము)ను చేర్చుమని సలహా ఇచ్చాడు. నిరాడంబరమైన రాట్నము గాంధీజీ నేతృత్వంలో భారతదేశ ఆర్థిక పునరుత్థానానికి ప్రతీకగా నిలిచింది. పింగళి వెంకయ్య గాంధీ సూచన ప్రకారం ఎరుపు-ఆకుపచ్చ రంగు పట్టీలమీద రాట్నము గుర్తును రూపొందించి చూపాడు. ఐతే అది అన్నిమతాలకూ ప్రాతినిధ్యం వహించేలా లేదని గాంధీ దాన్ని తిరస్కరించాడు. గాంధీ ఆలోచనలకు అనుగుణంగా ఇంకొక త్రివర్ణపతాకం పైనుంచి క్రిందకు వరుసగా తెలుపు, ఆకుపచ్చ, ఎరుపుపట్టీలతో, మూడు పట్టీలమీదుగా ఒకే పెద్ద రాట్నము గుర్తుతో రూపొందించ బడింది. ఆ మూడు పట్టీలు మైనారిటీ మతాలు, ముస్లిం, హిందూ మతాలకు సూచికలు. ఇది అప్పటి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యపోరాటం సాగిస్తోన్న ఐర్లాండు పతాకాన్ని పోలి ఉంది. ఈ పతాకాన్ని అహమ్మదాబాదు కాంగ్రెసు సమావేశంలో ఆవిష్కరించారు. ఇది కాంగ్రెసు అధికార పతాకం కాకపోయినా జాతీయోద్యమంలో ఎక్కువగా వాడారు. ఐతే ఆ జెండాలో మతాలకు చిహ్నాలుండడం చాలామందికి నచ్చలేదు.1924లో కలకత్తాలో సమావేశమైన ఆలిండియా కాంగ్రెస్ హిందువులకు చిహ్నాలుగా కాషాయ రంగును, గదను చేర్చాలని కోరింది. అదే సంవత్సరం హిందూ యోగుల, ముస్లిం ఫకీర్లు-దర్వేషీల వైరాగ్యానికి చిహ్నమైన జేగురు రంగును చేర్చాలనే ప్రతిపాదన కూడా వచ్చింది. సికు?లు తమ మత చిహ్నంగా పసుపురంగును కూడా చేర్చాలని, లేనట్లైతే మతపరమైన సూచికలను పూర్తిగా తొలగించాలని కోరారు. భారత దేశంలో అతిపెద్ద రాజకీయ వేదికగా ఉన్న భారత జాతీయ కాంగ్రెసు 1921లో తెలుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగులతో అనధికారికంగా ఒక పతాకాన్ని రూపొందించుకొంది. ఎరుపు హిందూ మతానికి, ఆకుపచ్చ ఇస్లాం మతానికి, తెలుపు ఇతర మతాలకు సూచికలు. కాంగ్రెసు 1931లో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో, మధ్యలో రాట్నము బొమ్మగల పతాకాన్ని తన అధికారిక పతాకంగా స్వీకరించింది. ఈ పతాకంలో ఎటువంటి మతపరమైన ప్రతీకలూ లేవు. 1931లో సూచించబడిన జెండా ఈ పరిణామాల మధ్య కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1931 ఏప్రిల్ 2న ఈ వివాదాలను పరిష్కరించడానికి ఏడుగురు సభ్యులతో ఫ్లాగ్ కమిటీని నియమించింది. "జెండాలోని మూడు రంగులూ మతాలనుద్దేశించినవే కాబట్టి అభ్యంతరకరమైనవేనని" కమిటీ తీర్మానించింది. ఫలితంగా పూర్తిగా ఎర్రమట్టిరంగులో, పైభాగాన రాట్నము గుర్తుతో ఒక కొత్త జెండా తయారైంది. దీన్ని ఫ్లాగ్ కమిటీ ఆమోదించినా ఇది కూడా మతపరమైన భావజాలాన్నే సూచిస్తోందనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆమోదించలేదు. 1931లో, పింగళి వెంకయ్య రూపకల్పన చేసి, 1923లో మొదట ఎగిరిన స్వరాజ్ పతాకం అని పేరున్న భారత జాతీయ కాంగ్రెస్ పతాకం భారత జాతీయ పతాకానికి ఆధారం. రెండవ ప్రపంచ యుద్ధంలో ఆజాద్ హింద్ ఫౌజ్ వాడిన జెండా, అదే సమయంలో ఇండియన్ నేషనల్ ఆర్మీ ఈ పతాకాన్ని స్వల్ప మార్పులతో - చరఖా స్థానంలో "ఆజాద్ హింద్" అన్న అక్షరాలు, ముందుకు దూకుతున్న పులి బొమ్మతో - వాడుకొంది. ఈ మార్పులు గాంధీ అహింసాయుత పద్ధతులకు, సుభాష్ చంద్ర బోస్ వీరోచిత పద్ధతులకు గల తేడాను ప్రతిబింబిస్తాయి. ఈ త్రివర్ణపతాకం భారత దేశపు గడ్డమీద మొదటి సారిగా బోస్ చేత మణిపూరులో ఆవిష్కరించ బడింది. స్వతంత్ర భారతదేశ జాతీయ పతాకాన్ని నిర్ణయించడానికి రాజ్యాంగసభ, 1947 జూన్ 23న బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, కె.ఎం.పణిక్కర్, సరోజినీ నాయుడు, రాజాజీ, కె.ఎం.మున్షీ, బి.ఆర్.అంబేద్కర్ లతో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ 1947 జూలై 14న కాంగ్రెస్ పతాకాన్నే అన్ని పార్టీలకు, మతాలకు ఆమోదయోగ్యమయ్యే మార్పులతో జాతీయపతాకంగా స్వీకరించాలని నిర్ణయించింది. దాంట్లో మతపరమైన సూచికలేవీ ఉండరాదని తీర్మానించింది. 1947 ఆగస్టులో భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి కొన్నిరోజుల ముందు ఏర్పాటైన రాజ్యాంగసభ, కాంగ్రెస్ పార్టీ పతాకాన్నే అన్ని పార్టీలకు, అన్ని మతాలవారికి ఆమోదయోగ్యమైన మార్పులు చేసి జాతీయపతాకంగా స్వీకరించడానికి నిర్ణయించింది. అన్నిటికంటే ముఖ్యమైన మార్పు రాట్నము స్థానంలో అశోకచక్రాన్ని చేర్చడం. చరఖా స్థానంలో సారనాథ్ స్థూపంలోని ధర్మచక్రాన్ని చేర్చారు. 1947 జూలై 22న భారత రాజ్యాంగ పరిషత్ సమావేశంలో ప్రస్తుతం ఉన్న రూపంలో ఆమోదం పొందింది.ఈ కొత్త పతాకాన్ని స్వతంత్ర భారత జాతీయ పతాకంగా ఉద్వేగ భరిత వాతావరణంలో 1947 ఆగష్టు 15 నాడు ఆవిష్కరించారు.

**–రామకిష్టయ్య సంగనభట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

## ముఖం మీద ఈ 5 సంకేతాలు కనిపిస్తే నెగ్లెట్ చేయొద్దు



హై కొలెస్ట్రాల్ కొంప ముంచుతోంది.. లేదా అధిక కొలెస్ట్రాల్ ఆరోగ్యానికి అతిపెద్ద శత్రువని.. దీని గురించి అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే.. క్రమంగా ప్రాణాలకే పెనుముప్పుగా వాటిల్లుతుందని.. దీని విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. అందుకే.. అధిక కొలెస్ట్రాల్‌ను తరచుగా 'సైలెంట్ కిల్లర్' అని పిలుస్తారు.. దాని లక్షణాలు చాలా స్పష్టంగా కనిపించవు.. అది శరీరాన్ని ప్రభావితం చేసే సమయానికి చాలా ఆలస్యం అవుతుంది. కానీ మీ ముఖంపై కూడా అధిక కొలెస్ట్రాల్ కొన్ని సంకేతాలు కనిపిస్తాయని మీకు తెలుసా? అవును.. హై కొలెస్ట్రాల్ లక్షణాలు మొహం పై కూడా కనిపిస్తాయి.. దీనిపై మీరు శ్రద్ధ వహిస్తే, శరీరం ఈ తీవ్రమైన పరిస్థితిని సకాలంలో గుర్తించడం సాధ్యమవుతుంది.. ఆ తర్వాత చికిత్స కూడా సులభం అవుతుంది.

**ముఖం మీద కనిపించే అధిక కొలెస్ట్రాల్ సంకేతాలు...**

**కళ్ళ చుట్టూ పసుపు లేదా తెలుపు నిక్షేపాలు (క్సాంథెలాస్మా)..**
మీ కళ్ళ మూలల్లో చిన్న పసుపు లేదా తెలుపు గడ్డలు లేదా మచ్చలు కనిపిస్తే, అవి కొలెస్ట్రాల్ నిక్షేపాలు కావచ్చు. వీటిని క్సాంథెలాస్మా అని పిలుస్తారు.. శరీరంలో (చెడు కొలెస్ట్రాల్) ఎక్కువగా ఉందని సంకేతం కావచ్చు.

**కంటి కనుపాప చుట్టూ తెల్లటి వలయం (ఆర్కస్ సెనిలిస్)..**
కొంతమందికి కంటి కనుపాప (ఐరిస్) చుట్టూ బూడిదరంగు లేదా తెలుపు వలయం ఏర్పడుతుంది. ఇది తరచుగా వయస్సుతో పాటు కనిపిస్తుంది.. కానీ 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో ఇది కనిపిస్తే, అది అధిక కొలెస్ట్రాల్ సంకేతం కావచ్చు.

**ముఖ చర్మం పాలిపోవడం లేదా అలసట..**
ముఖం తరచుగా పాలిపోయినట్లు, అలసిపోయినట్లు లేదా వాపుగా కనిపిస్తే, ఇది రక్తంలో కొలెస్ట్రాల్ అసమతుల్యత వల్ల కావచ్చు.. దీని కారణంగా ఆక్సిజన్ సరఫరా సరిగ్గా ఉండదు.

**పెదవుల రంగులో మార్పు..**
అధిక కొలెస్ట్రాల్ రక్త ధమనులు ఇరుకుగా మారడానికి కారణమవుతుంది. ఇది పెదవులు.. ముఖానికి రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల పెదవులు లేత నీలం లేదా తెల్లగా కనిపిస్తాయి.

కళ్ళలో తరచుగా మంట లేదా భారంగా అనిపించడం కొలెస్ట్రాల్ కారణంగా కళ్ళ నరాలు ప్రభావితమవుతాయి.. దీని కారణంగా అలసట, మంట లేదా కళ్ళలో భారంగా అనిపించవచ్చు. ముఖంలో కనిపించే ఈ చిన్న మార్పులు శరీరం లోపల జరుగుతున్న పెద్ద సమస్యకు సంకేతం కావచ్చు. ఈ లక్షణాలలో ఏవైనా మీకు అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించండి..

# యాపిల్ గింజలతో... ఆ సమస్యలు ప్రమాదం





యాపిల్ గింజల్లో అమిగ్డాలిన్ అనే విష సమ్మేళనం ఉంటుంది. వీటిని తిన్నా, నమిలిలా అమిగ్డాలిన్ హైడ్రోజన్ సైనైడ్‌గా మారుతుంది. ఇది శరీరానికి చాలా హానికరం. అందుకే పెద్ద మొత్తంలో యాపిల్ గింజలను తీసుకోకూడదంటున్నారు పరిశోధకులు. అమిగ్డాలిన్ సాధారణంగా రోసేసీ కుటుంబానికి చెందిన పండ్ల విత్తనాలలో అధిక మొత్తంలో ఉంటుంది. ఆపిల్, బాదం, ఆప్రికాట్లు, పీచెస్, చెర్రీస్ తదితర పండ్లలో ఇది ఎక్కువగా ఉంటుంది. దీనిని విషంగా పరిగణిస్తారు. ఇది శరీరంలోని కణాలకు ఆక్సిజన్ చేరకుండా చేస్తుంది. చిన్న మొత్తంలో సైనైడ్ శరీరానికి స్వల్పకాలిక తేలికపాటి నష్టాన్ని కలిగిస్తుంది. ఇందులో తలనొప్పి, గందరగోళం, అలసట, నీరసం తదితర సమస్యలు తలెత్తుతాయి. ఇక శరీరంలో సైనైడ్ ఎక్కువగా ఉంటే అధిక రక్తపోటు, (స్ట్రోక్స్), మూర్ఛ వంటి తీవ్రమైన సమస్యలు కలుగుతాయి. ఒక్కోసారి కోమాలోకి వెళ్లి మరణం కూడా సంభవించవచ్చు. అమిగ్డాలిన్ పరిమాణం యాపిల్ రకాన్ని బట్టి ఉంటుంది. అమిగ్డాలిన్ ప్రాణాంతకం కానప్పటికీ శరీరానికి హానికరం అని చెప్పుకోవాలి. అందుకే చిన్న పిల్లలకు గింజలు తీసేసిన యాపిల్‌ను తినిపించాలంటున్నారు నిపుణులు. 2015 పరిశోధనల ప్రకారం, ఒక గ్రాము ఆపిల్ గింజలలో అమిగ్డాలిన్ ఒకటి నుంచి నాలుగు మిల్లీగ్రాముల మధ్య ఉంటుంది. ఇది వివిధ రకాల ఆపిల్‌లను బట్టి ఉంటుంది. అయితే, విత్తనాల నుంచి విడుదలయ్యే సైనైడ్ పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. 50-300 % హైడ్రోజన్ సైనైడ్ ప్రాణాంతకం కావచ్చు. ఒక గ్రాము ఆపిల్ గింజలో 0.6 % హైడ్రోజన్ సైనైడ్ ఉంటుంది. అంటే 80 నుంచి 500 గింజలు తింటే మనిషికి ప్రాణాపాయం తప్పదు. ఇక పరిశోధనలో, శాస్త్రవేత్తలు అమిగ్డాలిన్‌ను నివారించడానికి, యాపిల్స్ తినడానికి, యాపిల్ జ్యూస్ తాగే ముందు వాటి విత్తనాలను తొలగించడం మంచిదని సలహా ఇచ్చారు. ముఖ్యంగా పిల్లలకు ఆపిల్ గింజలు తీసిన తర్వాత తినిపించాలి.



## ఉదయాన్నే ఇవి పొరపాటున తినకండి..!



ఉదయాన్నే తినే టిఫిన్‌లో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాల ఆరోగ్యకరమైన మిశ్రమం ఉండాలి. ఇది మీ శరీరానికి ముఖ్యమైన పోషకాలను అందించడమే కాకుండా మిమ్మల్ని ఎక్కువసేపు శక్తివంతంగా, కడుపు నిండి ఉండేలా చేస్తుంది. సమతుల్య భోజనం తినడం ముఖ్యం అయినప్పటికీ, అల్పాహారంలో కొన్ని ఆహార పదార్థాలను నివారించడం కూడా చాలా ముఖ్యం. ఉదయం పూట వాటిని తింటే మీ ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయి. చక్కెర ఎక్కువగా ఉండటం నుండి శుద్ధి చేసిన ధాన్యాలు, అనారోగ్యకరమైన కొవ్వులు వంటివి ఉదయం పూట తినకపోవడం మంచిది. ఉదయాన్నే పాన్‌కేక్‌లు, వాఫ్ఫుల్స్ ఫిల్టర్ చేసిన తెల్ల పిండితో తయారు చేస్తారు. వెన్న, సిరప్‌తో కలుపుతారు, ఇందులో అధిక మొత్తంలో చక్కెర ఉంటుంది. దీనివల్ల పాన్‌కేక్‌లు, వాఫ్ఫుల్స్‌లో కొవ్వు, చక్కెర, కేలరీలు అధికంగా ఉంటాయి. ఉదయం వాటిని తినడం మంచిది కాదు. అధిక చక్కెర కంటెంట్ ప్రారంభంలో మీకు శక్తిని ఇస్తుంది కానీ దీర్ఘ కాలంలో అనారోగ్యానికి కారణం అవతుంది. ప్రాసెస్ చేసిన మాంసం.. బేకన్, సాసేజ్, హామ్ సాధారణంగా అల్పాహారంలో భాగంగా ఉంటాయి. వీటిలో నైట్రేట్లు ఉంటాయి, ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ ఆహారాలలో అధిక ఉప్పు కంటెంట్ మీ రక్తపోటు స్థాయిలను ప్రభావితం చేస్తుంది. అందువల్ల అల్పాహారం కోసం ప్రాసెస్ చేసిన మాంసాన్ని తినకుండా ఉండటం ముఖ్యం.

**తృణధాన్యాలు..** వీటిలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. మీకు అవసరమైన పోషకాలను ఇవ్వవు. ఈ చక్కెరలు మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఉదయం రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగడం మీ ఆరోగ్యానికి హానికరం. అలాగే, ఇందులో ఫైబర్, ప్రోటీన్ తక్కువగా ఉంటాయి, అంటే, ఇది మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండినట్లు ఉంచదు.

**ఫ్లేవర్డ్ పెరుగు..** చాలా మంది తమ అల్పాహారంలో ఫ్లేవర్డ్ పెరుగును తీసుకుంటారు. ఇవి రుచిగా ఉన్నప్పటికీ, వాటిలో చక్కెరలు కలుపుతారు. ఉదయాన్నే ఎక్కువ మొత్తంలో చక్కెర తీసుకోవడం హానికరం. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది.



## తిన్న వెంటనే గ్రీన్ టీ తాగితే ప్రమాదంలో పడినట్లే

ప్రస్తుత జీవనశైలి కారణంగా చాలామంది అనారోగ్యం బారిన పడుతున్నారు. కాబట్టి అందరూ ఆరోగ్యంపై దృష్టిసారించాలి. ప్రస్తుతం ఆరోగ్యం కోసం చాలామంది గ్రీన్ టీ తాగుతున్నారు. దీని రుచి కొంతమందికి నచ్చకపోయినా ప్రయోజనాల కోసం తాగడం మొదలుపెడుతున్నారు. కాగా ఈ టీ శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లను మేరుపరుస్తుంది. గ్రీన్ టీలో ముఖ్యంగా కాటెచిన్లు అనే యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఈ యాంటీఆక్సిడెంట్లు కణాల నష్టం నుంచి రక్షించడానికి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి మొత్తం శ్రేయస్సును ప్రోత్సహించడానికి సహాయపడతాయి. మెదడు




పనితీరు మెరుగుపడటం, బరువు నిర్వహణకు మద్దతు ఇవ్వడం మరియు గుండె ఆరోగ్యం మరియు చర్మంపై సానుకూల ప్రభావాలు వంటి కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు ఉన్నాయి. అయితే భోజనం చేసిన వెంటనే తాగితే మాత్రం సమస్యలు తప్పవు. దీని కారణంగా ఆరోగ్యకార పోషకాలను గ్రహించడం కష్టతరం మారుతుంది. పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు ఉన్న గ్రీన్ టీ జీర్ణక్రియకు ఉపయోగపడినప్పటికి భోజనం చేసిన వెంటనే దీన్ని తీసుకోకూడదు. దీనిలోని కెఫిన్, టానిన్లు జీర్ణక్రియకు హాని కలిగించి అజీర్తికి కారణం అవుతాయి. కొంతమందికి ఉదయాన్నే ఏమి తినకుండా ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తాగడం అలవాటు. అయితే ఈ పద్ధతి శరీరానికి హాని కలిగిస్తుంది. ఖాళీ కడుపుతో దీన్ని తీసుకుంద వికారం పుడుతుంది. దీనిలో ఉన్న టానిన్లు కారణంగా కడుపులో యాసిడ్ పెరిగి కడుపు నొప్పి, గ్యాస్ సమస్యలు వస్తాయి.

## నినాదం మార్కెట్


### యుపిఐ చెల్లింపుల్లో మనమే టాప్..!
### -రోజుకు ఎన్ని కోట్ల లావాదేవీలు జరుగుతున్నాయంటే..?

ఇప్పుడంతా డిజిటల్ కాలం అయిపోయింది. ఫిజికల్ క్యాష్ తీసుకోవడం ఇవ్వడం చాలా వరకు తగ్గిపోయిందనే చెప్పాలి. చిన్నా పెద్దా అన్ని అవసరాలకు కూడా యూపీఐనే వాడేస్తున్నారు. ప్రస్తుతం ఇండియాలో స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు పెరిగిపోయారు. అందుకు తగ్గట్టే.. డిజిటల్ చెల్లింపులు కూడా భారీగా పెరిగాయి. ఎంతలా అంటే యూపీఐ లావాదేవీల్లో ప్రపంచంలోనే ఇండియా నంబర్ వన్‌గా నిలిచింది. ఈ విషయాన్ని ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ సంస్థ తన నివేదికలో వెల్లడించింది. నేడు మన దేశంలో ప్రతి నెలా 1800 కోట్లకు పైగా యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయని ఐఎంఎఫ్ తెలిపింది. ఈ ఏడాది జూన్‌లో రూ.24.03 లక్షల కోట్లు యూపీఐ ద్వారా బదిలీ అయ్యాయి. మొత్తం 18.39 బిలియన్ లావాదేవీలు నమోదయ్యాయి. 2024లో ఇదే నెలలో 13.88 బిలియన్ లావాదేవీలు కాగా.. ప్రస్తుతం 32 శాతం వృద్ధి నమోదైంది. ప్రస్తుతం 49.1 కోట్ల మంది సామాన్య ప్రజలు, 6.5 కోట్ల మంది వ్యాపారులు ఈ యూపీఐ సేవలను వినియోగిస్తున్నారు. 675 బ్యాంకులు




యూపీఐ సేవలను అందిస్తున్నాయి. దేశంలో మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో 85 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. ప్రపంచంలో రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో 50 శాతం ఒక్క మన దేశంలోనే జరుగుతున్నాయంటే అతిశయోక్తి కాదు. భారత్‌తో పాటు యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ వంటి ఏడు దేశాల్లో యూపీఐ సేవలను అనుమతిస్తున్నాయి. బ్రిక్స్ సభ్యత్వ దేశాలకు యూపీఐని విస్తరించాలని రిజర్వు బ్యాంకు యోచిస్తోంది. సురక్షితమైన, వేగవంతమైన లావాదేవీల వల్ల యూపీఐ చెల్లింపులు ప్రజల్లో ఇంత ఆదరణ పొందాయి.

# అంబానీ అరనిమిషం ఖరీదు తెలిస్తే మైండ్ బ్లాంక్ అవ్వాల్సిందే...!




**సెకనుకు ఇన్ని కోట్లు..?**
ముఖేష్ అంబానీ భారతదేశంలోనే అత్యంత ధనవంతుడు మాత్రమే కాదు.. ఆసియాలోనే అత్యంత ధనవంతుడు కూడా. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా, ఆయన బహుళ రంగాలకు చెందిన తన వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. ఆయన నాయకత్వంలో రిలయన్స్ చమురు, పెట్రోకెమికల్స్ నుండి డిజిటల్, వినియోగదారు సేవలలో ప్రధాన పోటీలేని వ్యాపారవేత్తగా ఎదిగింది. ఆయన ఒకటి, రెండు, మూడు కాదు వందల కోట్లలో మార్కెట్ విలువ కలిగిన అనేక కంపెనీలను నడుపుతున్నారు. వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ ఎన్ని కంపెనీలను కలిగి ఉన్నారు.. **అతను ఒక్క నిమిషం ఖరీదు ఎంతో తెలిస్తే మైండ్ బ్లాంక్ అవ్వాల్సిందే.. !**

రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, నెట్‌వర్క్ 18, వయాకామ్ 18, జియో హాట్‌స్టార్, జియోసావ్న్ నెట్‌వర్క్, డెన్ నెట్‌వర్క్స్, హాత్వే కేబుల్, డేటాకామ్, ఇండిపెండెన్స్ కంపెనీలకు ముఖేష్ అంబానీ పేరు పెట్టారు. అదనంగా, అతను జస్ట్ డయల్, అలోక్ ఇండస్ట్రీస్, స్టెర్లింగ్, విల్సన్ రెన్యూవబుల్ ఎనర్జీ, అర్బన్ లాడర్, హాత్వే, నెట్‌మెడ్స్, రిలయన్స్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వంటి వ్యాపారాలను కూడా నిర్వహిస్తున్నాడు. ఈ జాబితాలో రిలయన్స్ రిటైల్, కాంపా కోలా, జియో మార్ట్, అజియో, రిలయన్స్ ట్రెండ్స్, స్మార్ట్ బజార్, తిరా బ్యూటీ, రిలయన్స్ ఫ్రెష్ వంటి కంపెనీలు ఉన్నాయి. వీటితో పాటు, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్, ఇన్ఫోమీడియా ప్రెస్, రిలయన్స్ న్యూ ఎనర్జీ లిమిటెడ్, రిలయన్స్ లైఫ్ సైన్సెస్, రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ వంటి కంపెనీలు ముఖేష్ అంబానీ పేరు మీద ఉన్నాయి.

**నిమిషంలో కోటి సంపాదన:**
జూలై 20 నాటికి ఫోర్బ్స్ రియల్ టైమ్ డేటా ప్రకారం, ముఖేష్ అంబానీ నికర విలువ 111.5 బిలియన్లు. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో ఆయన ప్రపంచంలో 18వ స్థానంలో ఉన్నారు. మీడియా నివేదికల ప్రకారం, ఆయన ప్రతిరోజూ దాదాపు రూ.163 కోట్లు సంపాదిస్తున్నారు. అంచనాల ప్రకారం, ఆయన ప్రతి నిమిషానికి దాదాపు రూ.1.5 కోట్లు సంపాదిస్తున్నారు. అంటే ఆయన ప్రతి సెకనుకు రూ.2.5 లక్షలు సంపాదిస్తున్నారనని నివేదికలు చెబుతున్నాయి.

## లోన్ చెల్లించినా క్రెడిట్ స్కోర్ అప్‌డేట్ కాలేదా? ఇలా చేయండి!




ప్రస్తుత యుగంలో ప్రజలు తమ క్రెడిట్ స్కోర్‌లను సరిగ్గా నిర్వహించడం తప్పనిసరి. ఏదైనా రుణం తీసుకోవాలన్నా క్రెడిట్ స్కోర్ తప్పనిసరి ఉండాల్సిందే. లేకుంటే రుణం అందదు. చాలా మంది ప్రజలు బ్యాంకుల నుండి రుణం తీసుకోవాలని నిర్ణయించుకుంటారు. బ్యాంకుల నుండి రుణం తీసుకోవలసి వస్తే ఈ క్రెడిట్ స్కోర్ చాలా తప్పనిసరి. ప్రజలు తమ క్రెడిట్ స్కోర్‌తో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటిలో ఒకటి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించినప్పుడు క్రెడిట్ స్కోర్‌లో ఎటువంటి మార్పు లేకపోతే ఏమి చేయాలి? ఇలాంటి సమస్య చాలా మందిలో వస్తుంటుంది.

**జూలై 25న పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయా?**

క్రెడిట్ స్కోర్ అప్‌డేట్‌లో ఎందుకు ఆలస్యం జరుగుతుంది? ఒక వ్యక్తి బ్యాంకు నుండి తీసుకున్న వ్యక్తిగత రుణాన్ని పూర్తిగా తిరిగి చెల్లించినప్పటికీ, రుణం ఇచ్చిన బ్యాంకులు దానిని క్రెడిట్ బ్యూరోలకు నివేదించడానికి 30 నుండి 60 రోజులు పడుతుంది. అందుకే క్రెడిట్ స్కోర్ అప్‌డేట్ కాదు. అందువల్ల క్రెడిట్ స్కోర్ అప్‌డేట్ కాని సమయంలో అండర్ ప్రాసెస్‌గా కనిపిస్తుంది.

క్రెడిట్ స్కోర్‌ను అప్‌డేట్ చేయడానికి ఏమి చేయాలి? మీరు రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత కూడా మీ క్రెడిట్ స్కోరు మారకపోతే, పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించడానికి మీరు రుణం తీసుకున్న బ్యాంకును సంప్రదించండి. రుణ చెల్లింపును నిర్ధారించే పత్రాలను బ్యాంకుల నుండి అభ్యర్థించండి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత చాలా బ్యాంకులు డేటా నివేదికలో క్రెడిట్ స్కోర్‌ను అప్‌డేట్ చేస్తాయి.

**మీరు మీ క్రెడిట్ స్కోర్‌ను అప్పీల్ చేసుకోవచ్చు:**
మీరు చివరిగా మీ రుణం చెల్లించి 60 రోజులకు పైగా గడిచిపోయినా, మీ క్రెడిట్ స్కోర్ అప్‌డేట్ చేయకపోతే మీరు మీ రుణదాత ఫిర్యాదు విభాగాన్ని ఉపయోగించి ఫిర్యాదు చేయవచ్చు. అలా చేయడం వల్ల మీ క్రెడిట్ స్కోర్ అప్‌డేట్ వేగంగా జరుగుతుందని నిపుణులు అంటున్నారు.

## పెట్రోల్ కష్టాలకు చెక్.. హెూండా నుంచి ఎలక్ట్రిక్ బైక్!

భారత మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ రోజురోజుకూ వేగంగా పెరుగుతోంది. మీరు మీ కోసం కొత్త ఎలక్ట్రిక్ బైక్ కొనాలని ప్లాన్ చేస్తుంటే హెూండా త్వరలో కొత్త ఎలక్ట్రిక్ బైక్‌ను తీసుకురాబోతోంది. హెూండా షైన్ 100 కమ్యూటర్ మోటార్‌సైకిల్ ఆధారంగా సరసమైన ఎలక్ట్రిక్ బైక్‌పై హెూండా పనిచేస్తోంది.

**చౌకైన ఎలక్ట్రిక్ బైక్ కోసం ప్లాన్:**
జపాన్ ద్విచక్ర వాహన తయారీదారు ఈ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ కోసం పేటెంట్ దరఖాస్తును దాఖలు చేశారు. రాబోయే ఎలక్ట్రిక్ వాహనం డిజైన్, సాంకేతిక ప్రణాళికను వెల్లడించారు. కంపెనీ చాలా సరసమైన ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్‌ను మార్కెట్‌లోకి తీసుకురావాలని యోచిస్తోంది. ఇది ఇప్పటివరకు అధిక ధరల మోడళ్లచే ఆధిపత్యం చెలాయించిన విభాగంలో బ్రాండ్ తన స్థానాన్ని సంపాదించుకోవ డానికి సహాయపడుతుంది.

**ఎలక్ట్రిక్ స్కూటర్లు ఆధిపత్యం:**
ఇప్పటివరకు భారతీయ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్‌లో ఎలక్ట్రిక్ స్కూటర్లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఓలా ఎలక్ట్రిక్, అథర్ ఎనర్జీ వంటి స్టార్టప్ కంపెనీలు అయినా లేదా టీవీఎస్ మోటార్ కంపెనీ, హీరో మోటోకార్ప్ వంటి పాత కంపెనీలు అయినా, వారు తమ విడా




ద్వారా మార్కెట్లో ఎలక్ట్రిక్ స్కూటర్లను విడుదల చేశారు. ఇటీవల కంపెనీలు కూడా ఈ విభాగంలోకి ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను తీసుకురావడంపై దృష్టి సారిస్తున్నాయి. కానీ పాత కంపెనీలు ఇంకా ఈ విభాగంలో తమదైన ముద్ర వేయలేకపోయాయి. రాబోయే ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ డిజైన్, సాంకేతికత గురించి అనేక ముఖ్యమైన సమాచారం పేటెంట్ ఇమేజ్ నుండి వెలుగులోకి వచ్చింది. హెూండా షైన్ ఆధారిత ఎలక్ట్రిక్ బైక్‌ను విడుదల చేస్తే ఈ రంగంలో అలాంటి మొదటి బ్రాండ్ అవుతుంది.

**హెూండా షైన్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్:**
ఈ పేటెంట్ ప్రకారం.. తక్కువ ధర కలిగిన షైన్ 100 ఛాసిస్ పై నిర్మించే ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ పై పని చేస్తున్నట్లు తెలుస్తోంది. 2023 నాటికి భారతదేశంలో 300,000 యూనిట్లకు పైగా అమ్ముడైన షైన్ 100ను ఎంచుకోవడం వల్ల హెూండా సమయం, డబ్బు ఆదా అవుతుంది. పూర్తిగా కొత్త ఛాసిస్ ను అభివృద్ధి చేయడానికి చాలా సమయం పట్టడమే కాకుండా ఎక్కువ మొత్తంలో ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. కానీ ఇప్పటికే ఉన్న ఫ్రేమ్‌ను ఉపయోగించి, దానిని కొద్దిగా సవరించడం ద్వారా ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారు చేయడం చౌకైనదిగా మారవచ్చు.

**ఎలక్ట్రిక్ మోటారు స్థానంలో పెట్రోల్ ఇంజిన్**
హెూండా పెట్రోల్ ఇంజిన్ స్థానంలో ఎలక్ట్రిక్ మోటారును ఏర్పాటు చేయనుంది. షైన్ 100 ఇంజిన్‌ను గతంలో ఇన్‌స్టాల్ చేసిన ప్రదేశంలోనే ఎలక్ట్రిక్ మోటారును ఇన్‌స్టాల్ చేయనున్నారు. ఇది ఇప్పటికే ఉన్న మౌంట్‌ల ద్వారా కనెక్ట్ చేయబడింది. దీనికి రెండు బ్యాటరీ ప్యాక్‌లు ఉంటాయి. రెండు బ్యాటరీలు 10.2 కిలోల బరువు ఉంటాయి. దీనితో పాటు, హెూండా ఇప్పటికే బ్యాటరీ స్వాపింగ్ నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. యాక్టివా ఇ ఎలక్ట్రిక్ స్కూటర్‌కు మద్దతుగా దీనిని విస్తరిస్తున్నారు. ఈ బ్యాటరీ స్వాపింగ్ నెట్‌వర్క్ దాని లాంచ్ తర్వాత షైన్ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ అభివృద్ధిలో కూడా సహాయకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

# మళ్లీ పెరిగిన పసిడి ధరలు..

### -తెలుగు రాష్ట్రాల్లో ధరలు ఎంత ఉన్నాయంటే

బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల ఆల్‌టైమ్ హైకి చేరిన పసిడి ధర.. తగ్గినట్లే తగ్గి మళ్లీ లక్ష మార్క్ దాటింది. అటు వెండి కూడా ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. ఇలా గోల్డ్, సిల్వర్ ధరలు నాన్‌స్టాప్‌గా పెరుగుతుండటంతో వినియోగదా రులు ఆందోళన చెందుతున్నారు.. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఎప్పటి కప్పుడు మారుతుంటాయి.. ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి. తాజాగా.. బంగారం ధర మళ్లీ పెరగగా.. వెండి ధర స్థిరంగా కొనసాగుతోంది. జులై 21 2025 సోమవారం ఉదయం పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,00,150 ఉంటే.. 22



క్యారెట్ల పసిడి ధర రూ.91,800 లుగా ఉంది. పది గ్రాముల బంగారంపై రూ. 110 మేర ధర పెరిగింది. వెండి ధర కిలో రూ.1,16,000 గా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. నగరాల వారీగా బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,00,150 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,800 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,26,000 గా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,00,150, 22 క్యారెట్ల ధర రూ.91,800 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,26,000 ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,300, 22 క్యారెట్ల ధర రూ.91,950 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,16,000 లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,150, 22 క్యారెట్ల ధర రూ.91,800 ఉంది. వెండి ధర కిలో రూ.1,16,000 గా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,150 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,800 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,26,000 లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,00,150, 22 క్యారెట్ల ధర రూ.91,800 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,16,000 లుగా ఉంది.

## కాలనీలలో మురుగు పరుగు



**అల్వాల్, జూలై 21( నినాదం):** వెంకటపురం డివిజన్లోని చిత్తరయ్య కాలనీ లో మురికి కాలువలో రోడ్లపై ప్రవశిస్తూ ఉండడంతో వాసనతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. అసలే బోనాలపండుగ కాలనీలలో మురుకు పరుగు తీస్తుండడం ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురి అవుతున్నారు. రోడ్డుపై నడవాలంటే కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. అధికారులు వెంటనే తగులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ఘనంగా బోనాల ఊరేగింపు వేడుకలు



**మహేశ్వరం జులై 21 (నినాదం):** ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజ గౌలిపురా ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు సందర్భంగా లాల్ దర్వాజ మోడ్ వద్ద స్వాగత వేదిక ఏర్పాటు చేసి మధ్యాహ్నం 3గంటలనుండి రాత్రి 8 గంటలవరకు ప్రసాద వితరణ చేయడమైనది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ సరాబు లక్ష్మణ్ గుప్త పాల్గొన్నారు కార్యక్రమం లో సంఘ అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య గుప్త ఐపీపీ శ్రీధర మల్లికార్జున్ గుప్త ప్రధాన కార్యదర్శి గుబ్బ శ్రీనివాస్ గుప్త కోశాధికారి పడకంటి వెంకటేశం గుప్త ప్రాజెక్ట్ చైర్మన్ ఇరుకుల్ల నర్సింహులు గుప్త కో చైర్మన్ సరాబు వంశీకృష్ణ అడ్మిన్ వైస్ ప్రెసిడెంట్ ఎరుకుల బిక్షపతి గుప్త అడిషనల్ జనరల్ సెక్రెటరీ చెరుకు బుచ్చయ్య గుప్త అడిషనల్ ట్రెజరర్ దొంతుల శ్రీనివాస్ గుప్త ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్క శేఖర్ గుప్త పి ఆర్ ఓ సరాబు ఉదయ్ భాస్కర్ గుప్త గ్రీటింగ్ కమిటీ చైర్మన్ బెజగం చంద్రమోహన్ గుప్త ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు



**అల్వాల్, జూలై 21 (నినాదం):** తెలంగాణ సంస్కృతిక సాంప్రదాయ పండుగ బోనాల పండుగ ప్రజలందరూ సుఖశాంతులతో జరుపుకోవాలని కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ అన్నారు. బోనాల పండుగ రెండవ రోజున అమ్మవారికి ఫలహార బండిలో పోతురాజుల విన్యాసాలతో బ్యాండ్ వాయిద్యాలతో పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్ష్మి కాంత్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, జెకె కాలనీ జనరల్ సెక్రెటరీ ప్రదీప్ రెడ్డి నరేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించార శ్రీశైలం యాదవ్, సర్విష్ యాదవ్, దిండ్ల స్వామి, వి వి రావు, దేవేందర్ స్థానికులు పాల్గొన్నారు.

### ఉమా చందమాలేశ్వర ఆలయంలో శ్రావణ మాస పూజలు



**అల్వాల్, జూలై 21 (నినాదం):** అల్వాల్ పట్టణంలోని శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రావణమాస పూజలు ఈనెల 25 నుండి వచ్చే నెల28 వరకు నెలరోజుల పాటు స్వామివారికి ఉదయం 8 గంటల నుండి 9:30 వరకు రుద్రాభిషేకం. వచ్చేనెల 8 తేదీన శుక్రవారం సామాజిక వరలక్ష్మి వ్రతాలు. 9 తేదీన సామాజిక సత్యనారాయణ వ్రతం. 21 మాస శివరాత్రి శివ కళ్యాణం, 23 తేదీన శివ అమావాస్య శని దేవునికి తైలాబి షేకం. శ్రావణమాసం నెల రోజుల కుంకుమార్చన కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ శర్మ తెలిపారు. కావున భక్తులు ఈ కార్యక్రమాలను వినియోగించుకుని భగవంతుని కృపకు పాత్రులు కాగలరు.

## కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి

# మహిళా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

**తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు**

**మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించి మహిళా గౌరవాన్ని పెంచాలి**

**రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్**

**దేశ రాజధాని ఢిల్లీలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన**






**చేవెళ్ళ జులై 21(నినాదం):** మహిళలకు 42% రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించి మహిళల ఆత్మ గౌరవాన్ని నిలపెట్టాలని, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, సునీత రావు రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ అన్నారు.కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వీడి పెండింగ్ లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు ను వెంటనే ఆమోదించి మహిళా గౌరవాన్ని నిలబెట్టాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ దేశ రాజధాని ఢిల్లీ లో జరిగిన భారీ నిరసన ర్యాలీలో కేంద్రాన్ని హెచ్చరించారు. జాతీయ మహిళా కాంగ్రెస్ నాయకులు అల్కా లంబ ఆధ్వర్యం లో జాతీయ స్థాయిలో జరిగిన ఈ నిరసన కార్యక్రమం లో దేశ వ్యాప్తంగా ఉన్న మహిళా కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఢిల్లీ లో జరిగిన ఈ ప్రదర్శనకు హాజరైన అశేష మహిళా కార్యకర్తలను జ్యోతి భీమ్ భరత్ ప్రసంగిస్తూ, బీజేపీ ప్రభుత్వానికి మహిళల పట్ల ఉన్న వివక్షను తీవ్రంగా ఎండగట్టారు. నిజంగా బీజేపీ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే పార్లమెంట్ లో ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించి మహిళా గౌరవాన్ని నిలబెట్టక పోతే దేశ వ్యాప్తంగా ఉన్న భారతీయ మహిళల ఆగ్రహ సునామి లో బిజెపి నీ తుడిచి పెట్టేలా మహిళా కాంగ్రెస్ పోరాడి తీరుతుందని ఆమె గర్జించారు.ఈ సందర్భంగా అణచి వేత ధోరణితో జాతీయ మహిళా కాంగ్రెస్ నాయకులను బేషరతుగా విడుదల చెయ్యాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జాతీయ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భారీ నిరసన కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి జ్యోతి భీమ్ భరత్ తన కృతజ్ఞతలు తెలిపారు, మరి ముఖ్యంగా తెలంగాణ ప్రాంత మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా స్థాయి నాయకులకు ధన్యవాదాలు పత్రికా ముఖంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జి కమలాక్షి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ లక్ష్మమ్మ చంద్రిక రమాదేవి శాంతమ్మ జయ కవిత పార్వతి సంధ్య వివిధ జిల్లాల అధ్యక్షులు తదితరులు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా రహదారి

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

**పట్టించుకోని అధికారులు**





**చేవెళ్ల, జులై 21(నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామ ప్రధాన రహదారి ఇది బీజాపూర్ హైవే నుండి తంగేడిపల్లి హైవే వరకు ఉంటుంది. దాదాపు 12 కిలోమీటర్లు ఈ రహదారి గుండా ఆలూరు, వెంకన్నగూడ, దుద్దాగు, తలారం, తంగేడి పల్లి, మడికట్టు, హుస్సేన్పూర్, కొత్తపల్లి, చందిప్ప, ఎనికెపల్లి శంకర్పల్లికి ఎంతో మంది ప్రయాణికులు ప్రయాణిస్తారు వాహనాలు వెళుతూ ఉంటాయి. ఇలాంటి రహదారి దుస్థితిని సోమవారం చేవెళ్ల డివిజన్ పిడిఎస్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు సొంతవాటి పైన ఉన్న ఇంట్రెస్ట్ ప్రజలకు ఉపయోగ పడేటటువంటి రహదారి పైన లేదు దాదాపు 15 సంవత్సరాలుగా ఈ రహదారి గురించి ఎన్నో సార్లు పేపర్లో వచ్చిన పట్టించుకోని అధికారులు, ప్రభుత్వం, అసలు చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే ఉన్నాడా లేడా అనే సందేహం కలుగుతుంది. ఈ రోడ్డు దుస్థితి యమలోకానికి దారిలా ఉంది. అడుగడుగునా గుంతలు బురద గా మారి ఎన్నో వాహనాలు బురదలో జారి కింద పడిపోయాడం జరిగింది. అయినా ప్రభుత్వ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని స్పందించడం లేదు ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఇకనైనా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ఈ ప్రజలను ఈ రహదారి నరకయాతన నుండి రోడ్డు బాగు చేయించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని అన్నారు. ఈ రోడ్డు పరిస్థితి ఇలాగే ఉంటే వచ్చే పంచాయతీ ఎన్నికలను ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఆయనతోపాటు మాదిరెడ్డిపల్లి కుమార్( బెన్నీ), చెనిగల మహేందర్, అశోక్, పవన్, తదితరులు ఉన్నారు.

### 23న విద్యాసంస్థల బంద్‌ను

## జయప్రదం చేయండి

**ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్**



**చేవెళ్ల, జులై 21(నినాదం):** 23న జరిగే విద్యాసంస్థల బంధును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మన బాద్ మండల కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకై ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడికి వ్యతిరేకంగా ఈనెల 23న మొయినాబాద్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ను విజయవంతం చేయాలని అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా విద్యార్థులకు ఇచ్చిన హామీ ప్రకారం స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ కోసం సమగ్ర చట్టం చేయాలని తదితర డిమాండ్లతో ఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బందు జరగబోతుందని దీనికి విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు.

## అమ్మవారికి బోనం సమర్పించిన కార్పొరేటర్



**అల్వాల్, జూలై 21 (నినాదం):** బోనాల పండుగ సందర్భంగా ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని పివిఎన్ కాలనీ లో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి బోనం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యుల తో పాటు కాంగ్రెస్ నాయకులు బాబు సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్,నాగేష్,శంకర రావు తదితరులు ఉన్నారు.

## చట్టాలను ప్రతి పౌరుడు తెలుసుకోవాలి

**వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి**




**కాప్రా, జూలై 21 (నినాదం):** చట్టాలను ప్రతి పౌరుడు తెలుసుకోవాలని అది మానవుని కనీస జ్ఞానానికి అవసరమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో చర్లపల్లి సెంట్రల్ జైల్లో లీగల్ అవేర్నస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరై మాట్లాడుతూ, చట్టాలను ప్రతి పౌరుడు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లీగల్ రైట్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ అంశంపై ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రొఫెసర్ జి రామ్ రెడ్డి మెమోరియల్ యాక్టివిటీస్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో అందరికీ విద్య అందించబడాలని జైలు అంటే శిక్షించే సంస్థ కాదని అది శిక్షణ సంస్థ అని సమాజ అభివృద్ధికి జైలు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లు కలిసి పనిచేస్తాయని ఖైదీలకు ఉచితంగా పుస్తకాలు కూడా అందిస్తామని తెలిపారు. అనంతరం అకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్ప చక్రపాణి మాట్లాడుతూ భావ్యధ్వాగం క్షణికావేశం విచక్షణ మన చేతుల్లోనే ఉండాలని విద్య యొక్క ప్రాముఖ్యత విజ్ఞతతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని జైలు నందు ఖైదీలు పొందే విద్య వారి భవిష్యత్తుకు పునాదిగా ఉండాలని తెలిపారు. ప్రొఫెసర్ వీణ చింతలపూడి మాట్లాడుతూ కుటుంబం మానవ విలువలు అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం డాక్టర్ మురళి ప్రొఫెసర్ ,ఈ సుధారాణి తదితరులు మాట్లాడారు. అనంతరం ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి చర్లపల్లి కేంద్ర కారాగారం శివకుమార్ గౌడ్, కాళిదాస్, వి. శశికాంత్ ఉప పర్యవేక్షణ అధికారి చర్లపల్లి కేంద్ర కార్యాలయం వై .రామయ్య జ్యోతిశ్వర్ రెడ్డి, తదితరులు చర్లపల్లి జైలు సిబ్బంది పాల్గొన్నారు.

### ఆయిల్ పామ్ మొక్కల మెగా ప్లాంటేషన్ కార్యక్రమం



**నర్సంపేట, జులై 20 (నినాదం):** దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామంలో, నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలో ఆయిల్ ఫామ్ మొక్కల మెగా ప్లాంటేషన్ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ మొక్కల సాగు ద్వారా అధిక లాభాలు పొందవచ్చని,సంప్రదాయ పంటలే కాకుండా వాణిజ్య పంటలపై కూడా రైతులు ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్యే దొంతి అన్నారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**వనపర్తి ప్రతినిధి, జులై 21 (నినాదం):** గోపాల్ పేట్ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి బాల నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న సామాజిక సేవకులు, మానవతావాది కర్రోళ్ళ స్వప్న భాస్కర్ తక్షణమే స్పందించారు. బాదితురాలి భర్తకు రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో యాపచెట్టు ఓంకార్, కురుమయ్య, బాలు, ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు, కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ మతీన్, కాశీం, సాయిబాబా, నాగమణి, ధన్వాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

**అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్**



**వనపర్తి ప్రతినిధి, జులై 21 (నినాదం):** రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఆకాంక్షించారు. సోమవారం బోనాల పండుగ సందర్భంగా బండి శివరాజ్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు హైదరాబాదులోని లింగంపల్లి మహంకాళి బోనాల పండుగకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రతి సంవత్సరం ఇలాగే అందరూ సంతోషంతో పండుగ జరుపుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ఏ కష్టం రాకుండా చూసుకోవాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. ఆయన వెంట హైదరాబాద్ నగర బీసీ సంఘం నాయకుడు రాజు ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, కోన హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు



**మహేశ్వరం, జులై 21( నినాదం):** తెలంగాణ జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా జనసేన, గిరిజన నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పి. కృష్ణ నాయక్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం పరిధిలోని మందమల్లమ్మ అమ్మవారి దేవాలయంలో తన స్థానిక నాయకులు తన కుటుంబం సభ్యులతో కలిసి అమ్మవారికి నాయకులు కృష్ణ నాయక్ బోనాల మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ప్రజలందరిపై అమ్మవారి దీవెనలు ఉండాలని మొక్కులు చెల్లిం చినట్లు పేర్కొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి, అందరూ సుఖసంతోషా లతో జీవించాలని ఆకాంక్షించారు. బాలాపూర్ మండలం పలు డివిజన్లోని అమ్మవారి బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి. నిక్షిత, మనోజ్, తార కృష్ణ, భక్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకే విమర్శలు

**కాంగ్రెస్ యువనేత బొంగునూరు కిషోర్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, జూలై 21 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు లను విమర్శించే నైతిక హక్కు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజులకు లేవని యువ నేత బొంగునూరి కిషోర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బి ఆర్ ఎస్ నేతలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై అనాలోచితంగా విమర్శించడం వారి విజ్ఞతకు నిదర్శనమని ఆయన సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ డిపోచంపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను చూసి జిర్ణించుకోలేకే తప్పుడు ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం అలవాటుగా మార్చుకున్నారని విమర్శించారు. బి ఆర్ ఎస్ నేతలకు దమ్ముంటే కేసీఆర్ ను చర్చకు రమ్మనండి, కేటీఆర్ తో చర్చించే అవసరం కాంగ్రెస్ పార్టీకి లేదని కెసిఆర్ చర్చలకు వస్తే ఎక్కడంటే అక్కడ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ముఖ్య నేతలు వారి పరిపాలన తీరు, మాటల్లో హుందాతనం ఉండాలి అంటున్న ఎమ్మెల్యే కే. పి వివేకానంద దిగజారి మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో తండ్రి సమానులైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పై వివేకానందు దాడికి పాల్పడడం అతని హుందాతనానికి నిదర్శనమా అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సి, ఎమ్మెల్యే మధ్య ఎన్నికల సమయంలో గొడవలు తారాస్థాయికి చేరి పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయికి వచ్చిన సమయంలో ఇద్దరి మధ్య సయోధ్య కుదిరిచ్చింది మైనంపల్లి హనుమంతరావు కాదా? అన్నారు. పది సంవత్సరాలు మైనంపల్లి హనుమంతరావు తో, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఆయనతో కలిసి మీరు పని చేసి ఆయనతో లబ్ధి పొందిన విషయాన్ని మరిచారా అన్నారు. ఎదుటి వ్యక్తిని విమర్శించేముందు మనము ఏమిటి, మన స్థాయి ఏమిటి అని ఆత్మ విమర్శ చేసుకోవాలని బొంగునూరు కిషోర్ రెడ్డి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## ప్రజలందరిపై విరూపాక్ష స్వామి కృపా కటాక్షాలు ఉండాలి

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జూలై 21 (నినాదం):** కుత్బుల్లాపూర్ 131 డివిజన్ సుదర్శన్ రెడ్డి నగర్ లోని శ్రీ విరూపాక్ష, పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన భోనాల వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విరూపాక్ష స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, దేవాలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ప్రణవ్ గౌడ్, బల్బిన్, సుదర్శన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.బాబు గౌడ్, సభ్యులు సతీష్ గౌడ్, శ్రీనివాస్, శోభన్, నాయకులు సురేందర్ రెడ్డి, రాజు, కుంట వేణు, నల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి
# ఉదయ్ నందన్ రెడ్డి భారీ విరాళం
### హనుమాన్ దేవాలయానికి లక్ష విరాళం అందించిన యాప్ టీవీ సీఈవో



**జమ్మికుంట, జూలై 21 (నినాదం) :** వీణవంక మండలం కనపర్తి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయల భారీ విరాళాన్ని అందజేసిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి.. మండలంలోని కనపర్తి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కొరకు ఆలయ కమిటీ సభ్యులు కనపర్తి గ్రామ ప్రజలందరూ కలిసి పాడి ఉదయ్ నందన్ రెడ్డి కి ఆలయ నిర్మాణానికి విరాళం అందించి సహకరించాలని కోరగా తక్షణమే స్పందించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి తన అనుచరులచే దేవాలయ నిర్మాణం కోసం ₹1,01,116/– ఒక లక్ష వేయి నూట పదహారు రూపాయల భారీ విరాళం ను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ పర్లపెల్లి రమేష్ మాట్లాడుతూ మా గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి కాకుండా గ్రామానికి గతంలో కరోనా సమయంలో కూడా మా గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్న గొప్ప మనసు కలిగిన వ్యక్తి పాడి ఉదయ్ నందన్ రెడ్డి అని కొనియాడారు. కనపర్తి గ్రామానికి అనేక విధాలుగా ఎన్నోసార్లు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాడి ఉదయ్ నందన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ వారి ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామస్తులు తెలిపారు.. కార్యక్రమంలోవీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, దేవాలయాల కమిటీ సభ్యులు పంజాల రాజు, చేతి యాదగిరి, బండారి సారయ్య, తడిగుప్పుల శ్రీనివాస్, తడి రవి, హనుమండ్ల గోపాల్ రెడ్డి, బోయిని రాజు, వెన్నంపల్లి నారాయణ, మంతెన శ్రీధర్, సమీడట్ల చిట్టి, దసారపు లోకేష్, అశోక్, వంశీకృష్ణ, తాళ్లపెల్లి కుమారస్వామి, తోట్ల రాకేష్, కనపర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులకు
# సముచిత స్థానం కల్పించాలి
### మంత్రి వాకటి శ్రీహరిని కోరిన ఫిషరీస్ జిల్లా అధ్యక్షుడు బండి మల్లేష్



**జమ్మికుంట, జూలై 21 (నినాదం):** రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులకు సముచిత స్థానం కల్పించి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని ఫిషరీస్ మినిస్టర్ వాకటి శ్రీహరిని కలిసి విన్నవించిన కరీంనగర్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ బండి మల్లేష్ ఎలవేణి సదయ్య ముదిరాజ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం ముదిరాజులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని వారు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించి టికెట్లు కేటాయించాలని మంత్రి వాకి శ్రీహరిని కలిసి కోరినట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించారని తప్పకుండా ముదిరాజ్ కులస్తులకు న్యాయం జరిగేలా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## ఏసిపి మాధవికి టిఎన్జీవో సంఘ నాయకుల పరామర్శ



**కరీంనగర్, జులై 21(నినాదం):** హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న మహేష్ బాబు ఇటీవల హఠాత్తుగా గుండెపోటుతో మరణించగా కరీంనగర్ లోని ఏసీపి నివాసంలో ఏసీపి మాధవినీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు డిఎస్పి మహేష్ చిత్రపటానికి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి వారి మరణాన్ని తట్టుకునే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని టిఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, కరీంనగర్ టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కోరారు పరామర్శించిన వారిలో కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, టీఎన్జీవో నాయకులు ఒంటెల రవీందర్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, ఉపాధ్యాయుల చంద్రశేఖర్, గంగారపు రమేష్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, రాజ మల్లయ్య, వెంకట్ రెడ్డి, కోటేష్ తదితరులు ఉన్నారు.

## స్పందన లో ఘనంగా ఏఎంసి చైర్ పర్సన్ జన్మదిన వేడుకలు
### చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నేత రాజు



**జమ్మికుంట, జూలై 21(నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి స్పందన అనాధాశ్రమంలో సోమవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న – సదానందం జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబాల రాజు మాట్లాడుతూ... ఉత్తర తెలంగాణలోనే రెండో అతిపెద్ద పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ గా నియమితులై రైతు రైతు సోదరుల సేవలో నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికై అనునిత్యం శ్రమి స్తున్న పుల్లూరి స్వప్న – సదానందం లకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజే స్తూ వారు ఇలాంటి జన్మదిన వేడుకలు రానున్న రోజుల్లో మరెన్నో జరుపుకోవాలని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు..ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పల సాంబశివరెడ్డి, యువజన కాంగ్రెస్ మడిపల్లి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ల్యాదల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో ఉద్యోగాల పండుగ

**మెగా జాబ్ మేళాకు విశేష స్పందన**
**హాజరైన 5,000 మంది నిరుద్యోగులు**
**పాల్గొన్న 85 కంపెనీల ప్రతినిధులు**
**భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పిస్తాం**
**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, జూలై 21 (నినాదం):**
హుజురాబాద్ నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలన ధ్యేయంగా, యువత ఆర్థికంగా ఎదగాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించబడింది. హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంటర్ ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన ఈ జాబ్ మేళాలో 5,000 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 85 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించటంతో వాతావరణం ఉద్యోగ పండుగలా మారింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, "నిరుద్యోగ యువతకు దారి చూపించడమే నా కర్తవ్యం. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉంది. ఎక్కడైనా ఉద్యోగం చేసేందుకు సిద్ధంగా ఉండాలి," అని పిలుపునిచ్చారు. ఆయన స్పష్టం చేసిన విషయం ఏమిటంటే, ఎన్నికల తర్వాత పూర్తిగా అభివృద్ధి, సంక్షేమం కోసమే తన సేవలు అంకితమై ఉన్నాయని తెలిపారు. అపూర్వ స్పందన – విస్తృత ఏర్పాట్లు ఈ జాబ్ మేళా కోసం ముందస్తుగా విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.5000 మందికి భోజన ఏర్పాట్లు వాలంటీర్ల నియామకం, హెల్ప్ డెస్కులు ఇంటర్వ్యూల కోసం ప్రత్యేక చాంబర్లు ఏర్పాటు చేశారు. గ్రామాల నుండి యువత ఉత్సాహంగా తరలివచ్చారు. చాలామంది తాము నివసిస్తున్న గ్రామాల్లోనే ఉద్యోగం కావాలని భావించినా, ఎమ్మెల్యే యువతను హనుమకొండ, కరీంనగర్, హైదరాబాద్ వంటి పట్టణాల్లోనూ అవకాశాలను పట్టుకోవాలంటూ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంపెనీల ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ప్రశంసించారు. ముందుగా కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి నాయకుల స్పూర్తితో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు కౌశిక్ రెడ్డి తెలి పారు. జాబ్ మేళా విజయవంతం కావడం పట్ల ఆనందోత్సాహం కనిపించింది. ఈ అవకాశాన్ని వినియోగించుకున్న యువత కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇదే తరహాలో మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ నాయకులు, సర్పంచులు, వర్డ్ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రహదారి ఇలా..? ప్రయాణించేది ఎలా..?

**గుంతలమయమైన జమ్మికుంట వావిలాల రహదారి**
**అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు చేయాలి**



**జమ్మికుంట, జులై 21 (నినాదం) :**
జమ్మికుంట వావిలాల ప్రధాన రహదారి పై శాయంపేట నాగంపేట గ్రామాల మధ్య రోడ్డు గుంతలమయమై ప్రమాదాలు జరుగుతున్నాయని వర్షాకాలంలో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. జమ్మికుంట వావిలాల ప్రధాన రహదారిపై ప్రతినిత్యం వందలాది వాహనాలు వేలాది మంది ప్రజలు ప్రతినిత్యం ప్రయాణం చేస్తుంటారని ముఖ్యంగా జమ్మికుంట నుండి పెద్దపల్లి జిల్లాకు వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి అని ఇలాంటి ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుకుంటున్నారు. అధికారులు స్పందించకపోతే భారీ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వర్షాకాలంలో ఈ గుంతలు వాహనదారులకు కనబడక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వెంటనే అధికారులు స్పందించి ఈ గుంతలను పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# వినూత్నంగా అంతర్జాతీయ చదరంగ దినోత్సవ వేడుకలు




**కరీంనగర్, జులై 21(నినాదం)** అంతర్జాతీయ చదరంగ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక భగత్ నగర్ లోని జీనియస్ చెస్ అకాడమీలో వినూత్నంగా అంతర్జాతీయ చదరంగ దినో త్సవం వేడుకలను నిర్వహించారు. చిన్నారులకు చందరం గ విభాగానికి సంబంధించిన సృజనలను వెలిగి తీయడానికి డ్రాయింగ్, ఉపన్యాస, వ్యాసరచన చిత్రలేఖనం, కాంపిటీషన్ తో పాటు మేధా పరీక్ష లు కూడా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ వర్షి మానసిక వైద్యనిపుణులు, విజయప్రసాద్ నలుమాసు కవి తెలుగు బోధకులు, జి. శ్రీనివాస్, ఏ ప్రవీణ్ కుమార్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ , కంకటి అకాడమీ ఫౌండర్ కంకటి అనూప్ కుమార్అకాడమీ డైరెక్టర్ పాల్గొన్నారు అతిథులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చిన్నారులకు ఎంతో లాభదాయకమని కొనియాడారు ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూలై 21 (నినాదం):**
ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు అపర భద్రాద్రిగా పేరుపొందిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆవరణంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశానుసారం అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. వారు ఆయురారోగ్యాలతో మరెన్నో పదవులు పొందాలని పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే కర్ణాటక రాష్ట్రంలో ఎమ్మెల్యే స్థాయి నుంచి ఒక ఎంపీగా ఒక రాజ్యసభ సభ్యుడిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షునిగా తన ప్రయాణం సాగిందని కాంగ్రెస్ పార్టీ ఒక దళితుడిని ప్రతిష్టాత్మకమైన హోదాలలో నియమించడం జరిగిందని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడే పార్టీ అని తెలియజేస్తూ అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సేవలు ప్రజలకు అందిస్తున్న పథకాలు అన్నీ కూడా పేద ప్రజలకి బడుగు బలహీన వర్గాల ప్రజలకి లబ్ధి చెందే విధంగా ముందుకు వెళుతుంది యావత్ భారత దేశంలోనే కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో దళితులకు బహుజన వర్గాలకు న్యాయం చేసే విధంగా ముందుకు వెళుతుందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకి రైతులకి విద్యార్థులకు, యువతకు ప్రతి ఒక్క పౌరునికి లబ్ధి చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం హర్షనీయంగా పేర్కొంటూ భావితరాలకు కూడా ఇంకా మరెన్నో సేవలు చేసేలా నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కి నాయకులు, కార్యకర్తలు సైనికులుగా వర్ధిస్తూ వారిని రానున్న కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత నాదే అని ఖర్గే చెప్పడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో గూడపు సారంగపాణి, ఎక్కటి సంజీవరెడ్డి, అన్నం ప్రవీణ్, మంకు అయిలయ్య, మోత్కూరి శ్రీనివాస్, మురహరి రాజు, దాంసాని తిరుపతి, మూడెత్తుల మల్లేష్, గురుకుంట్ల స్వామి, మ్యాడద తిరుపతి రెడ్డి, భోగం సాయి బొమ్మ శ్రీనివాస్, మారేపల్లి వంశీ, గూడెపు ఓదెలు, రాజబాబు, రెడ్డి సారంగం, పుట్ట రాజు ,ఎండి లాల్ మొహమ్మద్, గడ్డి శ్రీనివాస్, మోటపోతుల స్వామి, ఆరే రమేష్ రెడ్డి ,మూడెడ్ల రమేష్ ,తోడేటి కిషన్, బిజిగిరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆరోగ్యమే.. సమాజ సౌభాగ్యం

**జమ్మికుంటలో ఉచిత మహిళ ఆరోగ్య వికాస్ శిబిరం**
**అమృత ఆస్పత్రి సేవలు అభినందనీయం**





**జమ్మికుంట, జూలై 21 (నినాదం):**
మహిళా ఆరోగ్యమే.. సమాజ సౌభాగ్యమని మహిళలు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం అభివృద్ధిలో ఉంటుందని కరీంనగర్ జిల్లా వికాస తరంగిణి అధ్యక్షులు గౌతం రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలో శ్రీశ్రీశ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళాశాసనంతో వికాస తరంగిణి ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య వికాస్ ఉచిత శిబిరం పట్టణంలోని అమృత ఆస్పత్రిలో నిర్వహించారు. ఈ శిబిరంలో గర్భాశయం ముఖ ద్వారం తోపాటు రొమ్ము పరీక్షలు నిర్వహించారు. దాదాపు మండలంలోని 108 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యవంతంగా ఉండడానికి తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు సూచనలను వికాస తరంగాణి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా వికాస్ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ ఉచిత మహిళ ఆరోగ్య శిబిరం నిర్వహించడానికి మాకు అన్ని విధాల సహకరించిన అమృత ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ ఎలుక దేవేందర్ రెడ్డి కి ఆసుపత్రి సిబ్బందికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చు వీర లింగం, పుల్లూరి ప్రభాకర్ రావు, డింగరి హరికృష్ణ ఆచార్యులు ,పుల్లూరి శ్రీనివాస్, అంతం రాజిరెడ్డి, ఎదులాపురం వెంకటేష్, శీలం శ్రీనివాస్ ,ఏలవేణి సమ్మయ్య మహిళా వికాస్ అధ్యక్షురాలు కర్రె రజిత దేవి ,తోపాటు వైద్యులు మౌనిక పద్మ ,సారిక తదితరులు పాల్గొన్నారు.



## డీఎస్పీ కుటుంబ సభ్యులను
# పరామర్శించిన కొండూరి రవీందర్ రావు

**కరీంనగర్, జూలై 21 (నినాదం) :**
పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డిఎస్పి మహేష్ బాబు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త డిఎస్పి మహేష్ బాబు అకాల మరణం ద్రిగ్భాతికి గురిచేసిందని ఆయన ఆకస్మిక మృతి బాధాకరమని కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్రావు అన్నారు. సోమవారం కరీంనగర్ లోని ఎసిపి మాధవి నివాసానికి చేరుకున్న కొండూరి రవీందర్రావు, కేడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ డిఎస్పి మహేష్ బాబు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఎసిపి మాధవి తో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి కుమార్, అఖిల్ గౌడ్, బ్యాంకు డైరెక్టర్ గూడూరు స్వామి రెడ్డి, జోడు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో
# మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలు




**కరీంనగర్, జులై 21(నినాదం)**
అఖిల భారత కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నగరంలోని ఇందిరా చౌక్ వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా రెండు సార్లు ఎంపి గా గెలవడమే కాకుండా నిబద్ధతకు నిలువుటద్దంగా కాంగ్రెస్ పార్టీ ఎటువంటి ఆటుపోట్లు ఎదుర్కొన్నా విడిచి పెట్టకుండా పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఖర్గే అని నరేందర్ రెడ్డి కొనియాడారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా ఖర్గే పని చేస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.ఖర్గే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సమద్ నవాబ్,కర్ర రాజశేఖర్,జీడి రమేష్,దండి రవీందర్,దన్న సింగ్,నిహాల్ అహ్మద్, వంగల విద్యాసాగర్,షబానా మహమ్మద్, నెల్లి నరేష్,ముల్కల కవిత,చింతల కిషన్ నాగుల సతీష్ ,గంగుల దిలీప్,కాంపెల్లి కీర్తి కుమార్,కొట్టె ప్రభాకర్,మాసూమ్ ఖాన్,ఖలీల్,ఆస్తాపురం తిరుమల,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధుల తోనే గ్రామాల అభివృద్ధి
### మాజీ మేయర్ వై సునీల్ రావు



**కరీంనగర్, జులై 21(నినాదం):** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయమే ఎజెండాగా భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో.. సోమవారం నగరంలోని శుభ మంగళ కన్వెన్షన్ లో పార్టీ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి మాజీ ఎమ్మెల్యే ఎం. ధర్మారావు, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ముఖ్య నాయకులతో కలిసి మాజీ మేయర్ వై.సునీల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ, స్థానిక సంస్థల మీద పెద్దఎత్తున పట్టు సాధించాలన్నారు. ఇందు కొరకు గ్రామ, గ్రామాన ప్రజల్లోకి వెళ్లి ఇంటింటికి కలిసి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిధులతో గ్రామ పంచాయతీలు ఏ విధంగా అభివృద్ధి చెందాయో వివరించా లన్నారు. చేపట్టవలసిన కార్యక్రమాలపై దిశ నిర్దేశం చేశారు.

## కళావైభవాన్ని చాటిన
# అల్ఫోర్స్ నయా సాంస్కృతిక వేడుకలు




**కరీంనగర్, జులై 21(నినాదం):**
విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల చక్కటి ప్రణాళికలను రూపొందించాలని వాటిలో పాల్గొనేందుకు సహకారం అందించడమే కాకుండా తగిన ప్రోత్సహకాలను ఇవ్వాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వినరేందర్ రెడ్డి స్థానిక దేశరాజపల్లెలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో నయా పేరుతో ఏర్పాటు చేసినటువంటి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాల, వావిలాలపల్లిలోని బాలికల జూనియర్ కళాశాల స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు సరస్వతి మాత చిత్రపటానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు కళావైభవాన్ని చాటి చెప్పాలని , కళల పరిరక్షణకై సమయం కేటాయించాలని విద్యార్థులకు తెలియపరచాలని కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రారంభం నాటి నుండి చక్కటి ప్రణాళికల ద్వారా వ్యూహాత్మకంగా, సంచలనాత్మక విజయాలను నమోదు చేస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి నిర్వచనంగా నిలుస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.కార్యక్రమంలో భాగంగా వార్షిక ప్రణాళిక భాగంగా నిర్వహించి నటువంటి పలు పోటీ పరీక్షలలో ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సి పాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో జర్నలిస్టుల ధర్నా, రాస్తారోకో..

**దుర్భాషలాడిన ఎమ్మెల్యే తీరును ఖండిస్తూ**
**నల్ల బ్యాడ్జీలతో నిరసన..**
**క్షమాపణ చెప్పాలని జర్నలిస్టుల డిమాండ్..**
**మంత్రుల పర్యటన కవరేజ్ బహిష్కరణ**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కేంద్రంలో సోమవారం స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఎమ్మెల్యే విలేకరులనుద్దేశించి దుర్భాషలాడిన తీరును ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. వెంటనే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముందు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విలేకరుల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టులు సోమవారం ఏకమై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని తగు నిర్ణయాలను ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ మేరకు జిల్లాలో జరిగిన మంత్రుల పర్యటన కార్యక్రమాలను ముకుమ్మడిగా బహిష్కరించారు. ఎమ్మెల్యే అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తూ స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ ప్రధాన కూడలిలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు రోడ్డు పై బైఠాయించి ప్లకార్డులతో నిరసన తెలుపుతూ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ విలేకరులను ఉద్దేశించి అసభ్యకరంగా మాట్లాడిన స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ధర్నా సందర్భంగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో స్థానిక సిఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తిలు చేరుకొని విలేకరులకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

**జర్నలిస్టులకు పలువురి మద్దతు...**

జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని టీడీపీ రాష్ట్ర నాయకులు ఎస్పీకే సాగర్ డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని, బేషరతుగా జర్నలిస్టులకు ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

రాజకీయ నాయకులు, అధికారులకంటే భిన్నంగా ఎటువంటి ఆశ లేకుండా వేతనాలు లేకుండా ప్రజల సమస్యలను అధికారులు, నాయకుల దృష్టికి తీసుకుపోతున్న జర్నలిస్టులపై స్థానిక ఎమ్మెల్యే మాట్లాడిన తీరు సరికాదన్నారు. అధికారంలోకి రావడానికి మీడియానే కారణమణే విషయాన్ని మరిచిపోవడం విడ్డూరమన్నారు. ఎమ్మెల్యే పదవి కంటే ఎక్కువ సేవ జర్నలిస్టులు చేస్తున్నారనే విషయాన్ని గమనించి తక్షణమే స్థానిక ఎమ్మెల్యే జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలన్నారు. జర్నలిస్ట్ ల నిరసన ధర్నాకు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్ మద్దతు తెలిపారు. ఆయన వెంట నాయకులు మహర్షి, చిరంజీవి, నాగరాజు, అరవింద్ పాల్గొన్నారు.

## తడకమళ్ళ ఎక్స్ రోడ్డులోని పొంటేషన్‌ను తొలగించాలి

**సాదినేని శ్రీనివాసరావు**



**మిర్యాలగూడ జులై 21 (నినాదం):** తడకమళ్ళ ఎక్స్ రోడ్‌లో గల పౌంటేషన్ తక్షణమే తొలగించాలి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు అన్నారు సోమవారం భారతీయ జనతా పార్టీ వన్ టౌన్ మిర్యాలగూడ ఆధ్వ ర్యంలో తడకమళ్ళ క్రాస్ రోడ్ యందు గల ఫౌంటెషన్ నిత్య ం ప్రమాదాలకు నిలయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు . తడకమళ్ళ క్రాస్ రోడ్ నుండి యాదగిరి పల్లి వరకు 100 ఫీట్ల రోడ్డుకు నిధులు మంజూరై సంవత్సరాలు గడుస్తున్న ఈరోజు వరకు కూడా పనులు మొదలు పెట్టలేదు పట్టణంలోని ఈ రోడ్డు 10 వార్డును కలుపుకొని పోతూ పదికి పైగా గ్రామపంచాయతీలు కలుపుకొని పోతూ ముఖ్యమైన దేవాలయాలు ఉంటూ ఎప్పుడు జన సంచారంతో ఉండే ఈ రోడ్డును తక్షణమే పనులు ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ వన్ టౌన్ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రేపాల పురుషోత్తం రెడ్డి ఎడ్ల రమేష్ బట్ట సైదులు అసెంబ్లీ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి కనుమంత రెడ్డి అశోక్ రెడ్డి సీతారాం రెడ్డి చిల్లంచర్ల అబి లక్ష్మణ్ సింగ్ బంటు యాదగిరిబిజెపి మిర్యాలగూడ వన్ టౌన్ అధ్యక్షులు బంటుగిరి ప్రధాన కార్యదర్శులు కొంగరి వెంకటరమణ మూల రాజిరెడ్డి బొట్టు సోములు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నక్క రవి నక్క శీను జానా బాయ్ మొదల అశోక్ ఇటుకల చరణ్ తేజ బంటు పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు రూ.6000 పెన్షన్ ఇవ్వాలి



**మల్హర్ జూలై 21(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండల కేంద్రం మైన తాడిచేర్ల లో వికలాంగులకు 6000 పెన్షన్ ఇవ్వాలని గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల 25వ తారీఖున భూపాలపల్లి జిల్లాకు రాబోతున్నారు కావున వృద్దులు వితంతువులు వికలాంగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మలహార్ రావు మండల అధ్యక్షులు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మల్లవేన రాజేంద్రప్రసాద్ మీసాల లక్ష్మయ్య ఇందారపు సుమన్ రేపాల లింగయ్య కేసారపు రమేష్ రేపాల శరత్ సత్తయ్య శంకరయ్య శశిధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**కాటారం డీఎస్పీ సూర్యనారాయణ**



**మహాదేవపూర్ జులై 21, ( నినాదం):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. సోమవారం పలిమెల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పర్యావరణం బాగుండాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అలాంటప్పుడే పర్యావరణం బాగుండి భవిష్యత్తు తరాలు బాగుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సిఐ రాంచందర్ రావు, పలిమేల ఎస్సై రమేష్, ఆర్ఎస్ఐ వినోద్ తో పాటు సివిల్, టీజీఎస్పీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గోరింటాకు ఉత్సవాలు



**వరంగల్, జులై21 (నినాదం):** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ఎస్ ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు గోరింటాకు మొక్కకు పూజలు నిర్వహించి గోరింటాకు తో ఉత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కొయ్యేడి సనత్ కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గోరింటాకులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని తెలిపారు. గోరింటాకు ఇది చర్మాన్ని చల్లబరుస్తుంది అని శరీరంలో ఉన్న ఇన్ఫెక్షన్లను నివారించడంతో పాటు శరీరంలో ఉన్న వేడిని తగ్గిస్తుంది అని సాంప్రదాయం ప్రకారం ఆషాడ మాసంలో దీనిని మహిళలు శుభకార్యాలకు గోరింటాకు పెట్టుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ కొయ్యడి శిరీష మాట్లాడుతూ పురాణాల ప్రకారం గౌరీదేవి చిన్నతనంలో తన చెలికత్తెలతో కలిసి వనంలో ఆడుతున్న సమయంలో రజస్వల అయ్యిందని ఈ క్రమంలో ఆ రక్తపు చుక్క నేలపై పడడంతో అక్కడ ఓ మొక్క పడుతుంది ఈ విత్తని చూసిన చెలికత్తెలు ఈ విషయాన్ని పర్వత రాజుకు చెప్పగానే రాజు సతీష్ సమేతంగా ఆ మొక్కను చూడడానికి వనానికి చేరుకుంటాడు అంతలోనే ఆ చెట్టు పెరిగి పెద్దయి రాజుతో ఈ విధంగా ఉన్నది నేను సాక్షాత్తు పార్వతీదేవి ఆశీస్సులతో పుట్టుకొచ్చానని నా వలన లోకానికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని చెప్పడం జరిగింది అని పురాణాలు చెబుతున్నాయని వివరించారు. ప్రతిఒక్కరూ గోరంటకు ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. గోరింటాకు విశిష్టత గురించి విద్యార్థులు అందరికీ తెలియజేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ అజ్మీరా సూరయ్య , కళాశాల డైరెక్టర్ కొయ్యడి సరళ కళాశాల లెక్చరర్స్ జాటోతు సునీత, షారోన్ , వరంగంటి శ్వేత, పాలడుగుల సంతోష్ , లయన్ ప్రవీణ్ , బానోతు వెంకటేశ్వర్లు , సునావత్ రమేష్ , శాతరాసి కుమార్ , బాదావత్ దేవ్ సింగ్ , వరంగల్ సందీప్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు



**నల్లగొండ ప్రతినిధి జులై 21 (నినాదం):** అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున్ ఖర్గే పుట్టిన రోజు వేడుకలను సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి క్యాంపు కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. ఏఐసిసి సెక్రెటరీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సంపత్ కుమార్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ కోసం మల్లికార్జున్ ఖర్గే చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ,తిప్పర్తి,కనగల్ మాజీ జెడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య,పాశం రామ్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, నల్లగొండ మాజీ ఎంపీపీ మనిమద్ది సుమన్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప్ రెడ్డి, ఆర్టిఏ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, నల్గొండ పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జూలకంటి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, జూలకంటి శ్రీనివాస్, బొజ్జ శంకర్, అరుణాకర్ రెడ్డి,వంగాల అనిల్ రెడ్డి , జూలకంటి సైదిరెడ్డి, కత్తుల కోటి, దుబ్బ అశోక్ సుందర్, పెరిక వెంకటేశ్వర్లు,చింత యాదగిరి,మామిడి కార్తీక్, గాలి నాగరాజు, పిల్లి రమేష్ యాదవ్, పాదం అనిల్, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎఫ్‌సిఐ రైల్వే ట్రాక్ వద్ద ప్లైఓవర్ నిర్మించాలి

**బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా**
**రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్**



**మిర్యాలగూడ జూలై 21(నినాదం):** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ సమీపంలోని ఎఫ్సిఐ రైల్వే ట్రాక్ వద్ద కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై ప్లైఓవర్ నిర్మించి రాకపోకల అంతరాయాన్ని నివారించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు.సోమవారం ఆయన రైల్వే ట్రాక్ వద్ద జరిగిన అంతరాయం విషయమై మాట్లాడుతూ ఉదయం 10-30గంటలకు మరియు 12 గంటల సమయంలో రెండు సార్లు ట్రాక్ మీదుగా గూడ్స్ వ్యాగన్ వెళ్ళగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు.రెండు సందర్భాల్లోనూ మూడు అత్యవసర అంబులెన్సులు ట్రాక్ ట్రాఫిక్ లో చిక్కుకొని రోగులు ఇబ్బందులకు గురి అయ్యారని చెప్పారు.నిత్యం రద్దీగా వుండే 167 జాతీయ రహదారిపై తక్షణం ప్లైఓవర్ నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు.ట్రాక్ పై రైలు రోడ్డు దాటి సందర్భంలో అర గంట వరకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు.ఇప్పటికైనా రైల్వే అధికారులు,జాతీయ రహదారి నిర్వహణ అధికారులు సమన్వయం చేసుకొని ఎఫ్సిఐ నుండి శ్రీనివాస్ నగర్ వరకు భారీ ప్లైఓవర్ నిర్మించి ట్రాఫిక్ అంతరాయం, అంబులెన్స్ లో వచ్చే రోగులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## సాగర్ నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలి



**మిర్యాలగూడ ఏప్రిల్ 21 ( నినాదం):** సాగర్ ఎడమ కాలువ నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ వానకాలం సీజన్ కొనసాగుతుందని రైతులు నారుమళ్ళు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని రైతులకు అవసరమైన కాంప్లెక్స్, యూరియా అందుబాటులో ఉంచాలని కోరారు. యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీ ధరలకే యూరియా అమ్మకాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే ఎడమకాలవకు సాగు నీటిని విడుదల చేయాలని కోరారు. నీటి విడుదల పై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. గ్రామీణ బ్యాంకుల్లో వెనక్కి వెళ్లిన రుణమాఫీ డబ్బులను తిరిగి రైతులకు ఇప్పించి ఇబ్బందులను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు చౌగాని వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లుట్ల సైదులు, వస్కుల సూర్యం, బిక్షం, సాయన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.

# మురికివాడల గోడు పట్టదా..?





**ఏళ్లుగా అసంపూర్తిగానే రోడ్డు విస్తరణ పనులు**
**స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఇలాఖాలో క్రీడాకారులు**
**ఇబ్బందులు పడటం బాధాకరం**
**బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ యుగంధర్ గౌడ్**

**వనపర్తి ప్రతినిధి, జూలై 21 (నినాదం):** వనపర్తి పట్టణంలో నెలకొన్న పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం వనపర్తి పట్టణంలో భారీగా తరలివచ్చిన స్థానిక ప్రజలతో కలిసి చింతల ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాతబజార్ లోని కాళీకాంబ ఆలయాన్ని దర్శించుకుని జమ్మిచెట్టు నుంచి గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్, రాజీవ్ చౌక్, వివేకానంద చౌరస్తా మీదుగా హాకీ అకాడమీ వరకు సమస్యలు తెలుసుకుంటూ ఉత్సాహంగా వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా రాచాల మీడియాతో మాట్లాడుతూ ఏళ్లుగా అసంపూర్తిగానే రోడ్ల విస్తరణ ప్రక్రియ సాగడం సిగ్గుచేటని, రోడ్ల విస్తరణ పనులు వెంటనే పూర్తి చేసి బాధితులను ఆదుకోవాలన్నారు. కోట్లాది రూపాయల ప్రజా ధనంతో నిర్మించిన టౌన్ హాల్, కందకం దగ్గర నిర్మించిన కూరగాయల మార్కెట్ సముదాయాన్ని, ఇండోర్ స్టేడియాన్ని వెంటనే అందుబాటులోకి తేవాలన్నారు. గాంధీ చౌకులో ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు షెల్టర్, మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. టౌన్ పోలీస్ స్టేషన్ ముందు తవ్విన రోడ్డును వెంటనే పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పాత బస్టాండును త్వరితగతిన నిర్మించి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని ఆర్టీసీ అధికారులను కోరారు. హాకీ అకాడమీలో క్రీడాకారులకు సరైన వసతులు లేవని, గత ఐదేళ్లుగా ఒక్క హాకీ స్టిక్ కూడా ఇవ్వలేదని క్రీడాకారులు రాచాల దృష్టికి తీసుకురాగా...స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ ఇదే జిల్లాకు చెందిన నాయకుడని, తన స్వంత నియోజకవర్గంలో క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కోవడం బాధాకరమని, క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు.ప్రతీ కాలనీకి సీసీ రోడ్లు, శివారు కాలనీల వరకు నల్లా కనెక్షన్లు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో బీసీ బాలుర కళాశాల వసతి గృహం మంజూరు చేసి రూ. 1.5 కోట్లు నిధులు కేటాయించారు కానీ స్థలం కేటాయించలేదు..వెంటనే స్థలం కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పట్టణ అభివృద్ధిపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.ప్రజా సమస్యలపై ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని, వచ్చే స్థానిక పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టి వారిని గెలిపించుకుంటామన్నారు. మార్నింగ్ వాక్ కార్యక్రమానికి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్, వహీద్, రమేష్ సాగర్ తదితర యువ నాయకులు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మదనాపూర్ మండల కన్వీనర్ నరసింహ యాదవ్, ప్రసాద్ గౌడ్, నాగరాజు, నరేందర్ సాగర్ యశ్వంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



**చింతపల్లి, జూలై 21(నినాదం):** మనస్థాపానికి గురై ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బద్దంవారి గూడెంలో సోమవారం జరిగింది. స్థానిక ఎస్సై ఎం.రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం ఆత్మహత్య చేసుకున్న కడారి చంద్రయ్య (55) కుటుంబానికి వారాల రామచంద్రం కుటుంబానికి గత కొన్ని రోజులుగా పొలం పంచాయతీలు నడుస్తుండగా రామచంద్రం అనే మాటలకు తట్టుకోలేక మనస్థాపం చెందిన కడారి చంద్రయ్య మృతి చెందినట్టు మృతుని భార్య కడారి ముత్యాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

# నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించడమే తమ లక్ష్యం

**విజేత డిగ్రీ పీజీ కళాశాలల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ**



**మిర్యాలగూడ జులై 21 (నినాదం):** పట్టభద్రులైన యువత జీవనోపాధి పొందెందుకు తమ వంతు సహకారంగా జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని స్థానిక విజేత డిగ్రీ పీజీ కళాశాలల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ అన్నారు. విజేత కళాశాల క్యాంపస్ లో హేటిరో లేబరేటరీస్ సహకారంతో నిర్వహించిన జాబ్ మేళా లో 73 మంది యువతి యువకులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో ఐటిఐ, బీఎస్సీ కెమిస్ట్రీ ఎంఎస్సీ కెమిస్ట్రీ, బి ఫార్మసీ ఎం ఫార్మసీ చదివిని వారు హాజరుకాగా హేటిరో లేబరేటరీస్ హెచ్ ఆర్ లు ప్రసాద్ ప్రవీణ్ లు ఆన్లైన్ పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించారు. జాబ్ మేళాలో ఎంపికైన 27 మంది అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామని వారు తెలిపారు. సందర్భంగా హేటిరో లేబరేటరీస్ హెచ్ఆర్ లను కళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ అభినందించారు. జాబ్ మేళా కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది ప్రసాద్,మధు, దుర్గయ్యలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల సాధనకై..
# నిరంతర పోరాటం


**టీడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి**



**వనపర్తి ప్రతినిధి, జులై 21(నినాదం):** జర్నలిస్టుల సమస్యల సాధనకై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ అసోసియేషన్ భవనంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తొలి కార్యవర్గ సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి సంఘం ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన హక్కులు, డిమాండ్ల సాధనకు నిర్దిష్ట కార్యాచరణతో సమిష్టిగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారదులుగా ప్రముఖ పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రధాన సమస్యలైన జర్నలిస్టుల జీవిత భీమా, వైద్యం సదుపాయం, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య పొందేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకునేలా సంఘం కృషి చేస్తుందని అన్నారు. సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు భీమా సౌకర్యం, ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం, పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య సేవలను కల్పించేందుకు సంఘం బాధ్యులైన గంగవరం రామకృష్ణారెడ్డి, ముజీబ్, ప్రవీణ్, శాంతి సుజీత్ లను ఇంచార్జీలుగా నియమించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు సహాదేవ్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి.నిరంజన్, ఉపాధ్యక్షులు కుమారస్వామి, శివన్న యాదవ్, బంకల రవి, బాలముకుందం, కోశాధికారి పవన్, సహాయ కార్యదర్శులు శేఖర్, సాయిరాం, విష్ణువర్ధన్ సాగర్, కార్యవర్గ సభ్యులు చెన్నయ్య, వెంకన్నశెట్టి, ముజీబ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడలో విద్యుత్ వినియోగదారుల గ్రీవేన్స్ డే

**డిఈ శ్రీనివాస చారి**



**మిర్యాలగూడ జూలై 21(నినాదం) :** మిర్యాలగూడలో విద్యుత్ సమస్యల విష యంలో మిర్యాలగూడ డివిజన్ ఆవరణలో ఈనెల 25న శుక్రవారం 10 గంటల నుండి రెండు గంటల వరకు సిజిఆర్ ఎఫ్ (కన్స్యూ మర్ గ్రీవెన్స్ రెడ్రా సెల్‌ఫోరం) నిర్వహిం చనున్న ట్లు మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్‌చారి ఒక ప్రాంతంలో తెలిపారు. ఈ సమావేశానికి రామాంజనాయక్ సిజిఎం, మెంబర్ ఫైనాన్స్ వెంకట్ఎన్ కేకే ఇండిపెండెంట్ నెంబర్ కన్స్యూమర్ గ్రీవెన్స్ రేడ్రా సెల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలియజేశారు. సమస్యల పరిష్కారానికి రైతులు, వాణిజ్య, గృహ మరియు ఇతర విద్యుత్తు వినియోగదారులు హాజరయ్యేవారు ఆధార్ కార్డ్ కరెంటు బిల్లుల రసీదులు తీసుకురావాలని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం



**వనపర్తి ప్రతినిధి, జూలై 21 (నినాదం) :** గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామానికి చెందిన వడ్డెమాన్ మశమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్, ఉమ్మడి గోపాల్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మంద సత్యశీలారెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసు కెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి అభయ హస్తం ద్వారా రూ.5వేల ఆర్థిక సహా యాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, ప్రజలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## కలుషితమైన నీరు చేరి చేపలు మృత్యువాత



**మంథని జూలై 21 (నినాదం):** మహోన్నత చరిత్ర కలిగిన మంత్రపురిలో బొక్కల వాగు చెక్ డ్యామ్ నీరు కలుషితమై చేపలు మృత్యువాత పడ్డ సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మంథని మున్సిపల్ పరిధిలోని కలుషిత నీరంతా బొక్కల వాగు చెక్ డ్యామ్ లో కలవడంతో బొక్కల వాగులో ఉన్నటువంటి చేపలు ఒక్కసారిగా మృత్యువాత పడ్డాయి. డ్రైన్ మిల్లుల నుండి వచ్చిన కలుషిత నీరుతో పాటు సింగరేణి కలుషితనీరు బొక్కల వాగులో చేయడంతో భారీ ఎత్తున చేపలు మృత్యువాత పడడంతో మత్స్యకారులు, గంగపుత్ర, ముదిరాజ్ కుల సంఘం నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

## నూతన కమిటీ నియామకం



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 21(నినాదం):** మంచిర్యాల జిల్లా ప్రొఫెషనల్ ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో నామినేషన్ లో భాగంగా ఒకే ఒక నామినేషన్ రావడంతో ఎన్నికలు ఏకగ్రీవమైనట్టు ప్రకటించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు అప్పాసు రాము జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి తిరుపతి జిల్లా కోశాధికారి ముక్కెర శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## భారీ వర్షానికి నేలకొరిగిన చెట్టు



**ఆసిఫాబాద్, జూలై 21 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని రురీ గ్రామంలో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి చెట్టు ప్రధాన రహదారి పై విరిగి పడింది. దీంతో ఆదిలాబాద్ ఆసిఫాబాద్ వెళ్లే వాహనాల రాకపోకలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. స్థానికులతో కలిసి వాహనదారులు చెట్టును తొలగించి. రాకపోకలను కొనసాగించారు.

# బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం

**-బిఆర్ఎస్వి నాయకులు**



**చెన్నూరు జూలై 21 ( నినాదం న్యూస్ )** చెన్నూరు నియోజకవర్గం బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం గోదావరిలో తెలంగాణ వాటను వదులుకునే ప్రసక్తే లేదు (బీ ఆర్ ఎస్ వి) (బి ఆర్ ఎస్ వి) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రవణ్ మాట్లాడుతూ చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్రమైన ద్రోహం బనకచర్ల ద్రోహాన్ని బద్దలు కొట్టి ఆంధ్రప్రదేశ్ జలదోపిడిని అడ్డుకుని తీరుతాం సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్ వలన తెలంగాణకు జరిగే అన్యాయాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమం లో భాగంగా ఈరోజు చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలోని ఏం జే పి కళాశాల హాస్టల్ లో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన (బి ఆర్ఎస్ వి) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి జలాలను రాయల సీమకు తరలించడం కోసం ఏపీ నిర్మించ తలపెట్టిన అక్రమ ప్రాజెక్టే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టు పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతు ఈనాడు తెలంగాణ రాష్ట్రము యొక్క నీళ్లను ఆంధ్ర కు దోచిపెట్టడానికి సిద్ధంగా ఉన్న రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందాలకు చరమగీతం పాడాలని అన్నారు అదేవిధంగా విద్యార్థులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడం దుర్మార్గం. ఇంత వరకు స్కాలర్షిప్ ఇవ్వలేదు. విద్యార్థులకు ఇస్తామన్న ఐదు లక్షల విద్యా భరోసా కార్డు ఇవ్వలేదు. విద్యార్థినిలకు స్కూటీలు ఇవ్వలేదు. మరియు అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని తీవ్రమైన మోసం చేసినటువంటి మోసకారి రేవంత్ రెడ్డి. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థులు పది పాస్ అయితే 10 వేలు, ఇంటర్మీడియట్ పాస్ అయితే 15 వేలు, డిగ్రీ పాస్ అయితే 25 వేలు , పీజీ పాస్ అయితే లక్ష, ఎం ఫిల్, పిహెచ్డి పూర్తిచేస్తే 5 లక్షల రూపాయలు ఇస్తాను ఘోరంగా మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ 6 గారంటీలను, 420 హామీలను తుంగ్లో పాతిపెట్టి ఈనాడు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, బిజెపి ప్రభుత్వంతో అంటకాగుతూ పదవిని కాపాడు కుంటున్న టువంటి మోసకారి రేవంత్ రెడ్డి. తక్షణమే గోదావరి బనకచర్ల లింకు ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ..లేని పక్షంలో భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ లక్ష మంది విద్యార్థులతో రేవంత్ ప్రభుత్వాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్వి చెన్నూరు పట్టణ అధ్యక్షులు యండి నయాజ్, సీనియర్ నాయకులు అసంపెల్లి సంపత్, ప్రశాంత్ రెడ్డి, నక్క తిరుపతి, ,కమటం మహేందర్,అజయ్,రాజు కుమార్, ఈరడి రాజ్ కుమార్ యాదవ్, బొమ్మిడి రాజేశ్, కంటం మనోహర్, ప్రశాంత్ రెడ్డి,తిరుపతి సురేష్, చాకినారపు అజయ్ పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 49 రద్దు హర్షణీయం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 21(నినాదం):** జీవో నెంబర్ 49 ను రద్దు చేసిన సందర్భంగా సోమవారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర సచివాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ టైగర్ జోన్ పేరిట గతంలో అమలు చేసిన జీవో నెంబర్ 49 ను రద్దు చేస్తున్నట్టు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవడం జరిగిందని ఇందుకు ఆదివాసుల పక్షాన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందనీ, త్వరలోనే బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ఆమోదం పొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాలుగు జెడ్పీ చైర్మన్ పదవులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు మరియు స్థానిక సంస్థలన్నీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. జీవో నెంబర్ 49 రద్దుకు సహకరించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ ,మాజీ ఎంపీ సోయం బాపు రావు ,ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు ,ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ పరిచయ వేదిక విజయవంతం



**పెద్దపల్లి, జూలై20(నినాదం)** జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత విశ్వబ్రాహ్మణ పరిచయ వేదిక విజయవంతం అయ్యిందని జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు రంగం శ్రీనివాస్, శ్రీరామోజు రాజు తెలిపారు. శ్రీశ్రీశ్రీ విశ్వకర్మ చిత్రపటానికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆ సంఘం ముఖ్య సలహాదారులు కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న) మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయ వేదికకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లాల చెందిన విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులతో పాటు మహారాష్ట్రకు చెందిన విశ్వబ్రాహ్మణులు కూడా హాజరు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయ వేదికకు సుమారు 250 మంది అబ్బాయిల కుటుంబాలు హాజరు కాగా సుమారు వందమంది అమ్మాయిలకు సంబంధించిన కుటుంబాలు హాజరై పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన వేద పండితులు, వేద పాఠశాల నిర్వాహకులు బ్రహ్మశ్రీ పుత్తోజు వీరబ్రహ్మం మాట్లాడుతూ వివాహ సమయంలో స్వర్ణకారులు చేసిన పుస్తె మట్టెలు ఎందుకు ధరించాలి, వాటి ప్రాముఖ్యత అన్న విషయాన్ని క్లుప్తంగా వివరించారు. అలాగే వివాహ సమయంలో సుముహూర్తం ఎలా నిర్ణయిస్తారు వాటి ఫలితాల గురించి వివాహ పరిచయ వేదికకు వచ్చిన కుటుంబ సభ్యులకు అవగాహన చేశారు. విశ్వబ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదికకు హాజరైన కుటుంబ సభ్యులకు జిల్లా స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన హిందూ సాంప్రదాయబద్ధమైన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. జిల్లా స్వర్ణకార సంఘ కోశాధికారి కనపర్తి భాస్కర చారి, జిల్లా మాజీ అధ్యక్షులు మడుపు రాంచర్య, శ్రీరామోజు సత్యనారాయణ, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు వెలుగోటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విజయగిరి వెంకటేష్, రామగుండం అధ్యక్షులు కొండపర్తి నరహరి, ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్ పాల్గొన్నారు.

# చెలికల పద్మజాకి ఘన సన్మానం



**గోదావరిఖని జూలై 21 (నినాదం):** గోదావరి ఖని స్థానిక ఆద్య ఫంక్షన్ హాల్ గోదావరిఖని అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు కొత్తగా నియమి తులైన చెలికల పద్మజాని సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సీనియర్ న్యాయవాది గుడి కందుల భూమయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుడి కందుల భూమ య్య మాట్లాడుతూ కోర్టుకు మొట్టమొదటి మహి ళా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు గా బాధ్య తలు నిర్వర్తించి ఇప్పుడు మరల తొలి మహిళ గా గోదావరిఖని సబ్ కోర్ట్ కి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నియమించ బడిన చెలికల పద్మజని న్యాయవాదులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది భూమయ్యతో పాటు పెద్దెల్లి ప్రకాష్, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు, చెలికల పద్మజ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వర్తించిన న్యా యవాదులకు, తన పోస్టుకు సహకారం అందించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబుకి స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కి, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మరియు సీనియర్ న్యాయ వాది పెద్దెల్లి ప్రకాష్ కి న్యాయవాది భూమయ్య కి పాల్గొన్న న్యాయవాదులు అందరికీ కూడా ధన్య వాదాలు తెలియజేశారు. బాధిత కుటుంబాలకు న్యాయపరంగా సహాయ సహకారాలు అందిస్తూ తన బాధ్యతను బాధ్యత యుతంగా చేస్తానని అన్నారు.

## ఉత్తమ సామాజిక కార్యకర్త పురస్కారం అందుకున్న సదయ్య



**సుల్తానాబాద్,జూలై 21 (నినాదం):** ఉత్తమ సామాజిక కార్యకర్త పురస్కారం డాక్టర్ ఏగో లపు సదయ్య గౌ డ్ అందుకున్నారు. ఏగోల పు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత 21 సంవత్సరాల నుండి చే స్తున్న సేవాకార్య క్రమాలకుగాను కరోనా విపత్కర సమయంలో చేసిన సేవలను గుర్తించి సోమవారం హైదరాబాద్ లో ఆగం నాగేంద్ర యాదవ్ రామ్స్ ప్లాజలో హెలి ప్రిన్స్ ఫౌండే షన్ కే బి ఏస్ మాతృదేవోభ చారిట బుల్ ట్రస్టు అధ్యక్షులు కొమ్ము ప్రవీణ్ కుమార్ ఆ ధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిధుల చేతుల మీదుగా ఏగోలపు కు మార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపుసదయ్య గౌడ్ కి ఉత్తమ సామాజిక కార్య కర్త పురస్కారం, ప్రశంస పత్రం ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవలను గుర్తించి ఈ పురస్కారా నికి ఎంపిక చేసిన హెలీ ప్రిన్స్ ,కే బి ఎస్ మాతృదే వోభ చారిటబుల్ ట్రస్టు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గాయత్రి కళాశాలలో బోనాల పండుగ వేడుకలు





**పెద్దపల్లి, జూలై 21నినాదం :** పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళా శాలలో సోమవారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బోనాల పండుగను పురస్కరించుకొని,మహిళలు గోరింటాకు సంబ రాలు జరుపు కున్నారు. ఉపాధ్యాయురాలు నాక్ కోఆర్డినేటర్ శారద బోనం ఎత్తుకొని తోటి ఉపాధ్యాయురాలతో కలిసి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించి నైవేద్యం సమర్పించా రు. ఈ కార్యక్రమంలో గాయత్రి కళాశాల కరస్పాండెంట్ అల్లంకి రజిని శ్రీనివాస్, మాట్లాడుతూ కాకతీయ కాలం నాటి నుంచి ఈ బోనాల పండగ ఉండేదని శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ పండుగని తెలియజేశారు.ఆషాడ మాసంలో అమ్మవారు పుట్టింటికి వస్తారని,తమ తల్లిగా, ఆడబిడ్డగా పిండి వంటలు, నైవేద్యం కొత్త కుండలో వండి అమ్మవారికి బోనం అనగా భోజనం సమర్పిస్తారని తెలిపారు.ఆషాడంలో వచ్చే వ్యాధులైన కలరా,ప్లేగు,మసూచి ప్రకృతి బీభత్సాలు రాకూడదని, వర్షాలు కురవాలని, పాడిపంటలు వృద్ధి చెందాలని సిరిసంపదలు కలగాలని మన తెలంగాణ ప్రాంతంలో అమ్మ వారిని కొలిచే గొప్ప పండుగ అని కొనియాడారు.మొదట హైదరాబాద్ లోని గోల్కొండ కోటలో మహంకాళి అమ్మవారిగా,తరువాత సికింద్రాబాద్ లో ఉజ్జయిని మహంకాళి అమ్మవారిగా,వివిధ ప్రాంతాలలో ఈ పండుగ ప్రారంభమవుతుందని తెలిపారు.విద్యా ర్థులు సాంప్రదాయ దుస్తులతో ఆటపాటలతో అలరించారు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనురాగాలకు ఆప్యాయతకు ప్రతిరూపమే స్నేహబంధం



**సుల్తానాబాద్, జూలై 21(నినాదం):** అనురాగాలకు ఆప్యాయత కు ప్రతిరూపమే బాల్యంనాటి స్నేహబంధమనిదూళికట్ట1994బి95 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యా ర్థులు అన్నారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంధూళికట్ట జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1994-95 విద్య సంవత్సరం చదు వుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థుల 30 సం వత్సరాలుపూర్తయిన సందర్భంగా ఆత్మీయ సమ్మే ళనాన్ని ఆత్మీయ అనురాగాలతో ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు గురువు లను ఘనంగా సన్మానించి స్కూల్లో చదువుకున్న రోజుల్లో మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు, శంకరయ్య, సత్యనారాయ ణ, రాజయ్య, మనోహర్ రెడ్డి ,శ్రీనివాస్, ప్రేమ్ సా గర్, దేవయ్య, లక్ష్మీనారాయణ, దత్తాత్రేయ, తోపా ట పూర్వ విద్యార్థులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, లాలయ్య గౌడ్,రమేష్ కుమారస్వామి, శ్రీనివాసరావు, సత్యనారాయణరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన కనగర్తి స్కూల్ విద్యార్థులు

**ఓదెల ఎంఈవో వై.రమేష్ అభినందించిన హెచ్ఎం రమేష్**



**సుల్తానాబాద్, జూలై 21(నినాదం):** రాష్ట్ర స్థాయి క్రీడలకు కనగర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లు ఎంపికయ్యారని ఓదెల మండల విద్యాధికారి వై. రమే ష్ తెలిపారు.సోమవారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలలో దాసరి పద్మ హనుమయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అక్షయ్,అజయ్కుమార్, రిషి, చరణ్ వర్షిత, అక్షర ఈ ఐదుగురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారు. ఈ క్రీడాకారులు 25 26 27 తేదీలలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి ఎం పికైన క్రీడాకారులను పిడి విష్ణు, పాఠశాల సిబ్బం ది, కనపర్తి గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## టీయూడబ్ల్యూజే ఎథిక్స్ కమిటీ జిల్లా కన్వీనర్గా పోతరాజు సమ్మయ్య



**మంథని, జూలై 21 (నినాదం):** తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) పెద్దపల్లి జిల్లా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా మంథని కి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పోతరాజు సమ్మయ్యను నియమిస్తూ టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు మల్లావర్జుల వంశీ, ప్రధాన కార్యదర్శి నారాయ ణదాసు అశోక్ కుమార్ లు సోమవారం ప్రకటించారు. జిల్లా కో-కన్వీనర్లుగా కేఎస్ వాసు, సిపెల్లి రాజేశం, మేకల మల్లేశం పందిళ్ల శాం సుందర్ లను నియమించారు. ఈ సందర్భంగా పోతరాజు సమ్మయ్య మాట్లాడుతూ.. జర్నలి జాన్ని, జిల్లా యూనియన్ ను బలోపేతం చేయడంతో పాటు సభ్యుల సంక్షేమం, అభివృద్ధి కోసం జిల్లా, రాష్ట్ర నాయకత్వంతో కలిసి కృషి చేస్తామన్నారు. యూనియన్ లో తన కృషిని గుర్తించి జిల్లా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా నియమించినందుకు ఐజేయు ఈసీ మెంబర్ నగునూరి శేఖర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్య క్షుడు బుర్ర సంపత్ కుమార్, జిల్లా యూనియన్ అధ్యక్షుడు మల్లావర్జుల వంశీ, ప్రధాన కార్యదర్శి నారాయ ణదాసు అశోక్ కు మార్, జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియ జేశారు. పోతరాజు సమ్మ య్య నియామకం పట్ల మంథని ప్రెస్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## కొమురం భీం లా పోరాడుతాం

**మంచిర్యాల ప్రతినిధి, జూలై 21 (నినాదం):** జీవో 49 రద్దు చెయ్యక పోతే బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలకు కొమురం భీం లాగా పోరాటంతో సమదానం చెబుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకే రవి పేర్కొన్నారు. జీవో రద్దు చేయాలని సోమవారం చేపట్టిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఏజెన్సీ బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ అధ్వర్యంలో నిరసన జీవో కాఫీల ధగ్నం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ,మోడీ ప్రభుత్వం ఆదివాసీలను, పేదలను లక్ష్యంగా చేసుకొని వారి జీవితాలతో చెలగాటం అడుతుందనీ , కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో 49 తీసుకు వచ్చి మోడీ ఎజెండాను అమ లు చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల ఆదివా సీలు,పేదలు తాము నివసిస్తున్న 339 గ్రామా లను,3 లక్షల ఎకరాల భూమినీ కోల్పోవడం జరుగుతుందని, అడవులను,భూములను కా ర్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల, పేదలపై యు ద్ధం ప్రకటించడం జరిగిందన్నారు. కొమురం భీం,రాంజీ గోండు పోరాటాలు చూడవలసి వస్తుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయ కులు గౌమసా ప్రకాష్, దుంపల రంజిత్ కుమార్, దూలం శ్రీనివాస్ పాయిరాల రాము లు, దాగం శ్రీకాంత్, రత్నవేణి,కావ్య శ్రీ,నిర్మల, రామ్ చరణ్,దినేష్,రాజ్ కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బంద్ విజయవంతం





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 21(నినాదం):** జీవో నెంబర్ 49 కి వ్యతిరేకంగా సోమవారం వ్యాపారస్తులు, ప్రజలు స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ పాటించి మద్దతు తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో సహా జిల్లాలోని వివిధ మండల కేంద్రాలలో ప్రజలు బంద్ పాటించి సంపూర్ణ మద్దతు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో నుంచి బస్సులు బయటకు రాకుండా తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవా విజయ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. జై ఆదివాసి నినాదాలతో హోరెత్తించారు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 49 ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాగజ్ నగర్ పట్టణంలో సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఆధ్వర్యంలో వ్యాపారస్తులు, వివిధ సంఘాల నాయకులు, భాజపా కార్యకర్తలు బందు పాటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ జీవో నంబర్.49 ను అమలు చేస్తే కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధి పూర్తిగా కుంటుపడి, యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం జీవో నంబర్ 49ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాను నిరవధిక నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. అనంతరం వ్యాపారస్తులతో కలిసి మార్కెట్ ప్రధాన వీధుల గుండా జీవో నెంబర్ 49కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పాదయాత్ర చేశారు.జిల్లా కేంద్రంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవా విజయ్ మాట్లాడుతూ కన్జర్వేషన్ కారిడార్ పేరిట ఆసిఫాబాద్ జిల్లాలో తీసుకు వచ్చిన జీవో నెంబర్ 49 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల అస్తిత్వాన్ని దెబ్బ తీసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, దహెగాం భాజపా మండల అధ్యక్షులు దామోదర్, మాజీ కౌన్సిలర్ సింధం శ్రీనివాస్, మాజీ ఎంపిపి కొప్పుల శంకర్, పోలాడి హనుమంత్ రావు, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు చిప్పకుర్తి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ తిరుపతి, మాజీ సర్పంచ్ ధోతుల శ్రీనివాస్, పిర్సింగుల తిరుపతి, రఘు, చేరాల శ్రీనివాస్, సంతోష్ ఠాకూర్, సౌరబ్, కుమార స్వామి, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# కన్నీటిని మిగిల్చిన పిడుగుపాటు



**మంథని జూలై 21( నినాదం):** పిడుగుపాటు కన్నీటిని మిగిల్చిన సంఘటన మంథని మండలం సిరిపురం గ్రా మంలో చోటుచేసుకుంది. సోమవారం సిరిపురం గ్రామానికి చెందిన పుట్ట పోచయ్య అనే గొర్ల కాపరి తన గొర్రెలను మేపడానికి గోదావరి తీర ప్రాంతాన్ని వెళ్ళాడు. హుటాహుటిన ఒకటేసారి పిడుగు వేయడంతో అక్కడికక్కడే 30 గొర్రెలు మృతి చెందాయి. త్రుటిలో కాపరి పోచయ్య ప్రాణాలతో బయటపడ్డాడు. గోదావరి ఒడ్డుకు గొర్రెలను మేపడానికి వెళ్లగా సాయంత్రం 5 గంటల సమయం లో ఒకే సారి పెద్ద శబ్దంతో గొర్ల మంద పైన పిడుగు పడటంతో 30 గోర్లు అక్కడికి అక్కడే మృతి చెందాయి. అక్కడే ఉన్న గొర్ల కాపరి పుట్ట పోచయ్య కళ్ళు ఒకే సారి మూతలు పడి స్పృహ కోలిపోయారు. అక్కడే ఉన్న గొర్లు మేపుతున్న మరో గొర్ల కాపరి గంగయ్య వెంటనే వారి కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు వెళ్ళి వెంటనే పుట్ట పోచయ్యను హాస్పిటల్ కి తరలించారు.ప్రభుత్వం వెంటనే పిడుగు పాటుకు గురై 30 గొర్రె ల మృతి తో దాదాపు రూ. 3 లక్షల పైగ నష్టం జరిగిందని, అ గొర్రెల కాపరి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకొని నష్టం పరిహారం చెల్లించాలని గ్రామస్తులు, యాదవ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

## నరకానికి నకలు పత్తిపాక రోడ్డు



**ధర్మారం జూలై 21 (నినాదం)** పత్తిపాక ఎక్స్ రోడ్ నుండి ల్యగలమర్రి వరకు దాదాపు 7 కిలోమీటర్లు దూరం ఉన్న ఈ రోడ్డు గుంతల మయమై వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వర్షం పడ్డ రోజులలో ఈ బాధలు రెట్టింపు అవుతున్నాయి అందులో ఎక్స్ రోడ్ వద్ద బ్రాండ్ షాపు ఉండడంతో ఈ షాపు వద్దకు ఎల్లాపూర్, నామాపూర్ , కీతులాటపల్లె, నర్సింగాపూర్ పత్తిపాక లో గల మద్యం ప్రియులు, మద్యం సేవించడానికి బ్రాండ్ షాప్ వద్దకు వెళుతున్న క్రమంలో ఈ రోడ్డుకు రద్దీ పెరిగింది. దాదాపుగా ఈ రోడ్డుపైన నెలకొక ప్రమాదం జరుగుతూనే ఉంది ఈనెల 18 రోజు రాత్రి లంబడి తండా పత్తిపాక, పత్తిపాక నర్సింగాపూర్ గ్రామాల మధ్య రెండు ప్రమాదాలు జరిగి గాయాలతో నలుగురు వ్యక్తులు గాయాలతోబయటపడ్డారు. ఇప్పటికైనా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించి, వెంటనే ఈ రోడ్డును డబుల్ రోడ్డు వేయాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మరియు పత్తిపాక గ్రామస్తులు కోరుతున్నారు.

# సర్క్యులర్లను లెక్కచేయని సింగరేణి యాజమాన్యం

**నస్పూర్ జులై 21(నినాదం):** సింగరేణిలో ఆర్జీ-2, ఆర్జీ 1 గనుల్లో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాస్ రామ్మూర్తి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ జావిద్ పాషా, బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న కొమరయ్య లను సింగరేణి యాజమాన్యం బదిలీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి యాజమాన్యం వీరిని సుదూర ప్రాంతాలైన మణుగూరు మరియు ఇల్లందు ఏరియాలకు అక్రమంగా బదిలీ చేయడం అన్యాయం అన్నారు. వీరు సంస్థ యొక్క నియమ నిబంధనలకు లోబడి ఉత్పత్తి ఉత్పాదకతకు ఎంతగానో తోడ్పాటు కలిగించి క్రియాశీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు.

మదాసు రామ్మూర్తి 13 నెలలు మిగులు సర్వీస్, కొమురయ్య కేవలం ఎనిమిది నెలల మిగులు సర్వీస్ మాత్రమే ఉన్నదని వాస్తవానికి రెండు సంవత్సరాల మిగులు సర్వీసు ఉన్న వారిని పని చేస్తున్న ఏరియా నుండి ఎక్కడికి కూడా బదిలీ చేయకూడదని చట్టాలు చెబుతున్న సింగరేణి యాజమాన్యం మాత్రం చట్టాలను సర్క్యులర్లను లెక్కచేయకుండా కేవలం రాష్ట్ర ప్రభు త్వము దాని అనుబంధ కార్మిక సంఘం తెలం గాణ బొగ్గు గని కార్మిక సంఘానికి కార్మికుల్లో వస్తున్న ఆదరణను ఓర్వలేక మరియు సంఘం ఎదుగుదలను జీర్ణించుకోలేక సింగరేణి యాజ మాన్యం పై ఒత్తిడి పెంచి ఈ అక్రమ బదిలీలు చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. అదేవిధంగా సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగింది అని అనటానికి ఇది ఒక మంచి ఉదాహరణ అని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం ముగ్గురు ఉద్యోగుల అక్రమ బదిలీలను నిలిపివేయాలని లేని యెడల సింగరేణి ఉద్యోగులు మరియు కలిసొచ్చే కార్మిక సంఘాలను కలుపుకొని ఫిట్ స్థాయి నుండి కార్పొరేట్ స్థాయి వరకు దశల వారి పోరాటాలు సిద్ధం చేస్తామని హెచ్చరించారు.

# పురుగుల అన్నం తిని విద్యార్థులకు అవస్థలు



**మంచిర్యాల ప్రతినిధి, జులై 21(నినాదం):** పురుగుల అన్నం తినడం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణం, సాయికుంటలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయిన చిన్నారులను ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం ఆశ్రమ పాఠశాలలో పురుగుల అన్నం తినడంతో 8వ తరగతి చదువుతున్న తరుణి ,ఆరో తరగతి చదువుతున్న అలకనంద రేవతి విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారని పేర్కొన్నారు.నాలుగు రోజులుగా విద్యార్థినిలు అవస్థకు గురైన కూడా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవడంతో పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ గారి పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో ఆగమైపోతున్నదని అన్నారు.కసీఆర్ హయాంలో గిరిజన,గురుకుల పాఠశాలలు అంటే ఒక బ్రాండ్,గిరిజన, గురుకుల పాఠశాలలో సీట్ల కోసం మంత్రులు, ఎమ్మెల్యేలతో పిల్లల తల్లిదండ్రులు సిఫారసులు చేయించినా అప్పట్లో సీటు దొరకని పరిస్థితి కానీ ఇప్పుడు పరిస్థితి లేద న్నారు.

# మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్

**ట్రయిల్ రన్ ఈనెల 24 న నిర్వహించాలి**
**నేషనల్ హైవే ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు మార్పు చేయాలి**
**వెలుగుమట్ల అర్బన్ పార్కు లో సాగునీటి పైప్ లైన్ వేయాలి**
**ఇళ్ళు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి**
**అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల**



**ఖమ్మం,జులై 21(నినాదం):** ఖమ్మం నియోజవర్గ పనిలోని రఘునాధపాలెం మండలంలోని చెరువులన్నింటిని ఈనెల 24వ తేదీన ట్రయల్ రన్ వేసి చెరువులు నీటితో నింపే లా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న పనులన్నీటిని సత్వరమే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద సబ్ స్టేషన్ నిర్మాణం కోసం యన్.పి.డి.సి.యల్ సిఎండి వరుణ్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ అడ్వైజర్ శ్రీ పెంటా రెడ్డి గారితో మాట్లాడి ఈనెల 24వ తారీఖున ట్రయిల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పై కోడుమూరు గ్రామం వద్ద ఉన్న హై టెన్షన్ లైన్ ను తక్షణమే మార్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో డైరెక్టర్ లతా వినోదకు సూచించారు. నేషనల్ హైవే మరియు ట్రాన్స్కో అధికారులు సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో వన్యప్రాణులకు త్రాగు నీరు మరియు నర్సరీ మొక్కలకు నీటిని అందించేందుకు కొద మూరు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు పైప్ లైన్లు వేసే లా చర్యలు తీసుకోవాలని. ఆ డిజైన్లను డీఎఫ్ఓ తో సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు. ఖమ్మం నగర సుందరీకరణ కోసం రహదారులను విస్తరించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. వ్యవసా య మార్కెట్ యార్డు చుట్టూ రహదారుల విస్తరణను వ్యక్తిగతంగా పరిశీలించి ఎవరినైనా గృహాలు కోల్పోతే వారికి డబల్ బెడ్రూం ఇల్లులు కానీ ఇందిరమ్మ ఇల్లు కానీ కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు అదేవిధంగా మాస్టర్ ప్లాన్ ను సత్వరమే ఆమోదం పొందేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరినారు.

# నాటి నేత్ర... ఇక మల్టీ సేవల వేద






**తండ్రి బాటలో పయనం**
**మెరుగైన సేవే వెంకట సాయి లక్ష్యం**
**అట్టహాసంగా 'వేద' ఆస్పత్రి ప్రారంభం**
**నాన్యమైన వైద్యమే తమ విధానం : సాయి నేత్ర దంపతులు**

**జమ్మికుంట, జులై 21 (నినాదం):** కంటి, చెవి, ముక్కు, గొంతు వైద్య సేవల నిమిత్తం జమ్మికుంట పట్టణ, మండల పరిసర ప్రాంతాల ప్రజలు ఇక సుదూర ప్రాంతా లైన కరీంనగర్, హనుమకొండ, వరంగల్ కు వెళ్లాల్సిన అవసరం లేదు. జమ్మికుంట పట్టణంలోనే కంటి, చెవి, ముక్కు, గొంతు సేవలను 'వేద' ఆస్పత్రిలో అందించనున్నారు. జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డు ఎస్బీఐ బ్యాంకు సమీపాన 'వేద' కంటి, చెవి ముక్కు గొంతు ఆస్పత్రిని సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) హుజురాబాద్, జమ్మికుంట శాఖ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్, కార్యదర్శి డాక్టర్ ఊడుగుల సురేష్, సీనియర్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. సదరు హాస్పిటల్ లో కంటి, చెవి, ముక్కు , గొంతు వైద్య సేవలను ఎంబీబీఎస్, ఎంఎస్ ఆప్తమాలజీ డాక్టర్ టి. వెంకట సాయి నేత్ర, ఎంబీబీఎస్, ఎంఎస్ ఈఎన్‌టీ డాక్టర్ ఎస్ నిఖిత అందించనున్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. కంటి, చెవి, ముక్కు, గొంత వైద్య సేవల నిమిత్తం జమ్మికుంట ప్రాంత పరిసరాల ప్రజలు సుదూర ప్రాంతాలైన కరీంనగర్, హన్మకొండ, వరంగల్ వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. జమ్మి కుంట పట్టణంలోనే 24 గంటలు చెవి, ముక్కు, గొంతు వైద్య సేవలను 'వేద' ఆస్పత్రిలో అందిస్తారని తెలిపారు. ఆధునిక ఎండోస్కోపి పరికరాలతో పిల్లలకు సేవలను ప్రత్యేకంగా అందిస్తారని వెల్లడించారు. టెంపనోప్లాస్టి, ఎండో డీసీఆర్, ఎఫ్ఈఎస్ఎస్ తో పాటు అత్యాధునిక వైద్య సేవలను అం దించనున్నట్టు 'వేద' ఆస్పత్రి నిర్వాహకులు పేర్కొన్నారు.

## మెరుగైన వైద్య సేవలే లక్ష్యం...

గత కొద్ది సంవత్సరాలుగా జమ్మికుంట ప్రాంత వాసులకు మెరుగైన కంటి వైద్య సేవలను నయన ఐకేర్ ఆస్పత్రి ద్వారా డాక్టర్ తిరునహరి సురేశ్ బాబు అందిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన తనయుడు వెంకటసాయి నేత్ర 'వేద' ఆస్పత్రి ద్వారా వైద్యులుగా సేవామార్గం లోకి రావడం పట్ల పలువురు పట్టణ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. తండ్రి బాటలో తనయుడు వైద్యుడిగా ముందుకెళ్లాలని, చక్కటి పేరు సంపాదించాలని, ప్రజలకు మెరుగైన సేవలందించాలని పలువురు ఆకాంక్షించారు. జమ్మికుంట ప్రాంత ప్రజలకు మెరుగైన చెవి, ముక్కు, గొంతు, కంటి వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని డాక్టర్ టి. వెంకట సాయి నేత్ర-నిఖిత దంపతులు వెల్లడించారు. ఆసుపత్రి ప్రారంభోత్సవానికి వచ్చి మమ్మల్ని ఆశీర్వదించిన డాక్టర్లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మీ అందరి సహకారంతో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజలకు సేవ చేస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులతోపాటు నిత్య యోగ సాధన సెంటర్ సభ్యులు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**ఉచితాలు తగ్గించి ప్రజలకు ఉపాధి కల్పించే విధానాన్ని**

# రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించాలి

**శాసనమండలి గుత్తా సుఖేందర్ రెడ్డి**



**నలగొండ ప్రతినిధి జులై 21 ( నినాదం) :** స్టాలు తగ్గించి ప్రజలకు ఉపాధి కల్పించే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించాలని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు సోమవారం నల్లగొండలోని మండలి చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఉచితలను నియంత్రించాలని ఆయన సూచించారు. వానాకాలం సీజన్ కు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు కు ముందుగానే నీటి విడుదల చేయడం రైతులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మంత్రికి ధన్యవాదా లు తెలిపారు.రాజకీయ నాయకులు వాడే బాష చాలా ఘోరంగా ఉంది. ప్రతిపక్ష, అధికార పక్షాలుతప్పుడు బాషను వాడి ప్రజల ఈసడింపు కు గురి కావొద్దు. రాజ్యాంగ పదవులను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది.ఎన్నికలలో వేల కోట్లు డబ్బులు ఖర్చుపెడుతున్నారు.దింతో అన్ని రాష్ట్రాల్లో అవినీతి పెరిగిపోతుంది.తెలంగాణ లో ఇతర రాష్ట్రాల వ్యక్తులు అన్ని పనులలో ఎక్కువగా ఉన్నారు. వ్యవసాయ కూలీలు కూడా భీహార్ లాంటి రాష్ట్రాల తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు .ప్రభుత్వం వైపుకు పథకాల కోసం ప్రజలు ఎదురుచూసే పరిస్థితి దుస్థితికి ప్రజల వచ్చారని ఆయన అన్నారు. ఎవరు ఏమి తీసుకోబోలేమని ప్రజలకు మనం చేసే మంచే మిగిలిపోతుందని జయలలిత, రాజశేఖర్ రెడ్డి లాంటి వాళ్లు ఎం తీసుకుపోలేదు.ఎన్నికల సంఘం,సుప్రీం కోర్టు, కేంద్రం అవినీతిపై దృష్టి సారించాలి. ఎన్నికల్లో ఖర్చు చేసి విషయంలో కఠిన నిర్ణయం తీసుకోవాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మద్రాస్ కు నీళ్లు తీసుకుపోవడానికి ప్రాజెక్ట్ ల అనుసంధానం జరిగింది. ఇచ్చంపల్లి నుండి నాగార్జున సాగర్ కు నీళ్లు వస్తే తెలంగాణ కు మేలు జరుగుతుంది.బనకచర్ల ప్రాజెక్ట్ ను తెలంగాణ గట్టిగా వ్యతిరేకిస్తుంది. బనకచర్ల ద్వారా తెలంగాణ కి నష్టం జరుగుతుంది తీన్మార్ మల్లన్న,కల్వ కుంట్ల కవిత పిర్యాదులు నాకు అందాయి. ఇద్దరు ఎమ్మెల్సీల వ్యవహారం నాకు బాధను కలిగించింది చట్టపరంగా నా కర్తవ్యాన్ని నేను నిర్వహిస్తాను.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అడ్లూరి

**వెల్గటూర్,జూలై21(నినాదం):** వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన గాజుల శ్రీనివాస్(36) అనే యువకుడు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం పరామర్శించారు. మృతుడి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు బందల ఉదయ గౌడ్,జూపాక ప్రవీణ్,గుమ్మల అజయ్, గాజుల సతీష్,గాజుల సుమన్, తాటి నాగరాజు, తదితరులు ఉన్నారు.



NINADAM CINEMA

**లక్కీ భాస్కర్ అనుకున్న**

## విజయం సాధించలేదు

**నిర్మాత నాగవంశీ వెల్లడి**



విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటించిన 'కింగ్‌డమ్' సినిమా జూలై 31న విడుదల కానుంది. ఈ చిత్రాన్ని గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ప్రస్తుతం ప్రమోషన్లలో బిజీగా ఉన్న నిర్మాత నాగవంశీ, తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన గత చిత్రాల ఫ్లాప్‌ల గురించి ఓపెన్ అ య్యారు. నాగ వంశీ మాట్లాడుతూ.. 'లక్కీ భాస్కర్' సినిమాకు నేను ఊహించినంత వసూళ్లు రాలేదు. అలాగే 'గుంటూరు కారం'పై వచ్చిన ట్రోలింగ్ నాకు ఇంకా అర్థం కావడం లేదు. కానీ నేను తెలిసి చేసిన తప్పు 'రణరంగం'. శర్వానంద్ లవర్ బాయ్ ఇమేజ్ ఉన్న సమయంలో వయసున్న పాత్ర చేయించడం అంత మంచిదేం కాదు అని బాబాయ్ గారు హెచ్చరించారు. అయినా మేము కొత్తగా ప్రయత్నించాలనుకు న్నాం. అది వర్కౌట్ కాలేదు. కానీ అది పూర్తిగా ఫెయిల్ అయింది. బహుశా ఆ పాత్రను రవితేజ వంటి వాళ్లు చేసిన, హిట్ అయ్యేదేమో. అలాగే 'ఆదికేశవ' సినిమా విషయంలో కూడా పెద్ద తప్పు చేశా. రిపేర్ చేయాలని ప్రయత్నించిన కుదర్లేదు. ఈ రెండు సినిమాలు నా కెరీర్‌లో చాలా ఖరీదైన తప్పులుగా మిగిలిపోయాయి' అని ఆయన గుర్తు చేసుకున్నారు. తన తప్పులను నిస్సందేహంగా అంగీకరించి, త ద్వారా భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకోవాలన్న ప్రయత్నం చేస్తున్న నాగవంశీ మాటలు ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. అభిమానులు, సినీ వర్గాలు ఆయన నిజాయతీని మెచ్చుకుంటున్నారు.

**వీరమల్లు మూవీ కోసం**

# చాలా కష్టపడ్డాం

**మూవీని ప్రమోట్చేయడం నాకు తెలియదు**
**ఎఫ్‌డిసి చైర్మన్‌గా ఎఎం రత్నం పేరు సిఫారసు**
**మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ వెల్లడి**




పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' మూవీ జులై 24న పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈసందర్భంగా టీమ్ స్పెషల్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పోడియం లేకుండా మాట్లాడటం కష్టంగా ఉందని నవ్వుతూ పవన్ తన స్పీచ్‌ను ప్రారంభించారు. నా జీవితంలో సినిమాపరంగా మీడియాతో మాట్లాడడం ఇదే తొలిసారి. సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలియదు. దీనికోసం ఇంత కష్టపడ్డాం అని చెప్పడం నాకు మొహమా టంగా ఉంటుంది. నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో నా ఫొటోలు కూడా పేపర్లో వేయలేదు. దీంతో పబ్లిసిటీ లేకుండానే నా సినిమాలు రిలీజ్ అయ్యాయి. సినిమా గురించి నాకు ఏం మాట్లాడాలో తెలియదు. . సినిమాను తెరకెక్కించాలంటే ఎన్నో యుద్ధాలు చేయాలి. మన చిత్ర పరిశ్రమని పాన్‌ఇండియా స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి రత్నం. ఈ సినిమా చాలా ఒడుదొడుకులు ఎదుర్కొంది. నేను పాలిటిక్స్‌కు వెళ్లిపోయిన తర్వాత సినిమాకు –టైం ఇవ్వలేకపోయాను. అయినప్పటికీ నా బెస్ట్ ఇచ్చాను. గతంలో నేను నేర్చుకున్న మార్షల్ఆర్ట్స్ ఈ సినిమాకు ఎంతో పనికి వచ్చిందని పవన్ వివరించారు. ఈ సినిమాకు క్లైమాక్స్ ఆయువుపట్టు–. కోహినూర్ వజ్రం చుట్టూ కథ తిరుగుతుంది. క్రిష్ చాలా మంచి కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. ఆయనకు మా టీమ్ అందరి తరఫున కృతజ్ఞతలు. ఒక్కోసారి ఇండస్ట్రీ చాలా కఠినంగా ఉంటుంది. రత్నం ఎంతో ముందుచూపు ఉన్న నిర్మాత. ఆయన ఈ సినిమా కోసం ఎంతో నలిగిపోయారు. ఈ సినిమా పూర్తవుతుందా, లేదా? అని అనుకున్నప్పుడు దీనికి కీరవాణి ప్రాణం పోశారు. ఒక్కోసారి డబ్బులు, సక్సెస్ కోసం కాదు ఇండస్ట్రీ బాగుకోరే వ్యక్తుల వెంట నిలవడం ఎంతో ముఖ్యం. అందుకే ప్రత్యర్థులు తిడుతున్నా ఈ మీటింగ్‌కు వచ్చాను. ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా రత్నం పేరును ప్రతిపాదించాను. నాకు సినిమా అన్నం పెట్టింది. సినిమా అంటే నాకు ప్రాణవాయువుతో సమానం అని పవన్ తెలిపారు. మన ప్రభుత్వం చిత్రపరిశ్రమను ఎంతో ఆదరిస్తోంది. అందుకే ఈ సినిమా ప్రచారంలో భాగం కావాలని వచ్చాను. చిరంజీవి కుమారుడైనా, తమ్ముడైనా ఎవరైనా టాలెంట్ లేకపోతే నిలబడలేరు. రేపు నా కుమారుడైనా అంతే. ఇక్కడ ప్రతిభే ముఖ్యం అని పవన్ పేర్కొన్నారు. ఈ సినిమా కోసం తెల్లవారుజామున 2 గంటలకు లేచి కష్టపడేవాడిని. జ్యోతికృష్ణ ఎంతో సత్తా ఉన్న దర్శకుడు. ఈ సినిమా ఫలితం పూర్తిగా ప్రజల చేతిలో ఉంటుంది. మిగతా వారితో పోలిస్తే నేను కొన్ని పనులు చేయలేను. సుస్వాగతం సినిమాలో బస్సు మీద ఎక్కి డ్యాన్స్ చేయమన్నారు. నేను చేయలేక చచ్చిపోయా. యాక్షన్ సీక్వెన్స్ కూడా మార్షల్ ఆర్ట్స్ చేశా కాబట్టి అవగాహన ఉంది. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అని వేరు చేయడం నాకు నచ్చదని పవన్ అన్నారు. ఈ సినిమాలో 20 నిమిషాల ఫైట్ సన్నివేశానికి పవన్‌కల్యాణ్ కొరియోగ్రఫీ చేశారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పారు. పవన్‌తో నటించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు– నటి నిధి అగర్వాల్ అన్నారు.

# ఇలాంటి వార్‌లు సహజమే




ప్రస్తుతం సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలు 'వార్ 2' 'కూలీ'. రెండు సినిమాలు అగ్ర హీరోలవే కావడం, రెండూ ఒకేరోజు విడుదల కానుండడంతో అందరి దృష్టి వీటిపై పడింది. దీంతో ఇండస్ట్రీలో ఆరోజు వార్ తప్పదా అని చర్చ జరుగుతోంది. తాజాగా ఈ విషయంపై నటి శ్రుతి హాసన్ మాట్లాడారు. తన కెరీర్‌లో ఇలా చాలాసార్లు జరిగిందన్నారు. ''ఇలాంటి వార్‌లు బాక్సాఫీస్ వద్ద సహజమే. నేను నటించిన సినిమాలు ఇతర స్టార్ హీరోల సినిమాలతో పాటు ఎన్నోసార్లు విడుదలయ్యాయి. కొన్ని చిత్రాలు అనుకున్న సమయానికే విడుదలవ్వాలి. గతంలో నేను నటించిన 'సలార్' బాలీవుడ్ స్టార్ హీరో షారుక్ 'డంకీ'తోపాటు విడుదలైంది. దేని ప్రత్యేకత దానికి ఉంటుంది. ఈ విషయంలో నటీనటులు ఏం చేయలేరు. చిత్ర నిర్మాతలే ఒక సినిమాకు మరో దానికి మధ్య సమయం ఉండేలా చూసుకోవాలి. కూలీ , వార్ 2 రెండింటి కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ రెండింటినీ చూసేందుకు వారికి సమయం ఇవ్వాలి కదా. లోకేశ్ సినిమాల్లో అన్నిరకాల భావోద్వేగాలు ఉంటాయి. 'కూలీ'ని కూడా అదేస్థాయిలో తెరకెక్కించారు. కాకపోతే ఇది భిన్నమైన కథాంశంతో భారీగా రూపొందింది'' అని అన్నారు. రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న 'కూలీ'లో శ్రుతిహాసన్, నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఐటమ్ సాంగ్‌లో పూజా హెగ్డే ఆడి పాడింది. తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇక వార్ 2 కూడా భారీస్థాయిలో తెరకెక్కింది. టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్, బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్‌లు ఇందులో నటించారు. ఈ చిత్రం కూడా ఆగస్ట్ 14న పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది.



**పెద్ది మూవీ కోసం**

# రామ్ చరణ్ కసరత్తులు



రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'పెద్ది' సినిమా కోసం అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఇందులో చరణ్ డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం తాను వర్క్ వుట్స్ చేస్తున్నట్లు తెలుపుతూ రామ్ చరణ్ ఓ ఫొటో షేర్ చేశారు. ప్రస్తుతం అది వైరల్ అవుతోంది. జిమ్‌లో వర్క్‌వుట్స్ చేస్తోన్న ఫొటోను షేర్ చేసిన ఆయన ..'పెద్ది కోసం మారుతున్నాను ఇలా.. దృఢమైన సంకల్పం.. గొప్ప ఆనందం' అనే క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన న్యూలుక్ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ 'పెద్ది' గ్లింప్స్‌లోని కొన్ని సన్నివేశాలతోనే పాన్ ఇండియా స్థాయిలో సినిమాపై ప్రత్యేకమైన ఉత్సుకతని రేకెత్తించింది చిత్ర బృందం. అందుకు దీటుగానే బుచ్చిబాబు సినిమాని రూపొందిస్తున్నారు. తాజాగా చెర్రీ లుక్‌తో ఆ అంచనాలు మరింత పెరిగాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741